సంపుటము - IV
నెం. 4

20 ఏప్రిల్, 1998,
సోమవారము,
(శక సం. 1920,
చైత్రము 30).

A. P. LEGISLATIVE ASSEMBLY
HYDERABAD.
A. P. Legislature Library
17 2001
Hyderabad

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## <u>విషయ సూచిక</u>


| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. వాయిదా తీర్మానముల అనుమతి. గురించి. | | 349 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | .. | 353 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్న. | .. | 387 |
| 4. | ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్ : కరీంనగర్ జిల్లాలో పోలీసుల అన్‌రూలీ ప్రవర్తన గురించి. | .. | 390 |
| 5. | సభా సమక్షంలో ఉంచిన పత్రము. | .. | 409 |
| 6. | 1998-99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక. గ్రాంట్లకొరకు అభ్యర్థన – పదకొండవ రోజు. | .. | 409 |

అభ్యర్థన నెం. XLVIII – పౌర సరఫరాల నిర్వహణ.
అభ్యర్థన నెం. XXXI – వ్యవసాయం.
అభ్యర్థన నెం. XXXV – సహకారం.


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.
1999.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : ఇరవై రెండవ రోజు)

---

సోమవారం, ఏప్రిల్ 20, 1998

---

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- మేడమ్ కరీంనగర్‌లో ప్రభుత్వం లేదు. ఎం.ఎల్.ఏల ఇంటి మీద దాడి చేస్తే ఎలాగండీ. జడ్.పి. ఛైర్మన్‌కే దిక్కులేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్) :- మేడమ్ ఈ ముఖ్యమంత్రికి పోలీసుల మీద పట్టు లేదు....

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల) :- మేడమ్ ఒక చిన్న పర్మిషన్.....

Sri T. Jeevan Reddy (Jagtial) :- The Chief Minister has no control over the M.L.As.

Chairperson:- I have received two Adjournment Motions. Let me read them out. First Adjournment Motion given notice of by Sarvasri P. Nageswara Rao, Ch. Rajeswara Rao, Vanka Satyanarayana, M. Anjaneyulu, Ch. Vittal Reddy, K. Subba Raju, K. Ramakrishna, D. China Mallaiah, M.B. Chowhan, U. Narayana Rao, G.M.N.V. Prasad, V. Abbaiah and G. Yadagiri Reddy with regard to the attack by the Police in Karimnagar on 19-4-1998 on the residence of the Peoples' Representatives and destruction of shops in the area in protest against the transfers of District Superintendent of Police and Jagityal Additional Superintendent of Police has been disallowed.

Second Adjournment Motion given notice of by Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkat Reddy, K. Laxminarayana, J. C. Diwakar Reddy, Dr. D.L. Ravindra Reddy, D.S. Redya Naik, K.R. Suresh Reddy, D. Nagender, E. Pratap Reddy, T. Jeevan Reddy, S. Sambaiah, Y. S. Vivekananda Reddy, N. Sikhamani, R. Damodar Reddy, G. Muddukrishnama Naidu, M Narsimhulu, K. Prakash Reddy, K. Rambhupal Reddy, Devineni Rajasekhar and others with regard to the attacks by the police in Karimnagar town and destruction of Government and private property and also attacks on the innocent people by the police on 19-4-1998 has been disallowed.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) :- మా అభిప్రాయం వినరా అమ్మ?

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :- ప్రజలపైన విచ్చలవిడిగా దౌర్జన్యం చేశారు. 304 కూడ ఇచ్చి ఉన్నాం. రేపు అడ్మిట్ చేసి, చర్చించండి.

ఛైర్ పర్సన్:- రామయ్యగారూ, నేను చూసి తప్పకుండా I will allow.

శ్రీ పి. రామయ్య:- రేపు తీసుకొంటారా ?

Chairperson:- I will post it for tomorrow.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. ముఖ్యమంత్రిగారికి పోలీసులపైన పట్టు లేదు...

శ్రీ టి. జీవన్ రెడ్డి:- (ఛైర్ దగ్గరకు వచ్చి) బస్సులు నిలిపివేశారు. ఈ రోజు డి.ఎస్.సి. ఎగ్జామ్స్ ఉన్నాయి. జిల్లా అంతా బంద్ ఉన్నది....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- మేడమ్ స్పీకర్ గారూ, క్వశ్చన్ అవర్ అయిన తరువాత నేను స్టేట్‌మెంట్ ఇస్తాను. దానిపైన ఎలా కావాలంటే ఆ విధంగా డిస్కషన్‌కు పెట్టండి.

Chairperson:- Now let us go to Question Hour.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- సి.ఎం. గారికి ఒక చిన్న మనవి...

ఛైర్‌పర్సన్:- వారు (సి.ఎం.) ఎలాగూ స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. కావాలంటే మీరు అప్పుడు క్లారిఫికేషన్స్ అడగవచ్చు...

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- క్వశ్చన్ అవర్ పోస్టుపోన్ చేయాలని మాకు ఎప్పుడూ ఆ ఉద్దేశ్యం ఉండదు: అసలు అడ్జర్న్‌మెంట్ మోషన్ రూల్స్‌లో ఎందుకు పెట్టుకున్నాం ? ఇలాంటి అత్యవసరమైన, అవాంఛనీయమైన పరిస్థితులు వచ్చినపుడు హౌస్‌లో అత్యవసరంగా చర్చించడానికే కదా. మీరు రూలింగ్ ఇచ్చారు. నేను కాదనను....

Chairperson:- Other Members may also ask for it.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు:- ఒక మాట వినండి. క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇచ్చే బదులు, ముందే సి.ఎం. గారు స్టేట్‌మెంట్ ఇస్తే త్వరగా చర్చ పూర్తి చేసుకోవచ్చు. దీనికి ఉండే ప్రాముఖ్యత, ప్రాధాన్యతను బట్టి ముఖ్యమంత్రిగారు స్టేట్ మెంట్ ఇస్తే బాగుంటుంది. రాత్రి కరీంనగర్‌లో ప్రజలు పడుకోలేదు. లక్షలాది మంది నిద్రపోలేదు. ఆస్తులు ధ్వంసం చేశారు. స్త్రీలపై అత్యాచారం జరిగింది. సినిమా

థియేటర్స్ ధ్వంసం అయ్యాయి. ఎం.ఎల్.ఎల ఇంటిప్పైన దాడి చేశారు. బస్ స్టేషన్స్ పాడు చేశారు. కాబట్టి దయచేసి... క్వశ్చన్ అవర్ కన్నా ముందే సి.ఎం. గారు స్టేట్ మెంట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. సి.ఎం.గారు స్టేట్‌మెంట్ మీద చర్చించవలసిన అవసరం ఉంది. మీ పార్టీప్పైన గురి పెట్టారు. ప్రజలప్పైన గురి పెట్టారు. కాబట్టి సి.ఎం.గారే స్వయంగా అక్కడకు వెళ్ళి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. అక్కడకు వెళ్ళి బాధితులను ఓదార్చి వస్తే మాకు అంతకంటె ఎక్కువ చర్చ అవసరం లేదు.

**Sri N. Chandrababu Naidu:-** After Question Hour I will give a statement. క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తాను. ఇలాంటి అవాంఛనీయ సంఘటనల మీద చాల ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోవాలి. I will give a statement after Question Hour and if necessary. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత అక్కడకు వెళ్ళి మధ్యాహ్నం కల్సి వస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మా అభిప్రాయం కూడా వినండి...

**Chairperson:-** I am not allowing anybody.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- మేడమ్ స్పీకర్, ఈ ఏకపక్ష నిర్ణయం ఏమిటి ?....

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- ఇదేమి పద్ధతి అండీ? మా అభిప్రాయం వినండి.

**Chairperson:-** I don't anybody to speak. Let us go to the Question Hour.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- సామాన్య ప్రజానీకం మీద దౌర్జన్యం జరుగుతున్నది. ఇది ముఖ్యమంత్రిగారి వైఫల్యం కాదా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేము రాత్రి అక్కడ నుంచి వచ్చావమ్మా...

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- నేను రాత్రి కరీంనగర్ నుండి వచ్చాను. కరీంనగర్ జిల్లాలో పోలీసులు తిరగబడడానికి ఎవరు బాధ్యులు ?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన వాళ్ళం. మా అభిప్రాయం వినరా ?

ఛైర్‌పర్సన్:- సి.ఎం. గారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు కదండీ.

**Sri T. Jeevan Reddy:-** Then what for these Adjournment Motions. We want to go on record.

**Chairperson:-** If you want answer from the Government, you have to resume your seats, After Question Hour, the Chief Minister will give a statement and then you can ask for Clarifications.

9-10 ఉ. శ్రీ.యం. కోదండ రెడ్డి:- మమ్మల్ని రికార్డులోకి పోనివ్వండి మేడం.

Chairperson:- After question Hour, the Government is ready to give a Statement. నేను ప్రొసీజరు ప్రకారమే వెడుతున్నాను. రాజేశ్వరరావు గారితో కూడ యిదే చెప్పాను. ఒక పర్టిక్యులర్ పార్టీ ఫ్లోర్ లీడర్ మాట్లాడటానికి ప్రయత్నం చేస్తే, నేను స్పెసిఫిక్‌గా చెప్పాను క్వశ్చన్ అవర్ కానివ్వండి, తర్వాత వారు స్టేట్‌మెంటు యిస్తారు, ఆ తర్వాత మీరు అడగండి అని.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇది మంచిది కాదమ్మా.

ఛైర్‌పర్సన్:- ఏది మంచిది కాదు? నేను ఎవరికీ అవకాశం యివ్వలేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మా నోరు నొక్కుతున్నారు.

ఛైర్‌పర్సన్:- అటువంటి ప్రయత్నం ఏమీ జరగడం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- పిల్లలకు ఎగ్జామ్సు అవుతున్నాయండీ అక్కడ. వారికి రవాణా సౌకర్యం లేదు.

ఛైర్‌పర్సన్:- మీ సీట్సులోకి దయచేసి వెళ్ళి కూర్చోండి. Please resume your seats.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, దయచేసి మీరు ఒకటి బాగా ఆలోచించండి. అడ్జర్నుమెంటు మోషను మేము కూడా వారితో బాటు యిచ్చాము. వారు చెప్పేది విని, మేము చెప్పేది వినం అంటే ఏమిటి? ఇంత మొండిగా ఎట్లా పోతున్నారు, ఛైర్‌లో కూర్చోని? ఇది ప్రజాస్వామ్యపద్ధతా? అందరికీ అవకాశం యివ్వండి. వారు చెప్పారు, వారు చెప్పేది విన్నారు.

Chairperson:- I have given you permission to speak.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కరీంనగరు జిల్లాలో ఎస్.పి. ఉమేష్ చంద్ర గారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ చేశాక నిన్న జరిగిన సంఘటనల వంటివి అదే విధంగా వేరే జిల్లాలో కూడా జరిగాయి. అక్కడ ఒక ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేస్తే, మీరు బాగా గమనించాలి. ఇక్కడ హైదరాబాదులో ముగ్గురు కానిస్టేబిల్సు కలిసి ఒకరిని సజీవంగా కాల్చి చంపారు. అటువంటి వారిపైన యాక్షన్ తీసుకోలేదు.

ఛైర్‌పర్సన్:- ఇట్లా చేస్తే ఎట్లాగండి? మీ సలహా ఏమిటని అడిగితే వేరే సబ్జెక్టు మాట్లాడతారేమిటి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను మనవి చేసేది, స్టేట్‌మెంటు యిస్తామన్నారు. స్టేట్‌మెంటిచ్చాక చర్చకు పెడతామన్నారు. ఇప్పుడు పెడితే పెట్టండి లేకపోతే క్వశ్చనవరు తర్వాత యిమ్మీడియెట్‌గా పెట్టండి. లేకపోతే, క్వశ్చనవరు, జీరో అవర్ తర్వాత పెట్టాలని కోరుతున్నాము.

శ్రీ పి. రామయ్య:– స్పీకర్ మేడమ్, అక్కడ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశాక జరిగిన సంఘటనలు ఎప్పుడూ లేని విధంగా ప్రజలు, సామాన్య ప్రజలు, ప్రజాప్రతినిధుల యిళ్ళపైన విచ్చలవిడిగా దాడులు జరిపారు. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంటు యిస్తామని అన్నారు. వీలయినంత వరకూ క్వశ్చనవరు తర్వాత వెంటనే స్టేట్‌మెంటు చేయాలని, యిది చాలా తీవ్రమైన విషయమని కోరుతున్నాను. క్వశ్చనవరు తర్వాత స్టేట్‌మెంటిస్తే చర్చించడానికి అవకాశం వుంటుంది.

ఛైర్‌పర్సన్:– గౌరవ సభ్యులకు నా రిక్వెస్టు ఏమిటంటే, క్వశ్చనవరు తర్వాత స్టేట్‌మెంటు యిస్తామని ముఖ్యమంత్రిగారన్నారు. వారు అలా అన్నాక కూడా క్వశ్చనవరు తర్వాత స్టేట్‌మెంటు యిస్తే బాగుంటుందని సభ్యులనడంలో అర్థం ఏమిటి? ఎలాగూ ఆయన స్టేట్‌మెంటు యిస్తున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంటు యిచ్చాక చర్చించడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. క్వశ్చనవరు కావాలనే కోరుతున్నాను. అయితే అభ్యంతరమైన విషయం ఏమిటంటే, మినిస్టరు రామకృష్ణారావు గారు మాధవరెడ్డి గారికి ఖాకీలు చేసిన స్వైరవిహారం గురించి వారి దృష్టికి తెస్తూ, ఎస్.పి. చెప్పిందేమిటంటే, అక్కడ బి.జె.పి. వాళ్ళు, ఎ.బి.వి.పి. వాళ్ళు దీనికి కారకులని అన్నట్లు అన్నారు. మేమా దీనికి కారకులము? ఎందుకిలా చెబుతున్నారు? మీ దృష్టికి తెస్తున్నాను. ఖాకీల స్వైరవిహారం పైన క్వశ్చనవరు తర్వాత చర్చించుదాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– మేడమ్, ఈ ఇన్సిడెంటు మీద గౌరవ ముఖ్యమంత్రి గారు క్వశ్చనవరు తర్వాత స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు, దానిని గురించి రభస చేయడం నా ఉద్దేశం కాదు. మీ ద్వారా నిన్న నోటీసు యివ్వడం జరిగింది. దీనిని దయచేసి తోసివేయ వద్దు. గ్రామస్తులు చాలా బాధపడుతున్నారు. దీని మీద చర్చకు కూడా పర్మిషను యివ్వడం జరిగింది. ఈ రోజు ముఖ్యమంత్రి గారు కూడా సభలో వున్నారు కనుక ఆ దేవాలయ భూముల విషయంలో న్యాయం చేయడానికి.......

**Chairperson:- That is a different issue. I am very sorry. Please resume your seat.**

## ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు

201—— ఐ.టి.డి.ఎ. క్రింద రక్షిత త్రాగు నీటి పథకాలు

*4486–సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), జె. వెంకట అప్పారావు (జగ్గంపేట):– గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలెపెదరా:

(అ) రంపచోడవరం, ఐ.టి.డి.ఎ. క్రింద గిరిజన గ్రామాలలో మంజూరైన రక్షిత త్రాగునీటి పథకాలెన్ని;

(ఆ) సదరు పథకాలు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి?

గిరిజన సంక్షేమశాఖ మంత్రి ( శ్రీ జి. నగేష్):– (అ) 41 రక్షిత మంచినీటి సరఫరా పథకాలను మంజూరు చేయడం జరిగింది.

(అ) ఇప్పటివరకు ఈ 41 పథకాలలో నుండి 33 పథకాలు పూర్తయ్యాయి. 7వ పథకాల పని కొనసాగుతున్నది. ఒక పథకాన్ని ఇంకా ప్రారంభించవలసి ఉంది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- నేను నోటీసు కూడా యివ్వడం జరిగిందండి.

ఛైర్‌పర్సన్:- సభ్యులు ఏదిపడితే అది ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడటం మంచిది కాదు. దయచేసి కూర్చోండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను వేరేది ఏదీ మాట్లాడటం లేదు. వారికి న్యాయం చేయమని కోరుతున్నాను. శనివారం నేను అడ్జర్నుమెంటు మోషన్ యివ్వడం జరిగింది.

శ్రీ పి. సింగన్నదొర (పోలవరం):- మేడమ్, యిప్పటివరకూ 41 పథకాలలో 33 పథకాలు పూర్తయ్యాయన్నారు 7 పథకాల పని కొనసాగుతున్నదన్నారు. మరి ఈ పథకాలు ఎప్పటిలోగా పూర్తి అవుతాయని మంత్రి గారిని తమద్వారా అడుగుతున్నాను. మరి ఒక పథకం యింకా ప్రారంభించలేదు. దానిని ప్రారంభించకపోవటానికి గల కారణాలు ఏమిటి? దానిని ఎప్పుడు ప్రారభిస్తారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మేడం........

Chairperson:- No., I am very sorry. It is not advisable. ఎప్పుడు పడితే అప్పుడు ఏదిపడితే అది మాట్లాడటం మంచిది కాదు. Please resume your seat.

శ్రీ డి. నగేష్:- ఈ పథకాలు కొనసాగుతున్నాయి. ఒక పథకం ఎందుకు ప్రారంభించలేదని సింగన్నదొర గారు అడిగారు. ఇంతవరకూ ఏ ఒక్క పథకం ప్రారంభించ కుండా ఉండలేదు. అన్నీ ప్రారంభించబడి వున్నాయి. ఎందుకంటే క్వశ్చను చాలా రోజుల క్రితం నాటిది, యింకా కొన్ని అసంపూర్తిగా వున్నాయని, వీటిని రెండు నెలల్లో పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఇది న్యాయమా?

ఛైర్‌పర్సన్:- ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడకూడదు. I cannot say any thing now. Please co-operate with the Chair. Please resume your seat. సభ సక్రమంగా జరగడానికి అందరూ సహకరించాలి. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం మంచిదికారు. దయచేసి రూల్సు యివ్వండి.

శ్రీ జి. దేముడు:- ప్రశ్న రంపచోడవరం ఐ.టి.డి.ఎ.కు సంబంధించింది అయినప్పటికీ, ఏజన్సీ మొత్తంలో ట్రైబల్ ఏరియాలలో మంచినీటి ఎద్దడి చాలా ఎక్కువగా వుంది. పాడేరు ఐ.టి.డి.ఎ. పరిధిలో చింతపల్లి పాడేరు, అరకు ప్రాంతంలో ఈ నీటి ఎద్దడి వుంది జీరో అవర్లో కూడా ఈ అంశం లేవనెత్తాము. మంచి నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక పథకాలు ఏమైనా చేపడుతున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి నగేష్:- మేడం స్పీకర్, విశాఖపట్నం ఏరియాలో వున్న మంచి నీటి కొరతను తీర్చడం కోసం దాదాపుగా 1,336 బోర్లు మంజూర్చై, పని చేస్తున్నాయి. అంతేకాకుండా ఈ సంవత్సరం 1997-98లో విశాఖపట్నం, పాడేరు ఐ.టి.డి.ఎ. ప్రాంతంలో 200 బోర్లు మంజూరు చేయడం, ఈపాటికే వాటిలో 46 బోర్లు వేయడం జరిగింది. ఎక్కడియతే గిరిజన తండాలలో మంచినీటి కరువు వుందో అది తప్పకుండా నిర్మూలిస్తామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

9:20 ఉ.

(Interruptions)

Chairperson:- Now Question No. 202.

(The Minister for Medical & Health tried to read out the Answer amidst Interruptions.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు ఆన్సర్ సరిగా వినపడలేదు మేడం.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- దయచేసి నాకు రెండే నిముషాలు ఇవ్వండి మేడం ప్లీజ్ నేను ఇచ్చిన 304కు అనుమతించారు. నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:-మీకు ప్రొసీజర్ మీద ఇంటరెస్ట్ లేదు. మీరు రూల్స్ తెలుసుకోవాలి. మీరు నోటీసు ఇవ్వండి ఇచ్చిన తరువాత పరిశీలిస్తాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను చెప్పేది ఒక్క నిముషం వినండి. మైక్ ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- ఏమి చేయమంటారు? నో.... మీరు ఇంకొక ఫాంలో రండి. మీరు నోటీసు ఇచ్చినట్లయితే పరిశీలించడం జరుగుతుంది పంపండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నోటీసు ఇచ్చాను. 304కు స్పీకర్‌గారు అనుమతి ఇచ్చారు. దాన్ని చర్చకు అనుమతించండి ఈ రోజు ఎలా చేస్తున్నారా?

ఛైర్‌పర్సన్:- ఏది అనుమతించబడిందో దానిప్మైన చర్చ జరగాలి కాని మనకు నచ్చినదానిప్మై మాట్లాడాలని అనుకోవడం భావ్యం కాదు. రూల్స్ ప్రకారం వెళ్ళాలి గాని మీ ఇష్ట ప్రకారం లేక నా ఇష్టప్రకారం కాని కాదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ సిహెచ్:- రాజేశ్వరరావు:- 304 క్రింద ఇవ్వామని ఆమె చెబుతున్నారు. 304 క్రింద ఎప్పుడయినా ఇవ్వవచ్చు. పరిశీలిస్తాము, సమయం ఇస్తామని చెప్పండి.

ఛైర్‌పర్సన్:- 304 క్రింద అవకాశం ఇస్తామని చెప్పారని అంటున్నారు. పరిశీలించడం జరుగుతుంది. హెల్త్ అండ్ మెడికల్ మినిస్టరుగారు సమాధానము చెప్పండి.

(అంతరాయాలమధ్య వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సమాధానం చదివాడు)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఇది శాసనసభ్యులను అవమానపరచడమే అవుతుంది స్పీకరుగారు అనుమతించిన కాగితం కూడా పంపారు. ఒక్క నిముషం అవకశాసం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:- జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మేడమ్, మంత్రిగారి సమాధానము నాకు వినపడడం లేదు. సభను ఆర్డర్‌లో పెట్టండి.

Chairperson:- what I can do? I am trying my level best to do that. But ultimately you have to co-operative.

మెంబర్స్ అందరూ కూడా కోపరేటివ్ చేయాలి. డెఫినెటిగా నేను అలా చేయుడం జరుగుతుంది. పరిశీలిస్తాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఈ రోజు ఇస్తారా రేపు ఇస్తారా?

ఛైర్‌పర్సన్:- పరిశీలిస్తాము?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- పరిశీలించి సెషన్ అయిన తరువాత ఇస్తారా? ఇది జరిగేదేనా?

ఛైర్‌పర్సన్:- ఈ రోజుకు ఈ రోజు 304 ఇవ్వడం జరుగుతుందా? పరిశీలించి ఎడ్మిట్ చేస్తామని చెప్పాము కదా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఆ గ్రామస్థులు అంతా వచ్చి బాధపడుతున్నారు. ఇది చాలా సీరియస్ మ్యాటర్. శనివారం ఇచ్చాను. సోమవారం నాకు అవకాశం ఇస్తామని అన్నారు.

ఛైర్‌పర్సన్:- దయచేసి కూర్చోండి. మీరు ఛైర్‌కు కోపరేట్ చేయాలి. ఏమి ఇవ్వమంటారు ? నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. I assured that I will certainly look into that inspite of my assurance

ఎట్లాఅండీ, రాజేశ్వరరావు గారూ, రామయ్యగారూ మీరంతా దయచేసి చెప్పాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మాకు కోపరేట్ చేయాల్సిన బాధ్యత మీదే.

ఛైర్‌పర్సన్:- రాఘవరెడ్డిగారూ వినండి. 304కు ఎడ్మిట్ చేస్తామని స్పీకర్‌గారు చెప్పారని అంటున్నారు. 304కు ఇవ్వండి పరిశీలిస్తాము. ఇంతకంటె ఏమి చెప్పాలి. ఫ్లోర్‌లీడర్ ఈ విధంగా ప్రవర్తించడం ఏమి భావ్యం. స్పెసిఫిక్‌గా చెప్పాము. హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టడానికి సభ్యులందరూ కోపరేట్ చేయాలి. రూల్స్ లేవు, రెగ్యులేషన్స్ లేవు. చదువుకొని రమ్మంటే రారు. సభలో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తారు. నేను ఎడ్మిట్ చేస్తానని చెబుతున్నాను. ఎప్పుడు అంటే ఏమి చెబుతారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- రేపు ఇస్తారా? ఎల్లుండి ఇస్తారా?

ఛైర్‌పర్సన్:- ప్రెస్ చేయడం సబబు కాదు. డెఫినెట్‌గా పరిశీలించి ఎడ్మిట్ చేస్తాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఈ సెషన్‌లో ఇస్తామని చెప్పండి. లేకపోతే ఈరోజు ఇస్తామని చెప్పండి.

ఛైర్‌పర్సన్:- పరిశీలించి ఇస్తామని చెప్పాము. ప్రతిదానికి కోరినట్లు కావాలంటే జరగదు. You are not supposed to compel the chair. మీరు హౌస్‌లో ఎట్లా బిహేవ్ చేయాలో నేర్చుకోండి. రూల్స్ ప్రకారం ఎట్ల నడవాలో, ఎజెండా ప్రకారం ఎట్లా నడవాలో నేర్చుకోండి. మిగిలినవి ఏవీ వద్దు. నేను పట్టుకున్న కుందేటికి మూడే కాళ్ళు అంటే ఎట్లా? పరిశీలిస్తాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఎప్పుడు ఇస్తారో చెప్పండి.

ఛైర్‌పర్సన్:- పరిశీలించి 304కు ఎడ్మిట్ చేస్తాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఎడ్మిట్ అయిందా?

ఛైర్‌పర్సన్:- 304కు ఎడ్మిట్ అయితే ఈ సెషన్లో వస్తుంది. ఎప్పుడు అంటే ఎట్లా? You can not demand. ఈ సెషన్లో రావడం జరుగుతుంది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఈ సెషన్లో ఇస్తారా?

ఛైర్‌పర్సన్:- నేను ఈ సెషన్లో ఇస్తాను అంటే మళ్ళీ ఈ సెషన్లోనే ఇస్తారా అంటే ఎట్లా? నేను ఏమి చెబుతున్నాను? మినిస్టర్ ఫర్ మెడికల్ అండ్ హెల్త్ సమాధానం చెప్పండి.

**ఆయుర్వేద కళాశాలలలో ప్రధాన ఆచార్యుల, ఆచార్యుల పదవులను చేపట్టుటకు అర్హతలు**

202-

*4216-సర్వశ్రీ పి జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), కె. ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ), జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం, డిగ్రీ, పోస్టు - గ్రాడ్యుయేట్ కోర్సులను బోధించడానికిగాను, రాష్ట్రంలోని ఆయుర్వేద - కళాశాలలలో ప్రధాన ఆచార్యులుగాను, ఆచార్యులుగాను పనిచేయుటకు, బోధనానుభవం లేని డిప్లొమా హోల్డర్లను నియమించిన విషయం వాస్తవమేనా;

(ఆ) దేశంలోని ఆయుర్వేద విద్య యొక్క విద్యా విషయక వ్యవహారాలను నియంత్రించే సంస్థ అయిన సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్, ఆయుర్వేద కళాశాలలలో బోధనా సిబ్బందికి, బోధనానుభవంతో పాటుగా ఆయుర్వేదంలో ఎం.డి. పట్టాను పొందడం తప్పనిసరైన అర్హతగా నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఇ) ప్రభుత్వం, అల్లోపతి వ్యవస్థలోని సిబ్బంది విధానాన్ని అనుసరించకుండా ఆ వ్యవస్థలో పాటిస్తున్న పద్ధతిలో ఆయుర్వేద కళాశాలలలో అడ్మిషన్లను ఎంసెట్ ద్వారా నియంత్రించడం వల్ల ప్రయోజనమేమిటి?

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా ఎన్. జనార్ధన రెడ్డి):- (అ) లేదండి.

(ఆ) అవునండి.

(ఇ) ప్రతిభావంతులైన అభ్యర్థులను చేర్చుకోవాలనే ఉద్దేశంతో ఎంసెట్ ద్వారా ఆయుర్వేద కళాశాలల అడ్మిషన్లను క్రమబద్ధీకరించడమయింది. ఇండియన్ మెడిసిన్, హోమియోపతి కళాశాలల సిబ్బంది విధానాన్ని సంబంధిత సెంట్రల్ కౌన్సిళ్ళు రూపొందించాయి. రాష్ట్రంలోని ఉయుర్వేద కళాశాలల ప్రమాణాలు సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ నిబంధనలకు అనుగుణంగా వున్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రొఫెసర్లను ప్రభుత్వ ఆయుర్వేద డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలలకు ప్రిన్సిపాల్‌ను గాని డిప్లమో హోల్డర్లను పోస్టింగ్ చేశారా అంటే కాదని చెప్పారు. ఎవరిని పోస్టింగ్ చేశారు? ఇప్పుడు ఆయుర్వేదిక్ కళాశాలలో ఎవరు ప్రొఫెసర్లుగా ఉన్నారు. చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– మేడం స్పీకర్, ఈ సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ మినిమం స్టాండర్డ్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ఇండియన్ మెడిసిన్ ఎమెండ్‌మెంట్ రెగ్యులేషన్ 1989 ప్రకారం 1–7–1989 కంటే ముందు వున్నవారి ప్రమోషన్స్ గానీ, అపాయింట్‌మెంట్స్ అయినవారికి గానీ ఈ నిబంధన వర్తించదు. దాని తరువాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ క్వాలిఫికేషన్ వున్నవారినే తీసుకొంటున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇప్పుడు వున్నవారు ఎవరు?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:–అందరూ గ్రాడ్యుయేట్లు.

డా. డి. ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు) :– మేడం, సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ గైడ్‌లైన్స్ ప్రకారం ఆయుర్వేదిక్ కళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ వున్నవారు ఉండాలి. ఈ ఇండియన్ సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ మెడిసిన్‌ను సవరించారా? ఎందుకు పోస్టు గ్రాడ్యుయేట్లను పోస్ట్ చేయడం లేదు? ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు అల్లోపతి డాక్టర్ల గురించే చెప్పారు He did not say about Ayurvedic and Homoeopathic Doctors. దాని గురించి మీరు పోస్టులు ఏమన్నా ఫిలప్ చేస్తున్నారా?

9.30 ఉ. డా. ఎన్. జనార్ధన రెడ్డి:– సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అమెండ్‌మెంట్ యాక్టు 1989 ప్రకారంగా 1–7–89 ముందు సర్వీసులో ఉన్నవారికి ప్రమోషన్ల విషయంలో ఈ క్వాలిఫికేషన్స్ వర్తించవు. సెంట్రల్ గవర్నమెంట్ యాక్టు ప్రకారంగా 26–5–94న ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి సర్వీసెస్‌కి సంబంధించి జి.వో.ఎం.ఎస్. నెం. 265 మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఇచ్చిన సీనియారిటీ ప్రకారంగా ప్రిన్సిపాల్స్‌ని అపాయింట్‌మెంట్ చేయడం జరిగింది. ఉద్యోగాల గురించి కూడా చెప్పారు. అవి కూడా ప్రాసెస్‌లో ఉంది. మేము రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– డిగ్రీ చదివే వారికి డిగ్రీ హోల్డర్ విద్యను ఎలా చెప్పగలరు. ఆ విషయం తమరే ఊహించండి. డిగ్రీ హోల్డర్‌కన్నా పైవారు చెప్పాలి. ఇది మామూలు సూత్రం పోస్టు గ్రాడ్యుయేట్ వారు చెప్పాలి. డిగ్రీ వారికి డిగ్రీ హోల్డర్ ఎలా చెప్ప గలరు? ఆయుర్వేదం, యునాని, హోమియోపతి ఇవన్నీ భారతీయ వైద్యాలు. అల్లోపతి మందుల ధరలు విపరీతంగా పెరగడంవల్ల పేదలకు అందుబాటులో లేవన్నది దృష్టిలో పెట్టుకొని అధికంగా పరిశోధన జరిపించి వైద్యశాలలను ఎక్కువగా ఏర్పాటు చేసే పరిస్థితిని కల్పిస్తారా ?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– దాదాపు 1000కి పైగా వైద్యశాలలు ఉన్నాయి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:– ఎన్ని వైద్యశాలలు ఉన్నాయని నేను అడగడం లేదు. నేను అడిగిన ప్రశ్న మంత్రిగారు వినలేదు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి మందులు కొంత చవకగా ఉన్నాయి. పేద ప్రజలకు అవి అందుబాటులో ఉంటున్నాయి. కాబట్టి వీటిలో ఎక్కువగా పరిశోధనలు జరిపించి ఎక్కువగా సామాన్య ప్రజలకు ఇవి అందుబాటులో ఉండే విధంగా ఎక్కువ డిస్పెన్సరీలను ప్రారంభిస్తారా? ఇక డిగ్రీ వారికి చదువు పి.జి. వారు చెప్పాలి. ఈ రెండింటికి జవాబు చెప్పమంటే 1000కి పైగా వైద్యశాలలు ఉన్నాయని చెబుతున్నారేమిటి?

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ వెస్ట్):– ఆయుర్వేద డాక్టర్ల పోస్టులు భర్తీ చేయడానికిగాను మొన్ననే నోటిఫికేషన్ జారీ చేశారు. వయో పరిమితిని 41 సంవత్సరాల నుండి 34 సంవత్సరాలకు అంటే 7 సంవత్సరాలకు తగ్గించారు. ఎం.బి.బి.ఎస్. డాక్టర్లకు మాత్రం 41 సంవత్సరాలే ఉంది. ఆయుర్వేద డాక్టర్లకు మాత్రం 7 సంవత్సరాలు తగ్గించారు. తిరిగి దీనిని రెక్టిఫై చేయడానికి అవకాశం ఉన్నదా? రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఆయుర్వేద డాక్టర్ల పోస్టులు లేవు. వారంతా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి దీనిని రెక్టిఫై చేయమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) :– ఆయుర్వేద డాక్టర్ల పోస్టులలో 10 సంవత్సరాల నుండి నియమింపబడలేదు. 1992లో నోటిఫికేషన్ జారీ చేశారు. తరువాత రిక్రూట్‌మెంట్ జరగలేదు. ఇప్పుడు మళ్ళీ 31–3–98న నోటిఫికేషన్ ఇచ్చారు. 1992లో జారీ చేసిన నోటిఫికేషన్‌కి ఇప్పుడు జారీ చేసిన నోటిఫికేషన్‌కి వయో పరిమితిలో డిస్క్రిపెన్సీ ఉంది. 1992లో జారీ చేసిన నోటిఫికేషన్‌లోని వయో పరిమితినే ఇప్పుడు వర్తింపచేసేటట్లు చేస్తారా ? ఆ విషయంలో ప్రభుత్వం పునః నిర్ణయం తీసుకోడానికి అవకాశం ఉన్నదా?

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి):– రాఘవరెడ్డిగారు చెప్పారు. ఈ ఆయుర్వేద వైద్యంలో చాలా తక్కువగా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఎక్కువగా ప్రయోజనాలు ఉన్నాయి. ఉన్న వైద్యశాలలు చాలవు. ప్రజానీకానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. ధర తక్కువ. కాబట్టి ఈ విషయంలో త్వరలో ప్రజలకు అన్నీ అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోందా ?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– రాఘవరెడ్డి గారు మాట్లాడుతూ, డిగ్రీ వారికి, డిగ్రీ హోల్డర్‌తోనే ఏ విధంగా చెప్పిస్తారని అన్నారు. వారికి ఉన్న ఎక్స్‌పీరియన్స్ అంటే దాదాపు 10, 15 సంవత్సరాల టీచింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉంది. దాని వల్ల వారు చెప్పగలుగుతున్నారు. వీరంతా 1989 కన్నా ముందు రిక్రూట్‌మెంట్ అయినవారే. ఆ నిబంధనలమేరకు వారు పని చేస్తున్నారు. ఇప్పుడు పి.జి. వారినే తీసుకోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను.

పరిశోధనలు జరిపితే బాగుంటుందని అన్నారు. ఈ విషయంలో కేంద్రానికి చెప్పడం జరిగింది. పరిశోధనలు జరుగుతున్నాయి. ఎక్కువగా డిస్పెన్సరీలు కావాలని అన్నారు. పరిశీలిస్తాము. సుబ్బారాజుగారు వయోపరిమితి విషయం ప్రస్తావిస్తూ, 41 సంవత్సరాల నుండి 34 సంవత్సరాలకు తగ్గించిన విషయం చెప్పారు. ఈనాడు ఈ రిజర్వేషన్స్ విషయం చూసినట్లయితే, 46 సంవత్సరాల వరకూ రిక్రూట్‌మెంట్ చేసుకుంటున్నాము. 58 సంవత్సరాలకు వారు రిటైర్ అవుతున్నారు. అంటే 12 సంవత్సరాలు మాత్రమే ప్రభుత్వ సర్వీసులో పని చేస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని వయోపరిమితిని తగ్గించాలని అనుకున్నాము. కాని సభ్యుల కోర్కెల మేరకు 34 సంవత్సరాల నుండి 41 సంవత్సరాలకు వయోపరిమితిని పెంచడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. వెంకటరెడ్డిగారు చెప్పారు. వారంతా ఎక్కువ కాలం పనిచేయాలని 12 సంవత్సరాలే ప్రభుత్వ సర్వీసులో కొనసాగడం మంచిదికాదనే ఉద్దేశ్యంతో అలా చేసాము. సభ్యుల కోర్కెల మేరకు వయోపరిమితిని పెంచడం జరుగుతుంది. ఎక్కువ డిస్పెన్సరీల గురించి అడిగారు. మెడికల్ బడ్జెట్‌లో మందులకు పెరిగినప్పుడు అధికంగా ఈ యునాని, ఆయుర్వేదం, హోమియోపతి డిస్పెన్సరీలకు మందులు అధికంగా సప్లయి చేసి ప్రజలకు మరింత మెరుగయిన వైద్య సదుపాయాలు అందచేస్తాము. అవసరమయితే, డాక్టర్లందరిని రిక్రూట్ చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## ఉపాధి హామీ పథకం

203

*4376–శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):–పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేంద్రప్రభుత్వం, ఉపాధి హామీ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని కోట్ల రూపాయలను విడుదల చేసినది;

(ఆ) తూర్పుగోదావరి జిల్లాలో ఈ పథకం క్రింద ఎన్ని పనులను చేపట్టినారు, వాటికి సంబంధించిన వివరములేవి?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి (డా కోడెల శివప్రసాదరావు):–
(అ) ఉపాధి హామీ పథకం క్రింద 1993–94 నుండి 1997–98 వరకు 1997 డిసెంబరువరకు) కేంద్రప్రభుత్వం రూ. 65,390/– లక్షల మొత్తాన్ని విడుదల చేసింది.

(అ) తూర్పుగోదావరి జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద, ప్రారంభం నుండి అంటే 1993–94 నుండి 1996–97 వరకు 3435 పనులను చేపట్టడం జరిగింది. బ్లాకు వారీగా చేపట్టిన పనుల వివరాలను క్రింద తెలియజేయడమయింది:–

| బ్లాకు పేరు. | పనుల సంఖ్య. |
|---|---|
| 1. అడ్డతీగల | |
| 2. రంపచోడవరం | 569 |
| 3. రాజవొమ్మంగి | |
| 4. మారేడుపల్లి | |
| 5. ముమ్మిడివరం | 186 |
| 6. రాజోలు | 94 |
| 7. పి. గన్నవరం | 114 |
| 8. అమలాపురం | 137 |
| 9. కొత్తపేట | 156 |
| 10. తాళ్లరేవు | 238 |
| 11 పిఠాపురం | 207 |
| 12 సామర్లకోట | 257 |
| 13. కోరుకొండ | 108 |
| 14. రాజానగరం | 128 |
| 15. కపిలేశ్వరపురం | 221 |
| 16. రాయవరం | 84 |
| 17. శంఖవరం | 498 |
| 18. రంగంపేట | 177 |
| 19. పెద్దాపురం | 158 |
| 20. తుని | 103 |
| మొత్తం పనులు | 3435 |

1997–98లో తూర్పుగోదావరి జిల్లాలో 2086 పనులలో 1656 పనులు పూర్తిచేయడం జరిగింది. 1998 ఫిబ్రవరి వరకు 430 పనులు కొనసాగుతున్నాయి.

శ్రీ చిక్కాల రామచంద్రారావు:– ఉపాధి హామీ పథకం క్రింద 1993–94 నుండి ఇప్పటి వరకూ రూ. 653.90 కోట్లు శాంక్షన్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఖర్చు అయ్యింది? ఆ వివరాలు తెలియజేయమనండి.

తూర్పుగోదావరి జిల్లాకు ఇంతవరకూ ఎంత మొత్తం శాంక్షన్ అయ్యింది. ఎంత ఖర్చు పెట్టారో వివరాలు తెలియజేయమనండి. ఈ ఉపాధి హామీ పథకం ఈ సంవత్సరం కంటిన్యూ అవుతుందా? 1998–99 సంవత్సరానికి కేంద్రప్రభుత్వం అంగీకారం ఇచ్చిందా లేదా? ఈ గ్రాంట్లు బ్లాకులవారీగా ఇస్తున్నారు, అలాకాక అంటే రాష్ట్రంలో మండలాలు ఉన్నాయి. మండలాలవారీగా ఇచ్చే ప్రతిపాదన కొరకు కేంద్రానికి ఏమయినా రెకమండ్ చేస్తారా? అటువంటి ఆలోచన ఉన్నదా? మంత్రిగారు ఈ వివరాలు తెలియజేయగలరు.

డా. కోడెల శివప్రసాదరావు:– దేశం మొత్తం బ్లాకులు లేదా సమితులని ఇప్పటికి ఆచారంగా వస్తోంది. మన రాష్ట్రంలో స్థానిక సంస్థలను వికేంద్రీకరణ చేసి మండలాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మండల వ్యవస్థ మన రాష్ట్రానికే పరిమితం. కాబట్టి మండలాలవారీగా లేదు. బ్లాకులవారీగా ఉంది. గౌరవసభ్యులు అడిగినట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 653.90 కోట్లు రాష్ట్రప్రభుత్వం జమచేసిన మొత్తంతో కలిపి రూ. 817.37 కోట్లు ఇప్పటికి ఈ పథకం క్రింద వచ్చింది. దీనిలో రూ. 800 కోట్లకు పైచిలుకు ఖర్చు చేయడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా విషయంలో ఇప్పటివరకూ రూ. 54.12 కోట్లు విడుదల చేయడం జరిగింది. దానిలో రూ. 47.71 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

9.40 ఉ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– ఇ.ఎ.ఎస్. కార్యక్రమాలు మన రాష్ట్రంలో ఉపాధి కల్పనకు బహుళముగా తోడ్పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వముచే రూపొందించబడిన నియమ నిబంధనల ప్రకారంగా అమలు చేసినట్లయితే రాయలసీమ, తెలంగాణా తదితర ప్రాంతాలలోని చెరువుల పూడికలు తీయడానికి ఉపయోగించవచ్చు. మేము ఈ విధంగా చేయవచ్చా అని అడిగితే కేంద్ర ప్రభుత్వంవారు చేయవచ్చని మాకు తెలియజేశారు. చెరువులయొక్క పూడికను తీస్తే మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి కావడానికి సంపూర్ణ అవకాశాలు ఉంటాయి. అవసరమైతే కేంద్రప్రభుత్వంతో సంప్రదించి అటువంటి ఆదేశాలు సాధిస్తారా?

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):– బ్లాక్‌వైజ్‌గా అలొకేషన్ చేస్తున్నారు. జనాభా ప్రాతిపదికను తీసుకొని కేంద్ర ప్రభుత్వంవారు చేస్తారా? లేక రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందా? ఉపాధి హామీ పథకం లేని ప్రాంతాలలో వెయిటేజీ ఇవ్వాలి. కరువు ప్రాంతాలలో కూడా అడిషనల్ వెయిటేజీ ఉందా? మన రాష్ట్రప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొంది. అభ్యంతరం లేదు. ఇ.ఎ.ఎస్. ఫ్యాక్టర్‌ని అన్ని జన్మభూమి కార్యక్రమాలలో తీసుకొంటున్నారు. లేబర్ కాంట్రిబ్యూషన్ వచ్చే చోట ఇస్తున్నారు. ఇ.ఎ.ఎస్.కి వేరుగా కరువు ప్రాంతాలలో పని లేని వ్యవసాయ కూలీలకు పనులు ఇప్పించడానికి, ఇ.ఎ.ఎస్. అమలు పరచడానికి, కరువు ప్రాంతాలలో మీరు చేయండి. దీనిని మీరు జన్మభూమి కార్యక్రమంతో కలపకుండా తీసుకొంటారా? లేదా? దయచేసి చెప్పండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఇ.ఎ.ఎస్. క్రింద కోరిన అమౌంట్ ఎంత? వచ్చిన అమౌంట్ ఎంత? ఇ.ఎ.ఎస్.ని కరువు కాటకాలకు లోన్ పిరియడ్‌లో ప్రధానంగా ఖర్చు పెట్టాలని అంటారు. 100 రోజులు వరుసగా పేదలకు పని చూపించాలి. బియ్యము, కూలీ రేటు వారికి ఇవ్వాలి. అవి జరుగుతున్నాయా 100 రోజులూ కార్యక్రమాలు చేపట్టడం లేదు. ఈ స్కీమ్ ద్వారా 50 శాతం 'వాటర్ షెడ్' క్రింద ఖర్చు చేయాలనే నిబంధన ఉంది; దానిని రాష్ట్ర ప్రభుత్వం ఆచరిస్తున్నదా? ఇ.ఎ.ఎస్. పథకాన్ని నూటికి నూరు పాళ్ళ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం చేస్తున్నది. దీని క్రింద ఏ ఏ పనులు చేపట్టడమైనది; జన్మభూమి కార్యక్రమం క్రింద ఈ పథకాన్ని చేపట్టడం జరుగుతోంది; 30, 40 శాతం ప్రజల వద్ద నుంచి కాంట్రిబ్యూషన్స్ అడగడం జరుగుతోంది; జన్మభూమి కార్యక్రమం వేరుగా, ఈ ఇ.ఎ.ఎస్. కార్యక్రమం వేరుగా తీసుకొనే అవకాశం ఉందా?

ఛైర్ పర్సన్:- శ్రీ చిన అప్పలనాయుడు....

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగార్ని సమాధానం చెప్పమనండి. ఆయనేమీ ఏక సంధాగ్రాహి కాదు. ఒక్కో సభ్యులు అడిగిన దానికంతటికీ కలిపి సమాధానం చెప్పడానికి.

Chairperson:- There is no need for you to doubt the Minister's capability. He is capable of answering all the questions.

శ్రీ ఎస్.వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి):- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ కేంద్రప్రభుత్వం వారు ఇ.ఎ.ఎస్. క్రింద రూ. 65,390/- లక్షల మొత్తాన్ని ఇచ్చారని చెప్పారు. మీరు ఇ.ఎ.ఎస్. క్రింద బ్లాక్ వైజ్‌గా అలకేట్ చేస్తున్నారా? లేక జనాభా ప్రతిపదికగా తీసుకొంటున్నారా? లేకపోతే ప్రాంతాల వారీగా తీసుకొంటున్నారా? డబ్బుకూడా బ్లాక్‌వైజ్‌గా తీసుకొంటున్నారా? అన్ని బ్లాక్స్‌ని యూనీఫాంగా తీసుకొంటున్నారా? లేకపోతే డిఫరెన్స్‌గా ఏమైనా వస్తున్నాయా?

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మేమడిగినదానికి సమాధానం చెప్పించండి.

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:- ఈ ప్రశ్న వేసిన సిగ్నిటరీలు ఒక్కరే. నేను ఇప్పటికే ఎనిమిది మందికి అవకాశం ఇవ్వడం జరిగింది. ఇది ముఖ్యమైన ప్రశ్న కాబట్టి అందరికీ అవకాశం ఇస్తున్నాను. ఇంతకు ముందు మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారు కూడా కొంత మంది సభ్యులు అడిగిన తరువాతనే సమాధానం చెప్పారు. అలాగే ఇప్పుడు పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు కూడా చెపుతారు. మంత్రులు ఎవరెవరు ఏమేమి మాట్లాడారో నోట్ చేసుకొంటున్నారు. వారు తరువాత సమాధానం చెపుతారు. మీరు 'సాటిస్‌ఫై కాకపోతే I will again ask the Minister to answer the questions.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మేడమ్ ఒక్కమాట చెపుతాను. We would like to ask the Government through you one thing. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వముపైన, మంత్రులపైన ఉంది. 10 మంది సభ్యులచేత ఏకధాటిన అడిగిస్తే మంత్రిగారివద్ద నుండి సరైన సమాధానం రాకుండా పోయే ప్రమాదం ఉంటుంది. ఎక్స్‌ట్రార్డినరీ సర్కంస్టెన్స్‌లో చాలా మంది సభ్యులు అడిగినప్పుడు ఒకటి, రెండు సందర్భాలలో అలా చేశారు. మీరు అవకాశం ఇచ్చిన తరువాత సభ్యులు అందరూ చెప్పిన తరువాత మంత్రి గార్ని సమాధానం చెప్పమనండి అనడం మంచి పద్ధతి కాదు. ఒకరిద్దరు ప్రశ్నలడిగిన తరువాత మంత్రిగారు సమాధానం చెప్పాలి. కావాలంటే మీరు పెద్ద వారిని అడగండి. మీరు అనుసరిస్తున్న పద్ధతి మంచిది కాదు. దీనికి మార్చుకోండి.

ఛైర్‌పర్సన్:- గౌరవ సభ్యులలో ఒకరిద్దరు మాత్రమే సిగ్నిటరీలు ఉంటారు. ఛైర్ పైన మోటీవ్స్ ఆట్రిబ్యూట్ చేసేప్పుడు ఆలోచించి చేయాలి. ఒకరిద్దరు మాత్రమే సిగ్నిటరీలు ఉంటారు. మొదటి మంత్రిగారి దగ్గర ఎజెండాలో ఉన్న ఆన్సర్స్ మాత్రమే వస్తాయి. పద్ధతి ప్రకారంగా చూస్తే కొన్ని అనుబంధ ప్రశ్నలకు అవకాశాలు ఇవ్వడం.

(అంతరాయం)

దయచేసి వినండి. మిగిలిన ప్రశ్నలకు సింగిల్ సప్లిమెంటరీ పోతుంది. అలా కాకుండా కొంత మంది సభ్యులు అడిగినా మంత్రి గారు నోట్ చేసుకొని ఫలానా సభ్యులు ఫలానా విధంగా అడిగారని వారు సమాధానంలో చెపుతూ ఉంటారని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, సభ్యులు శ్రీ వెంకటరెడ్డిగారు అపోహ పడుతున్నారు. ఏ ప్రశ్న అడిగినా సమగ్ర సమాచారం ఇస్తాము. మొక్కుబడి సమాధానం ఇవ్వడం లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రశ్నలు వేస్తే ఒక ప్రశ్నకి మరో ప్రశ్నకు సమాధానం చెపుతున్నారు.

(అంతరాయం)

డా. కోడెల శివప్రసాదరావు:- గతంలో అనేక పర్యాయాలు అలానే సమాధానములు చెప్పారు. కొంత మంది సభ్యులు ప్రశ్నలడిగినప్పుడు మరి కొంత మంది సభ్యులు ఉప ప్రశ్నలు వేసేవారు. ఈ విషయం గౌరవ సభ్యులకు తెలియనిది కాదని చెపుతున్నాను.

సంపూర్ణ సమాచారం కావాలంటే కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఇ.ఎ.ఎస్.ని బ్లాకు వైజ్‌గా కేంద్ర ప్రభుత్వం అలోకేట్ చేస్తున్నది. ఇది మొదట్లో 120 బ్లాక్స్‌కి 1993-94 ఇవ్వడం జరిగింది. 1997-98లో దీనిని యూనివర్శలైజేషన్ చేసారు. రాష్ట్రం మొత్తం మీద 330 బ్లాక్స్‌ని ఇ.ఎ.ఎస్. పరిధిలోకి తీసుకురావడం జరిగింది. దీంట్లో ఎ, బి, సి అని మూడు క్యాటగిరీలుగా పావర్టీ మరియు అవసరాలను బట్టి చేయడం జరిగింది. ఎ, బి, సి క్రింద కొంత కొంత డబ్బు ఇచ్చి క్యాటగిరీలు చేశాము. ఇ.ఎ.ఎస్. ని 75 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాంట్రిబ్యూషన్ క్రింద 25 శాతం రాష్ట్ర కాంట్రిబ్యూషన్ క్రింద చేసి ఇస్తున్నాము. ఈ పథకం చేపట్టినప్పుడు 60 శాతం లేబర్ కాంపోనెంట్ గానూ 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌గానూ ఉండేట్లు చేయడం జరిగింది. సంవత్సరానికి వంద పని రోజుల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. సంవత్సరానికి 100 పని రోజులు, పేదవారికే, తిండి లేని వారికి ప్రభుత్వం ఇవ్వడానికి ఇప్పుడు సిద్ధంగా ఉంది 4 కోట్ల 30 లక్షల రూపాయలతో పని దినాలను కల్పించడం జరిగింది సభ్యులు శ్రీ రాజేశ్వరరావు మాట్లాడారు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో మంచినీటి వనరులు అభివృద్ధి చేయడానికి, గ్రౌండ్ వాటర్‌కి, సాగు నీటికి ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వాటిని పెంచడానికి పర్క్యులేషన్ ట్యాంక్స్, చెక్‌డ్యాంల ఏర్పాటు చేయడానికి ఇందులో ప్రొవిజన్ ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ గఫూర్ మాట్లాడుతూ ఇ.ఎ.ఎస్. సొమ్మును జన్మభూమికి తరలించడం జరిగిందనీ ఆ ప్రొవిజన్ దీంట్లో ఉందా? అని అడిగారు. ఈ ప్రోగ్రాంలో దాతలు, పార్టిసిపెంట్స్, బెనిఫిషరీస్ ముందుకు వచ్చి కొంత డబ్బు ఇస్తే తప్పకుండా తీసుకొని ప్రారంభించమని గైడ్‌లైన్స్‌లో చెప్పడం జరిగింది. కంపల్‌సరిగా అక్కడ పెట్టమని చెపుతున్నారు. దీని వల్ల ప్రోగ్రాం ఎక్స్‌టెండ్ అవుతుంది. ఇంకా పనితోబాటు వనరులు కూడా అభివృద్ధి చెందుతాయి. ఎక్కడైతే డ్రౌట్ ఉందో, ఎక్కడైతే సైక్లోన్ ఉందో అక్కడ పనుల కోసం దూర ప్రాంతాలకు వెళుతున్నారు. అట్లాంటివాటికి మినహాయింపు ఇవ్వడం జరిగింది.

9.50 ఉ. కలక్టర్సు కూడ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

మీరు చెప్పిందే వాస్తవం అనుకొంటే అది కరక్టుకాదు. కలక్టర్సుకు కాన్ఫరెన్సులో స్పష్టంగా చెప్పడం జరిగింది. డ్రౌటు ఎఫెక్టెడ్ ఏరియాస్, వరదలు ఉన్నచోట్ల అక్కడి వాళ్లకి మినహాయింపు ఇచ్చి వేసి గ్రామాల అభివృద్ధి కోసం పనులు చేయడం ధ్యేయంగా పెట్టుకోవాలి అలాగే జన్మభూమిక్రింద ఇ.ఎ.ఎస్. ప్రోత్సహించడం జరిగింది కాని కంపల్‌సరీ కాదు అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలెయచేస్తున్నాను. ఇ.ఎ.ఎస్. ఇచ్చే డబ్బులో 20 శాతం రోడ్లకు, 20 శాతం బిల్డింగ్సుకు 10 శాతం మైనర్ ఇరిగేషన్‌కు మిగతాది డి.పి.ఎ.పి బ్లాకులు ఏమైతే ఉన్నాయో వాటిలో 50 శాతం ఈ యొక్క వాటర్ షెడ్ ప్రోగ్రాముకు ఇవ్వడం జరిగింది. నాన్ డి.పి.ఎ.పి. బ్లాకుల్లో 40 శాతం 20 శాతం మైనర్ ఇరిగేషన్ ఎడ్జెస్టుమెంటు చేయడం జరుగుతుంది. ఈ ఎమౌంటు ఒక నిర్దిష్టమైనటువంటి సూత్రాలతో పథకాలతో అమలు జరుపుతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి (అమరచింత):–అధ్యక్షా, ఇ.ఎ.ఎస్.లో 1993 తరువాత పని చేసినటువంటి ఎం.ఎల్.ఎలు కాని అధికారులు కాని 300 శాతం యుటిలైజేషన్ అప్పుడు అయిపోయింది. ఈ రోజు మాకు వచ్చే పరిస్థితి లేదు. వాటర్ షెడ్స్‌కు 50 శాతం మీరు ఇస్తున్నారు రెవ్యూ చేసే అధికారం మాకు ఎవ్వరికి లేదు. ఇవ్వాళ యుటిలైజేషన్ సర్టిఫికేటు పంపకపోవడం వల్ల వెనుకపడిపోవడం వల్ల మళ్ళాకొత్త నిధులు రావడం లేదు. ఫర్దర్ ఇన్‌స్టాల్‌మెంట్సు రిలీజ్ కావడం లేదు ఎట్లా సరిదిద్దుతారు?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, దాతల దగ్గర నుంచి 30 శాతం తీసుకోవచ్చు అది నిజమే కాని అది ఎటువంటి పరిస్థితుల్లో అంటే నార్మల్ పరిస్థితులలో. రాష్ట్రంలో 860 బ్లాకుల్లో కరువు వుంది. కరువు ఎక్కడైతే వుందో అక్కడ పనులు కల్పించాల్సి ఉంటుంది. డబ్బులు కట్టే చోట పని కల్పించడం, డబ్బులు కట్టని చోట్ల పనులు కల్పించే పరిస్థితులు ఉండవు. డబ్బు కట్టిన వారికే పని కల్పించాలనేది జన్మభూమి సిద్ధాంతం. ఇ.ఎ.ఎస్.లో నేమో కూలీలే చేయాలనేది దీని సిద్ధాంతం రెండింటికి పరస్పర వైరుధ్యం వుంది. కాలీల చేత డబ్బులు ఇప్పిస్తారా లేక కంట్రిబ్యూషన్ కట్టిన ఆయనచేత డబ్బులు ఇప్పిస్తారా? దయచేసి వివరించండి.

శ్రీ పి. పురుషోత్తమరావు:– అధ్యక్షా, ఐ.జె.ఆర్.వై.లో తీసుకున్న పనులు కేంద్ర ప్రభుత్వ ఇ.ఎ.ఎస్. క్రింద కవరైనా ఐ.జె.ఆర్.వై. క్రింద కూడా తీసుకోవచ్చు, బ్యాలన్స్ పనులు ఇ.ఎ.ఎస్. క్రింద తీసుకోవాలని గైడులైన్సు ఇవ్వడం జరిగింది. అది ఇంప్లిమెంట్ కాలేదు. కారణం ఏమిటి? ఐ.జె.ఆర్.వై. క్రింద రాష్ట్రంలో దాదాపు 23 కోట్ల రూపాయలు పనులు చేసి పేమెంటు చేయలేదు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఆ డబ్బులు ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. వరంగల్, కరీంనగర్, అదిలాబాదు మొదలైన తెలంగాణా ప్రాంతంలో 23 కోట్ల రూపాయల విలువగల మైనర్ ఇరిగేషన్ పనులు చేశారు. 4 సంవత్సరాలు అయినది పేమెంట్సు ఇవ్వలేదు. వాటర్ షెడ్సుకు 50 శాతం ఎలోకేషను చేసిన వాటికి సరైన విధంగా యుటిలైజేషన్ కావడం లేదు. దీని మీద మంత్రిగారు తప్పకుండా సమాధానం ఇవ్వాలి.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలలో ఇ.ఎ.ఎస్. ద్వారా పెద్ద మొత్తంలో కేంద్రప్రభుత్వం ఖర్చు పెడుతావుంది. దీనిపైన గఫూర్‌గారు, దివాకరరెడ్డిగారు అడిగినదానికి మంత్రిగారు సమాధానం చెప్పకుండా దాటవేశారు. జన్మభూమితో లింక్అప్ చేయడంవల్ల ఉపాధి హామీ పథకం క్రింద వ్యవసాయ కూలీలమీద పనులు పెట్టాలని ఆ పనులు పెట్టడంలో కాన్సెంటు దెబ్బతింటుంది. ప్రధానంగా జిల్లా కలక్టర్లు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు పంపితేనే మనం అదనంగా డబ్బు కోరడానికి అవకాశం ఉంటుంది. జిల్లా కలక్టరు, యుటిలైజేషన్ సర్టిఫికెటు పంపడం జాప్యం చేయడంవల్ల మనం కేంద్రప్రభుత్వంనుంచి మొత్తం తీసుకురావడంలో విఫలం అవుతున్నాము. వాటర్ షెడ్స్‌కు 50 శాతం ఖర్చు పెడుతున్నాము డి. పి.ఎ.పి. ఎక్కడయితే అమలులో వుందో అక్కడ కట్టే వాటర్‌షెడ్స్ స్కీమ్సు గురించి ముఖ్యమంత్రి గారు ఈ సభలో ప్రముఖంగా ప్రకటించారు. వాటర్‌షెడ్సు తీసుకురావడంలో జాప్యంవల్ల అనంతపురం జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతం నష్టపోతున్న మాట వాస్తవమా మంత్రి గారు చెప్పాలి.

శ్రీ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, యుటిలైజేషన్ సర్టిఫికేట్లు సకాలంలో పంపించడం లేదని దయాకరరెడ్డిగారు, రామకృష్ణగారు చెప్పారు. యుటిలైజేషన్ సర్టిఫికేటు కాని ఆడిట్ రిపోర్టు కాని అకౌంట్సు కాని భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే పంపించడం జరుగుతున్నది. సాలీనా వచ్చే రెండవ ఇన్‌స్టాల్‌మెంటు తీసుకొచ్చామంటే మన రాష్ట్ర ప్రభుత్వమే అని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారి చొరవవల్ల గత రెండు సంవత్సరాలలో సంవత్సరానికి 110 కోట్ల రూపాయల అదనపు మొత్తాన్ని ఇ.ఎ.ఎస్. పథకం క్రింద పొందగలిగాము అంటే సక్రమంగా మనం ఖర్చు పెడుతున్నాము అని అర్థం. కేంద్ర ప్రభుత్వం వాళ్ళు కూడా మనం ఖర్చు పెడుతున్నామని చెప్పకొంటున్నారు. జన్మభూమి వాళ్ళు చేస్తున్నారు నిజమే. పని లేక ప్రజలందరు ఇబ్బంది పడుతున్నారు. వాళ్ల అందరికి కూడా పని కల్పిస్తున్నాము. అన్ని జిల్లాల వారిగా వివరాలు నా దగ్గర ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 44 వేల మందికి పని కల్పించడం జరిగింది. జన్మభూమిలో కంట్రిబ్యూషన్ ప్రోత్సహిస్తున్నాము. కంపల్సరీ కాదు అని స్పష్టంగా చెబుతున్నాను. ప్రోత్సహిస్తున్నందున అదనపు పనులు జరుగుతున్నాయి, అదనపు వనరులు ఏర్పడు తున్నాయని అనేది స్పష్టంగా మీకు తెలియచేసుకొంటున్నాను. ఐ.జె. ఆర్.వై. గురించి సభలో ఒకసారి చర్చకు వచ్చింది. ఆ రోజున పొలిటికల్ ప్రోగ్రాము క్రింద తీసుకోవడం జరిగింది. మొదలుపెట్టి మొదలు పెట్టకముందే అపమని చెప్పడం జరిగింది. అపకుండా పని జరిగింది. ఈ యొక్క ప్రోగ్రాము క్రింద కావలసినటువంటి వనరులు రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఏమీ ఇచ్చింది ఐ.జె.ఆర్.వై. క్రింద డబ్బు ఇవ్వకపోవడంవల్ల ఇ.ఎ.ఎస్. క్రింద సర్దుబాటు చేసుకోమని చెప్పి చెప్పడం జరిగింది. వాటర్ షెడ్సుకు రాష్ట్రంలో ఖర్చు పెట్టుకోడానికి దాదాపు 90, 100 కోట్ల రూపాయల వరకు కూడా అవకాశం ఉంది. పర్క్యులేషన్ ట్యాంక్సు కానియండి, ట్రిపికల్ వాటర్‌షెడ్డు ప్రోగ్రాము కానీయండి తీసుకోడానికి అవకాశం ఉందని గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

### అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు

204-

*7015-సర్వశ్రీ పి. సారయ్య (పరకాల), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), వి. నారాయణ రావు (మునుగోడు), డి. చినమల్లయ్య (ఇందుర్తి), కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్ట్), వి. అబ్బయ్య :- పెద్దతరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీశైలం ఎడమగట్టు కాలువ క్రింద అక్కంపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్ ఈ సంవత్సరాంతంలోగా పూర్తి అయ్యే అవకాశం ఏ మాత్రం లేదను విషయం వాస్తవమేనా;

(ఆ) దీనిలో ప్రధాన పాత్ర కంట్రాక్టర్లదే అనే విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ పనులను శీఘ్రతరం చేయడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్య లేవి ?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– (అ) లేదండీ· ఈ సంవత్సరం 9/1998 నాటికి ఈ పనిని పూర్తి చేయాలని ఒక కార్యక్రమాన్ని రూపొందించడమయింది·

(ఆ) అవునండి· తగిన ప్రణాళిక లేకపోవడం, తగినన్ని పరికరాలు / యంత్ర సామగ్రి లేకపోవడంవల్ల, వాస్తవ అగ్రిమెంటు కాలం (అంటే 16–12–97) లోపల కాంట్రాక్టరు పనిని పూర్తి చేయలేకపోయారు·

(ఇ) 6ఐ96లో, అంచనా రేట్ల కంటే 52 శాతం తక్కువ రేటుతో మెసర్స్ క్రాంతి కన్‌స్ట్రక్షన్స్‌కు పనిని అప్పగించడం జరిగింది· వాటరింగు, కన్‌సాలిడేషన్ పనులకు తగిన ప్రణాళిక, తగినన్ని పరికరాలు లేకపోవడం మూలంగా కాంట్రాక్టరు పని పురోభివృద్ధి రేటును నిర్వహించలేదు· పని పురోభివృద్ధి రేటును పెంచాలని కోరుతూ అనేక నోటీసులు జారీ చేయడమయింది· ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అగ్రిమెంటులోని షరతుల ప్రకారం జరిమానాలు కూడ విధించారు· వాస్తవ అగ్రిమెంటు కాలపరిమితి 16–12–1997తో ముగిసింది·

హక్కును కోల్పోయే విషయాన్ని రిజర్వు చేసి ఎ పి ఎస్ ఎస్ 60(బి) ఖండం క్రింద పనిని కొనసాగించి, పూర్తి చేయడానికి కాంట్రాక్టరును అనుమతించడమయింది· పని పురోభివృద్ధిని నియతకాలికంగా సమీక్షించడమవుతున్నది·

(అంతరాయం)

ఉ· 10–00 చైర్‌పర్సన్:– నేను చాలా మందికి సప్లిమెంటరీలకు అవకాశం యిచ్చాను మంత్రి గారు అన్నరు బాగా చెప్పారు· ఇంకా ఏమైనా కావాలంటే మీరు డిమాండ్స్‌లో మాట్లాడండి· దయచేసి మీరు చైర్‌తో కోపరేట్ చేయాలి·

శ్రీ ఎం· ఆంజనేయులు:– మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే ఈ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జాప్యం జరిగిందని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు· కాని నేను అడిగేదేమంటే 1988 నవంబరు 19వ తేదీన అనాటి ముఖ్య మంత్రి శ్రీ ఎన్· టి· రామారావుగారు శంకుస్థాపన చేసిన మాట వాస్తవమేనా? ఆ తరువాత కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికి వచ్చిన తరువాత 1989 నుండి 1994 వరకు ఈ పనిమీద ఏ మాత్రం శ్రద్ధ, జాగ్రత్త వహించకుండా ఆ పనిని చేయని మాట వాస్తవమేనా? మూడో విషయం మళ్లీ ఈ పనిని 1996లో· మొదలుపెట్టారు· సంవత్సరంన్నరలో పని

పూర్తి చేయవలసి వుండగా, ఇప్పటికి సంవత్సరం మూడు నెలలు గడిచినప్పటికి పని పూర్తి చేయలేదు. అసలు ఈ ఆలస్యం కావడానికి కారణం ఎవరు? వారి మీద ఏమి యాక్షను తీసుకుంటారు? బాధ్యులు ఇంజనీర్లా ? లేక కాంట్రాక్టర్లా? ఎవరు బాధ్యత వహిస్తున్నారు? మీరు ఈ జరిగిన ఆలస్యమునకు ఎవని మీద బాధ్యత వేసి, అక్కౌంటబిలిటీ ఫిక్సుచేసి దానివల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేస్తుందో తెలుపవలసిందిగా కోరుతున్నాను. Whether through the contractors or through the Engineers ?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, పూజ్యులు శ్రీ ఎన్. టి. రామారావుగారు దీనికి శంకుస్థాపన చేసిన మాట వాస్తవం. గత 8 సంవత్సరాలుగా ఇందులో పురోగతి లేని మాట వాస్తవమే. పని జాప్యం అయిన మాట వాస్తవము. అయితే కాంట్రాక్టరు 52 శాతం తక్కువకు టెండర్ వేయడంతో, అతనితో పని చేయించుకోవడానికి అగ్రిమెంటు చేసుకోవడం వల్ల, పనిలో ఆలస్యం జరిగినప్పటికి ప్రభుత్వానికి నష్టం వచ్చే అవకాశం లేదు. 1999 డిసెంబరులో పంప్స్ ఫిక్స్ చేయడానికి, నీళ్ళు లిఫ్టు చేయడానికి వీలుగా పని జరిగినప్పటికి మనకు నష్టం లేదు. అందువల్ల రీచ్ వారీగా అగ్రిమెంట్ చేయడం జరిగింది. రేట్స్ లెస్ వున్నాయి. థర్డ్ రీచ్‌కు, 5వ నెల, సెకండ్ రీచ్‌కు 8వ నెల చొప్పున రీచ్‌వారీగా కంట్రాక్టరు ద్వారా ప్రభుత్వం పని చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నది. అతను షెడ్యూలు ప్రకారం పని అనుకున్న విధంగా చేయకపోతే వెంటనే అతని కంట్రాక్టును రద్దు చేసి వేరే వారి ద్వారా పని సరైన టైములో పూర్తి చేయిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. నారాయణ రావు:– అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్టు క్రింద వున్న ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయరును శ్రీ ఎన్. టి. రామారావు గారు మొదలు పెట్టారు. దానిని మధ్యలో ఆపివేశారు. తరువాత 1996లో దానిని మరల ఒక కాంట్రాక్టరుకు అప్పగించారు. 1996 రేట్ల ప్రకారం అతను 53 శాతం తక్కువ రేటుకు పనిని చేపట్టడం, అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. ఈ విషయం మీరు ఆలోచించలేదా? అసలు 52 శాతం కన్నా తక్కువ వుంటే కంట్రాక్టరుతో కొంత డబ్బు కట్టించుకోవాల్సి వుంది. మరి మీరు ఆ విధంగా అతనితో డబ్బు కట్టించుకున్నారా? అలా డబ్బు కట్టించుకోకుండా కాలయాపన చేస్తూ, ఈనాడు 1997లో పూర్తి చేయవలసిన పనిని 1998 జరుగుతున్నప్పటికి ఇంకా కాలయాపన చేస్తూ వుండటం శోచనీయం. ఈ కాలయాపన వల్ల నల్గొండ జిల్లా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి యిది ప్రాణమైన ప్రాజెక్టు. దీనిని ఒక కాంట్రాక్టరు జాప్యం మూలంగా పనిని ఆపివేశారు. రెండు వేల సంవత్సరానికి పూర్తి కావలసిన దానిని ఇలా ఆపివేయడం సరైన పద్ధతి కాదు. కనుక ఆ కాంట్రాక్టరును తొలగించి ప్రభుత్వం వేరే వారి ద్వారా పని త్వరగా పూర్తి చేయించవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:– మంత్రి గారి సమాధానం వల్ల మన విధానం తెలుస్తున్నది. 52 శాతం తక్కువకు టెండరు పెట్టారు. అతనికి కాంట్రాక్టుకు యిచ్చారు. అతని వద్ద

మెటీరియల్ లేదు. అతను పని చేయడం సాధ్యం కాదని ఎక్కువ రేట్ యివ్వాలని యింజనీర్స్‌కు రిప్రజెంటేషన్స్ చేసుకున్నాడు. పని అనుకున్న టైములో చేయబడలేదు. అసలు ఈ కంట్రాక్టర్స్ మనను శాసిస్తున్నారా? మనం కాంట్రాక్టరును శాసించాలన్నది అర్థం కావడం లేదు. ఈ విషయంలో కొంతమంది కుమ్మక్కై పనులు కాకుండా చూస్తున్నారు. అందువల్ల యిప్పటికి 10 సంవత్సరాల పని జాప్యం జరిగింది. అప్పటికి ఇప్పటికి ధరలు పెరిగాయి. కనుక అనుకున్న టైముకు, అనుకున్న ధరలకు కాంట్రాక్టరుతో ప్రభుత్వం పని చేసే విధానాన్ని ఏర్పాటు చేస్తుందా? అతనిపై తగు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– కాంట్రాక్టరులు పని చేయడం మొదలు పెట్టాలంటే, ఇంజనీర్స్ గ్రౌండింగ్, డ్రిల్లింగ్ పనులు ముందుగా చేయాలి. ఆ తరువాత అసలు టెండర్స్ తీసుకోవాలి. ఆ గ్రౌండింగు, డ్రిల్లింగు పనులు కాకుండా కాంట్రాక్టరు పనులు చేయ లేదు. ఈ కారణంగా మేము చాలా కాలం గోల చేసిన తరువాత, కమిటీలలో ఈ విషయమై చర్చించిన తరువాత పనులు మొదలు పెట్టవలసి వచ్చింది. పనిలో జాప్యం జరిగింది. అందు వల్ల బాధ్యత మీ అధికారులు వహించాలి. 52 శాతం తక్కువకు 2/3 పని పూర్తి చేయ బడింది. 1/3 పని చేయవలసి వుంది. దీనిని కూడా ఏదో విధంగా పూర్తి చేయాల్సి వుంది. వెంటపడి ప్రభుత్వం డబ్బు, ఎక్కువ తక్కువలు చూసుకోకుండా వెంటనే పని చేయించండి. మిషనరీ, ఎక్విప్‌మెంట్, సరిగా చూసుకుని, డ్రిల్లింగ్ వంటివి చూసుకుని వెంటపడి పని పూర్తి చేయించాల్సిందిగా కోరుతున్నాను. పని చేయలేని పక్షంలో అతనిపై చర్య తీసుకో వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):– మంత్రివర్యులు యిచ్చిన సమాధానంలో తగిన విధంగా ప్రణాళిక లేకపోవడం, పరికరాలు, యంత్రసామాగ్రి లేకపోవడం మూలంగా కాంట్రాక్టరు పని సకాలంలో పూర్తి చేయలేకపోయారని చెప్పారు. పని పురోభివృద్ధిని సాధించలేదన్నారు. అసలు పని పురోగతి ఒక్కటే కాకుండా మీరు క్వాలిటీ రేటు కూడా చూడాలి. అది లేదని కూడా మీరు ఒప్పుకుంటున్నారు. ఈ పని జరుగుతున్న చోటుకు నేను నెలకు రెండు సార్లు వెళ్ళడం జరిగింది. అది నా నియోజకవర్గంలో వుంది కనుక నాకు పర్యవేక్షించే అవకాశం కలిగింది. అక్కడ క్వాలిటీ రేట్ కూడా సరిగాలేదు. ఇది గమనించాలి. క్వాలిటీ రేట్ వుందని మీరు చెప్పగలరా అని నేను ప్రశ్నిస్తున్నాను. అంతే కాకుండా ఇది లేటు కావడానికి మనమే కారణం. నిజానికి 52 శాతం లెస్ చేసినా, మోర్‌దెన్ 50 శాతం టెండరు వేసినా ముందుగా ఆ టెండర్స్‌ను రద్దు చేసే అధికారం ప్రభుత్వం కలిగి వుంది. ఈ విషయమై ఈ సభలో నేను జీరో అవర్‌లో ప్రస్తావించడం కూడా జరిగింది. ఆనాడు గౌరవ నీయులు శివ ప్రసాద్ గారు మంత్రివర్యులుగా వున్నారు. అలాంటి అగ్రిమెంటును తీసి వేసి వేరే వారికి యిచ్చి పనిని త్వరితంగా ముగించవలసిందిగా కోరుతున్నాను.

ఉ. మీరు ఇప్పుడు ఒక మాట అన్నారు, కాంట్రాక్టర్ పనిచేయకపోతే కేన్సిల్‌చేసి ఇంకొకరికి
10.10 అప్పచెబుతామన్నారు. ఇది మేజిక్ కాదు. మీరు కేన్సిల్‌చేస్తే అతను కోర్టుకు పోతాడు, ప్రజల నోట్లో మట్టి కొట్టకండి. అతనితోనే అగ్రిమెంటు ప్రకారం అయినా చేయించండి, లేదా రీఎస్టిమేట్‌వేసి అయినా చేయించండి. చేసే పనుల్లో మీరు క్వాలిటీ లేదని ఒప్పుకుంటారా, లేదా?

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):- మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, వారు ఈ సంవత్సరంలో అంటే 9/1998 నాటికి పని పూర్తిచేయటానికి ఒక కార్యక్రమము రూపొందించటం జరిగిందని చెప్పారు. అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ రూ. 11 కోట్ల విలువ గల అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పని 1996లో ప్రారంభించడం జరిగిందని, ఇప్పటికీ అంటే రెండు సంవత్సరాలకి 40 శాతం పని పూర్తి అయినదని చెప్పారు. రెండు సంవత్సరాలలో 40 శాతం పని పూర్తిచేసినవారు ఏ విధంగా ఈ 5 మాసాలలో మిగిలిన 60 శాతం పని పూర్తిచేస్తారు? అధికారులు ఏ విధంగా మీకు ఇచ్చారు? మీరు ఏ విధంగా మిగిలిన పని పూర్తి చేస్తారో మాకు వివరాలు ఇవ్వలేదు. దీనికి సంబంధించి మీరు ప్రతి రెండు మాసాలకు ఒకసారి సమీక్ష జరుపుతున్నారు, ఇందులో గౌరవ శాసనసభ్యులు కొందరు పాల్గొంటున్నారు. ఈ రెండు మాసాలకు ఒకసారి నిజంగానే సమీక్ష చేస్తున్నారా? సమీక్ష చేస్తే ఇన్ని సంవత్సరాల కాలంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఎంత ప్రోగ్రెస్ సాధించారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడు ప్రశ్నలడిగినటువంటి సభ్యులు కొంత మంది కమిటీలో ఉన్నారు. వాస్తవాలు కూడా కమిటీ సభ్యులకు తెలుసు. పని జరగటంలో ఆలస్యమైనదని ప్రభుత్వపరంగా ఒప్పుకున్నాము. రాఘవరెడ్డిగారు అడిగిన గ్రౌండింగ్, డ్రిల్లింగ్ మొదలైన మూడు పనులు కూడా కాంట్రాక్టర్స్ షెడ్యూల్‌లో ఏర్పాటు చేశాము. గ్రౌండింగ్ మూడు ప్రదేశాలలో ఉంది. మొత్తం 6000 మీటర్లు గ్రౌండింగ్ డ్రిల్లింగ్ చేయవలసిన చోట కాంట్రాక్టర్ పేచీకి దిగాడు. ప్రభుత్వం మీద నెపంతో పనిని ఆపాడు. అయినా దానిని కూడా క్లియర్ చేసి అతనికి అప్పగించడం జరిగింది. డిపార్ట్‌మెంట్ తరఫు నుండి ఏ పనికీ అడ్డంకి లేదు. కమిటీ సమీక్షల క్రిందే యాక్టు చేస్తున్నాను. గ్రౌండింగ్, ఫిల్లింగ్, స్ట్రక్చరింగ్ మొదలైన కష్టతరమైన పనులన్నీ పూర్తయ్యాయి. అధికారులు చెప్పినంత స్పీడ్‌గానే పనులు పూర్తవుతాయి. ఆ డేట్ లోపల ఆ కాంట్రాక్టర్ పనులు పూర్తిచేస్తాడన్న విశ్వాసం మాకు లేదు. అందుకనే 5, 6 లేక 8 నెలల లోపల పని పూర్తిచేయకపోతే అతని కాంట్రాక్టర్‌షిప్‌ను కేన్సిల్ చేసి వేరే పద్ధతిలో పని పూర్తిచేయవలసి వస్తుంది. పని త్వరగా పూర్తిచేయాలనే చిత్తశుద్ధితో ఉన్నాము ఎలక్ట్రిసిటీ బోర్డుకు రూ. 18 కోట్లు ఆ కమిటీ తరఫున కేటాయించడం జరిగింది. మాకు బడ్జెట్‌లో ఇచ్చిన రూ. 50 కోట్లు ఖర్చుచేశాము. ఇనివెస్టిగేషన్, టెండర్స్ ఫైనలైజేషన్ మొదలైనవి చేయడం ద్వారా అనుకున్నమేరకు రూ. 70 కోట్లు ఖర్చుచేయాలి అని ప్రతిపాదించాము.

అయితే అన్నీ అమలుచేయలేకపోయాము. వచ్చే సంవత్సరం ఎన్ని చేయగలిగితే అన్ని చేస్తాము. లింక్ కెనాల్, మెయిన్ కెనాల్, డోర్స్ మొదలైనవన్నీ పూర్తిచేయడానికి రెడీగా ఉన్నాము. ప్రభుత్వం నుండి వచ్చే ఎల్.ఓ.సి. ప్రభుత్వం నుండి వచ్చే లోపల పనులు ఆగకుండా లింక్ కెనాల్, మెయిన్ కెనాల్ మొదలైన పనులు పూర్తిచేయాలని ప్రయత్నిస్తున్నాము. తద్వారా పనులు తొందరగా పూర్తిచేయడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఎందులోనూ మినహాయింపు లేదు. ఎ.పి. రిసోర్సెస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ క్రింద వచ్చే డబ్బులు కేవలం ఎస్.ఎల్.బి.సి.కే వాడాలని నిర్ణయించాము. తెలంగాణాలోని నల్గొండ జిల్లాకు అత్యవసరమైన ఈ ప్రాజెక్టును 1999 జూన్ కల్లా కనీసం నీరు వచ్చి అక్కంపల్లి రిజర్వాయర్‌లో పడేటట్లు చేయాలని చూస్తున్నాము. చౌహాన్‌గారు క్వాలిటీ కంట్రోల్ విషయం గురించి చెప్పారు. క్వాలిటీ కంట్రోల్ విషయంలో అజమాయిషీ చేసి క్వాలిటీలో ఎటువంటి తప్పులు లేకుండా చేస్తాము. అదేవిధంగా సభ్యులడిగిన మిగిలిన విషయాలను కూడా పూర్తిచేయడానికి తప్పకుండా ప్రయత్నిస్తాము. ప్రభుత్వం పనులు పూర్తిచేయగలదనే విశ్వాసంతో పని చేస్తుందన్న విషయాన్ని గమనించాలి. 21వ తేదీనాడు అంటే రేపు మిగులు జలాల మీద కోర్టులో వాదన ఉంది. దీనిని కూడా సభ్యులు గమనించాలి.

Chair.person:- Now, it is 10-15 A.M. Hereafter I will allow only single supplementary.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- వారు గొడవచేస్తే శిక్ష పడేది మాకా? రాకరాక మాకు ఒక ప్రశ్న వచ్చింది.

ఛైర్‌పర్సన్:- సభ్యులందరూ కోఆపరేట్ చేస్తేనే హౌస్ సక్రమంగా నడుస్తుంది. లేకపోతే ఎజెండా ప్రకారం జరపడం చాలా కష్టం.

## వర్షాభావపీడిత ప్రాంతాంలోని వారికి పింఛనులు

205-

*7230- సర్వశ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు) ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), ఎన్. రాఘవరెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి. (జనగాం) ఎస్. రామమోహనరావు, (మంగళగిరి) ఎం.ఎ. గఫూర్, డి. రాజగోపాల్ (అచంట), జి. వెంకయ్య, (సంతనూతలపాడు), ఎన్. నర్సింహారెడ్డి, (నల్గొండ), శ్రీమతి వి. భారతి (సత్తెనపల్లి):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వర్షాభావ పీడిత ప్రాంతాలలో 1.5 లక్షల వ్యక్తులకు వర్షాభావ పింఛనులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందా;

(ఆ) అయినచో, ఆ పథకాన్ని అమలు చేయుటలో సాధించిన పురోగతి ఏది, లబ్ధిదారులను ఎంపిక చేయుటకై అవలంభించిన నిర్ణయప్రమాణములేవి?

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):-(అ) రాష్ట్రంలో కరువు పీడిత మండలాలలోని వృద్ధులు, అశక్తులైన 3,00,000 మందికి ఉచిత సహాయాన్ని ప్రభుత్వం, ఇదివరకే మంజూరు చేసిన విషయం నిజమే.

(ఆ) ఈ పథకం క్రింద ఇప్పటివరకు 2,95,273 మంది ప్రయోజనం పొందారు.

**అనుసరించిన ప్రాధాన్యత పద్ధతి :**

జాతీయ వయోవృద్ధుల పింఛను పథకం (ఎన్.ఓ.ఏ.పి.ఎస్.) యొక్క మార్గదర్శక సూత్రాలను అనుసరించవలసిందిగా కలెక్టర్లను ఆదేశించడమైనది.

శ్రీ పి. రామయ్య:- మేడం, కరువు పింఛన్ పథకం క్రింద ఇప్పటికి సుమారు రెండు లక్షల తొంభై అయిదు వేల మంది ప్రయోజనం పొందారని చెబుతున్నారు. లబ్ధిదారులను మీరు ఏవిధంగా ఎంపిక చేస్తున్నారు? వి.ఎ.ఓ.ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి వారు ఉండాలా? 870 మండలాలలో కరువు ఉందని చెబుతున్నారు. దీని కొరకు ఒక ప్రత్యేక పథకం ప్రచారంలో ఉన్నది. వృద్ధాప్యపు పింఛన్లకు నియమ నిబంధనలు కూడా పెట్టిస్తున్నామని మరొక వైపు చెబుతున్నారు. ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన వృద్ధులు ఉన్నారు, వారి కొరకు దీనిని డిసెంబర్ వరకు కొనసాగించాలి, వారిని కూడా సెలెక్టు చేయాలి. కరువు పీడిత ప్రాంతాలలో ఉన్న వృద్ధులు చాలామంది 40, 50 సంవత్సరాలు సమాజానికి సేవ చేసి దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు కాబట్టి దీనిని సామాజిక బాధ్యతగా ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉన్నది. మీరు ఇచ్చేటువంటి రూ. 75లతో రోజుకు రెండు ఇడ్లీలు రావు, రోజంతా ఆ ముసలాయన గంజి త్రాగుతున్నాడు. కనుక కనీసం రూ. 200గా కరువు భృతిని పెంచి వృద్ధులకు సహాయం చెయ్యాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవనీయులు రామయ్యగారు చెప్పినట్లుగా కరువు ప్రాంతాలలో ఉన్నటువంటి వృద్ధులు సమాజానికి ఎంతో సేవ చేసినటువంటి వారు. వీరు నిస్సహాయ స్థితిలో ఉంటే ప్రభుత్వం ఆలోచన చేసి మూడు లక్షల మందికి ఈ పింఛన్లు ఇచ్చాము. 8,94,000 మందికి ఉన్న వృద్ధాప్యపు పింఛన్లకు అదనంగా వీటిని ఇవ్వడం జరుగుతోంది. ఈ మూడు లక్షల మందికి ఇచ్చిన వృద్ధాప్యపు పింఛన్లు 65 సంవత్సరాలు పైబడిన వారికి, ఎటువంటి ఆధారము లేనివారికి ఇవ్వమని చెప్పాము. అటువంటి వారినే సెలెక్టు చేశాము.

10.20 ఉ. ఎక్కడయినా పొరపాటు జరిగినట్లయితే మీరు లోకల్‌గా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. వీరికి నెలకు రు. 75/– చొప్పున ఆరు నెలలకు ఇస్తున్నాము. అది వాస్తవం. మనకున్న ఆర్థికపరమైన లిమిటేషన్స్ దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత ఎక్కువ మందికి ఇవ్వాలనే ఉద్దేశంతో నెలకు రు. 75/– చొప్పున ఈ వృద్ధాప్య పింఛన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకొని నిధులు ఇవ్వడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ కూడా ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఆలోచించవలసిన అవసరముంది. వీటిని డిసెంబర్ వరకు ఇవ్వవలసిన అవసరముంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– మే నెల వరకు ఇవ్వడం జరుగుతుంది. రెండు నెలలకొక సారి చొప్పున ఇవ్వడం జరుగుతుంది. మే నెల వరకు రిలీజ్ చేస్తాము.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, మే నెల వరకు ఇస్తే ఎలాగండీ. జూన్‌లో వర్షాలు ప్రారంభమైన తరువాత వారికి ఎలాంటి పనులు దొరకవు. కాబట్టి డిసెంబర్ నెల వరకు ఇవ్వాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– ఇది చాల ప్రయోజనకరమైనది కాబట్టే ఇస్తున్నాము. ఇది పేదవారికి ఎంతో ఉపయోగకరమైనది. మే నెల వరకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అవసరమైతే రెవ్యూ చేసి ఫర్దర్‌గా ఇవ్వడానికి ప్రయత్నిస్తాము.

## పట్టుగూళ్లను అమ్ముటకు మార్కెటింగ్ సదుపాయాలు

206–

*6281 – సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి), ఎం. పెదరత్తయ్య (పత్తిపాడు), డి. శివరాం (కందుకూరు), డి. నరేంద్రకుమార్ (పొన్నూరు) :– చేనేత, జౌళి, పట్టు పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో మల్బరీని ఎంత విస్తీర్ణం గల భూమిలో సాగు చేస్తున్నారు;

(ఆ) పట్టు గూళ్లను అమ్ముటకు రైతులకు సరైన మార్కెటింగ్ సదుపాయాలను కల్పించలేదను విషయం వాస్తవమేన;

(ఇ) సరైన మార్కెటింగ్ సదుపాయాలను కల్పించడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నావా?

చేనేత, జౌళి, పట్టు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎస్. కిష్టప్ప):– (అ) 95,211 ఎకరాల విస్తీర్ణంలో మల్బరీని సాగు చేయడం జరుగుతున్నది.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(అనుబంధ ప్రశ్నలు లేవు)

## ముడి చమురు (క్రూడ్ ఆయిల్) రాయల్టీ హెచ్చింపు

207–

*4635 – శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :– గనులు, భూవిజ్ఞాన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారత ప్రభుత్వం, అస్సాం, గుజరాత్ రాష్ట్రాలలో వెలికితీసిన ముడి చమురుకు (క్రూడ్ ఆయిల్) గాను ఆయా రాష్ట్రాలకు చెల్లించే రాయల్టీని టన్ను ఒక్కింటికి రూ.50/–ల చొప్పున ఇటీవల హెచ్చించినదా;

(ఆ) మన రాష్ట్రానికి కూడా సదరు హెచ్చింపును విస్తరింప జేశారా;

(ఇ) లేనిచో, మన రాష్ట్రానికి ముడి చమురు (క్రూడ్ ఆయిల్) టన్ను ఒక్కింటికి ప్రస్తుతం చెల్లిస్తున్న రాయల్టీ ఎంత, ఇతర రాష్ట్రాలతో పోల్చినపుడు, రేట్లలో తేడా ఎంత?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (డా. ఎ. చంద్రశేఖర్):– (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) ప్రస్తుతం ముడి చమురుపై మెట్రిక్ టన్ను ఒక్కింటికి రు. 528/–లను చెల్లించడము జరుగుతున్నది. 'ఆన్ అకౌంటు' రాయల్టీ రేటును 1–4–1996 నుండి మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ. 578/– లకు పెంచడమైనదని కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఈ రేటు అన్ని రాష్ట్రాలకు సమానంగా వర్తిస్తుంది. నిర్ధారిత రాయల్టీని సవరించి వ్యత్యాసంలో వచ్చే మొత్తాన్ని వసూలు చేయడమవుతుంది.

శ్రీ పి. చంద్రశేఖర్:– అధ్యక్షా, గుజరాత్, అస్సాం రాష్ట్రాలలో రాయల్టీలు పెంచినందువ ఆ పెరుగుదల మన రాష్ట్రానికి వర్తిస్తుంది అన్నారు. అలాగే అన్ని రాష్ట్రాలకు కూడా వర్తిస్తుందన్నారు. ఆ పెరుగుదల వల్ల మన రాష్ట్రానికి వచ్చే మొత్తం రాయల్టీ ఎంత?

డా. ఎ. చంద్రశేఖర్:- అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ మన ఒక్క రాష్ట్రానికే గాక అన్ని రాష్ట్రాలకు పెంచింది. వేరే రాష్ట్రాలతో సంబంధం లేకుండా మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు మన రాష్ట్రం కూడా పెంచింది. పెంచిన దానితో సహా టోటల్ రెవిన్యూ 1996-97వ సంవత్సరంలో గ్యాస్‌కు రు. 9.86 కోట్లు, ఆయిల్‌కు రు. 2.90 కోట్లు, టోటల్ రు. 12.76 కోట్లు, అదే విధంగా 1997-98వ సంవత్సరానికి గాను మొత్తం రు. 21.13 కోట్లు ఆదాయం సంవత్సరానికి వస్తుంది.

## రాష్ట్రంలో నీలిచలనచిత్రాల కుంభకోణం

208-

*3598 (బి) -సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి, డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో, చాలా కాలం నుండి నీలి చలనచిత్రాల కుంభకోణం కొనసాగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి తీసుకొంటున్న చర్య లేవి?

హోం శాఖ మంత్రి ( శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) లేదండి. అయితే, నియతకాలిక దాడులు, తనిఖీల సమయంలో రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో అశ్లీల చిత్రాలను ప్రదర్శిస్తున్న/ వాటిని కలిగివున్న వారిని లేదా ఆక్షేపణీయ చిత్రాలు వీడియో చిత్రాలు/వీడియో క్యాసెట్లను కనుగొనడం జరిగింది.

(ఆ) నీలి చిత్రాల అమ్మకి తెసెందుకు వీడియో పార్లర్లు, వీడియో క్యాసెట్ లైబ్రరీల పైన, సినిమా హాళ్లపైన పోలీసు సూపరింటెండెంట్లు/పోలీసు కమీషనర్లు దాడులు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందిన మీదట ఆకస్మిక దాడులను నిర్వహించడం జరుగుతున్నది. రెగ్యులర్‌గా ప్రదర్శించే చిత్రాలతో 'అశ్లీల బిట్లను', 'దృశ్యాలను' కలిపి చూపినట్లయితే, కేసులను నమోదు చేసి, ప్రాసిక్యూషను చేసి అట్టి థియేటర్లను మూసివేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, బ్లూ ఫిలిమ్స్ (నీలి చిత్రాల) విషయంలో రెండు రకాలుగా తయారుచేసి ప్రదర్శించడం జరుగుతున్నది. సెన్సారు బోర్డు పరిశీలించిన తరువాత, ఆమోదం పొందిన తరువాత ప్రదర్శించే సినిమాలు ఒకటయితే, అసలు సెన్సారు బోర్డుకు పోకుండానే దొంగతనంగా మన క్యాపిటల్ సిటీ హైదరాబాదులోని థియేటర్లలో పెద్ద యెత్తున ప్రదర్శిస్తున్నవి రెండోరకం. మంత్రి గారు ఒప్పుకున్నారు. అలా

జరుగుతున్న వాటిపై కేసులు పెట్టబడుతున్నాయనే మాట చెప్పారు. అలా ప్రదర్శించిన థియేటర్ల పేర్లు ఏమిటి? ఆ థియేటర్లపై తీసుకున్న చర్య ఏమిటి? రెండవ ప్రశ్న ఏమిటంటే ఈ సెన్సారు బోర్డు ఎంత గుడ్డిగా ఈ సినిమాలకు అనుమతిస్తుందంటే పొరపాటునకూడా మన ఇళ్లల్లో టీవీలలో ప్రదర్శించే సినిమాలను ఫామిలీతో చూసే పరిస్థితి లేదు. ఈ సెన్సారు బోర్డు ఎంత గుడ్డిగా వీటికి అనుమతినిస్తూంటే రాష్ట్ర ప్రభుత్వం అటువంటి అశ్లీల చిత్రాలు భవిష్యత్తులో నిర్మాణం కాకుండా తీసుకున్న చర్య లేమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు శ్రీ ఎం. కోదండరెడ్డి గారు చెప్పినట్లు సెన్సారు బోర్డు నుండి వచ్చిన ఫిలింస్‌ల్లో కూడా అక్కడక్కడ బిట్స్‌ను యాడ్ చేయడం జరుగుతున్నది. రాష్ట్రంలో చూసినట్లయితే ఇప్పటివరకు అటువంటి వీడియో క్యాసెట్లను, ఫిలింలను చాలవరకు సీజ్ చేయడం జరిగింది. కేసులు పెట్టడం జరిగింది. 1996–97వ సంవత్సరంలో 66 కేసులు రిజిష్టర్ చేయడం జరిగింది. 50 మందిని అరెస్టు చేయడం జరిగింది. 1997–98వ సంవత్సరంలో 101 కేసులను రిజిష్టర్ చేసి 203 మందిని అరెస్టు చేయడం జరిగింది. అదే విధంగా క్యాసెట్స్ విషయంలో 1213 క్యాసెట్లను సీజ్ చేయడం జరిగింది. 30 ఫిలిం రీళ్లను సీజ్ చేయడం జరిగింది. అక్కడక్కడ బిట్స్‌ను యాడ్ చేసిన వీడియో క్యాసెట్స్, అలాగే ఇతర రాష్ట్రాల నుండి, ఇతర దేశాల నుండి వచ్చిన బ్లూఫిలింలను సీజ్ చేయడం జరిగింది. హైదరాబాదు నగరంలో కొన్ని థియేటర్లపై కేసులు నమోదు చేయడం జరిగింది. షాన్ థియేటర్, తారకరామ థియేటర్, లాంబా థియేటర్, సూర్యా థియేటర్, రామకృష్ణ 70 ఎమ్.ఎమ్. థియేటర్లను రెయిడ్ చేయడం జరిగింది. కంప్లెయింట్ వచ్చిన సందర్భాలలో కేసులు బుక్ చేయడం జరిగింది.

## కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు నిధులు

209–

*7042–శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట):– పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు, దానిని స్థాపించిన సమయంలో రూ. 4 కోట్లను, ఎన్.టి.ఆర్. హయంలో రూ. 7 కోట్లను విడుదల చేసిన విషయం వాస్తవ మేనా;

(ఆ) ప్రస్తుత ప్రభుత్వం, కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు నిధులను విడుదల చేయని విషయం, తత్ఫలితంగా అభివృద్ధి కార్యకలాపాలు నిలిచిపోయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఎప్పటిలోగా ఈ నిధులను విడుదల చేస్తారు;

(ఈ) లేనిచో, అందుకు గల కారణాలేవి ?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ బి. సత్యనారాయణ మూర్తి):- (అ) కుల్‌కుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థను, 1981, ఆగస్టులో ఏర్పాటు చేయడం జరిగింది. 1981-82లో రూ. 25 లక్షలు, 1982-83లో రూ. 30 లక్షలను మాత్రమే విడుదల చేయడం జరిగింది. 1986-87లో రు. 7.00 కోట్లు విడుదల చేసిన మాట వాస్తవమే.

(ఆ), (ఇ) లేదండి. ప్రస్తుత ప్రభుత్వం 1996-97లో 4 తడవులుగా రూ. 5.00 కోట్లు విడుదల చేసింది. 1997-98లో రూ. 3.00 కోట్లు విడుదల చేయడమయింది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- మేడమ్ స్పీకర్, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమా
10.30 ధానం చెబుతూ కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థను 1981లో ఏర్పాటు
ఉ. చేయడం జరిగిందని, మొట్టమొదటిసారిగా ఎన్.టి.ఆర్. హయంలో, 1986-87లో రూ. 7.00 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందని ఆయన ఒప్పుకున్నారు. తరువాత 'డి' ప్రశ్నకు తావులేదన్నారు. 1994 నుంచి 1997 వరకు ఈ సంస్థకు ఎన్ని నిధులను కేటాయించారో మంత్రిగారు చెబుతారా? అదే విధంగా మొత్తాన్ని ఏడు కోట్ల నుంచి 20 కోట్లకు పెంచి రిలీజ్ చేస్తారా? మూడు సంవత్సరాలకు కలిపి రూ. 5 కోట్లు యిచ్చారు. 97-98కు గాను రూ. 3 కోట్లు రిలీజ్ చేశామని చెప్పారు, కాని యిది సత్యదూరం, మూడు కోట్లు యివ్వలేదు. ఆ మూడు కోట్లను నందనవనం ప్రాజెక్టుకు యిచ్చారు. స్పెసిఫిక్‌గా ఆ మూడు కోట్ల రూపాయలను నందనవనం ప్రాజెక్టుకు యిచ్చారే తప్ప కులీ కుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు యివ్వలేదు. ఈ సంస్థకు రెండు సంవత్సరాల్లో కేవలం రూ. 5 కోట్లు యిచ్చారు. అందులో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రతి సంవత్సరం రూ. 50 లక్షలు చెల్లించడం జరుగుతోంది. కాంట్రాక్టర్స్‌కు రూ. 4 కోట్లు యివ్వవలసివుంది. కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ మూతపడే పరిస్థితి ఏర్పడింది. దానికి ప్రతి సంవత్సరం రెగ్యులర్‌గా రూ. 15 కోట్లు యివ్వాలి. ఇంతకు ముందు యిస్తున్న దానికంటే డబుల్ అమౌంట్ యిస్తేగాని కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండదు. 1986-87లో ఏడు కోట్లు యిచ్చామని చెబుతున్నారు, అదే విధంగా 1989 నుంచి 1994 వరకు ఎన్ని నిధులను కేటాయించారో ఆ వివరాలను హౌస్‌లో పెట్టండి.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్ గారు చెప్పిన విషయం వాస్తవం. 1996-97 మరియు 1997-98 సంవత్సరాలకుగాను రూ. 8

కోట్లు ఆల్‌రెడీ రిలీజ్ చేశాం. ఇంకా రెండు కోట్ల రూపాయల పనులు చేయవలసి వుంది. ఈ రెండు కాకుండా ఈ సంవత్సరం నందనవనం ప్రాజెక్టుకు రూ. 4.7 కోట్లను ప్రత్యేకించడం జరిగింది. అంతేగాకుండా కుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రొవిజన్ వుంది, గత సంవత్సరం రూ. 40 లక్షలు యిచ్చాం, ఒక కోటి రూపాయలను ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టాము. ఈ విషయం అమానుల్లాఖాన్ గారికి కూడా తెలుసు. మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం రూ. 40 లక్షలను కేటాయించారు. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలను కేటాయించడం జరిగింది. రెండు కోట్ల-రూపాయల విలువగల కాంట్రాక్టు బిల్లును పే చేయవలసి వుంది. గత సంవత్సరం దీని క్రింద అయిదు కోట్లు, ఈ సంవత్సరం మూడు కోట్లు యిచ్చాం. 1994–95లో 3 కోట్లు, 93–94లో అయిదు కోట్లు, ఒక్క 1986–87వ సంవత్సరంలో మాత్రమే రూ. 7 కోట్లను ఈ సంస్థకు యివ్వడం జరిగింది. మొత్తం మీద ఏ సంవత్సరం చూసినా యావరేజ్‌గా రూ. 4 కోట్లు యివ్వడం జరుగుతోంది. 82–83లో 30 లక్షలు, 83–84లో 75 లక్షలు, ఈ సంవత్సరం సుమారు రూ. 8 కోట్లు యిచ్చారు. అదే విధంగా నందనవనం ప్రాజెక్టుకు రూ. 4.7 కోట్లు యిచ్చాం, కులీకుతుబ్‌షా పట్టణాభివృద్ధి సంస్థకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయడానికి, అవసరమనుకుంటే ఈ సంస్థ అభివృద్ధికి అదనంగా నిధులను కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– సార్, ఎన్.టి.ఆర్. హయంలో రూ. 7 కోట్లను రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అయితే అప్పటికీ, యిప్పటికీ అన్ని విషయాలలో రేట్లు పెరిగాయి. కాబట్టి ఆ మొత్తాన్ని కనీసం 15 కోట్లకు పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? లేదా? ఓల్డ్ సిటీ అభివృద్ధి కావాలంటే రూ. 15 కోట్లు యివ్వాలి, యిస్తారా, లేదా ?

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:– ఇపుడు రెండు సంవత్సరాలకు కలిపి రూ. 8 కోట్లను రిలీజ్ చేశాం, యిది గాకుండా నందనవనం ప్రాజెక్టుకు రూ. 4.7 కోట్లు రిలీజ్ చేశాం, గవర్నమెంట్‌తో ఈ విషయాల గురించి, ఫైనాన్స్ గురించి మాట్లాడు తున్నాను. వర్క్సును బట్టి డబ్బు రిలీజ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## SECTORAL AND HUMAN DEVELOPMENT IN THE STATE

210-

*6884-Q.-Sarvasri A.J.V.B. Maheswara Rao (Allavaram), Smt. Yerneni Seetha Devi (Mudinepalli), Sarvasri Chintala Ramchandra Reddy (Vayalpadu), N. Jayaraju (Nagur), K. Chitti Naidu, G. Vijaya Rama Rao (Gajwel), and R. Chandrasekhar Reddy (Wanaparthy):- Will the Minister for Finance be pleased to state:

(a) whether it is a fact that Centre for Economic and Social Studies has undertaken a study into the Sectoral and Human Developments and reached a conclusion that Adilabad in Telangana region, Srikakulam, Vizianagaram and Prakasam districts in Andhra region and Kurnool and Anantapur districts in Rayalaseema regioin are under-developed, secto•ally and in Human development;

(b) whether the said study revealed that East Godavari, Krishna and Chittoor known for their Agricultural Prosperity, have slowed down in sectoral development; and

(c) whether Nizamabad and Kareemnagar maintained a fine balance between sectoral and Human Development?

Minister for Finance and Planning (Sri P. Ashok Gajapathi Raju):- (a) Yes, Sir, the Centre for Economic and Social Studies has undertaken a study on Socio Economic Development Status in Andhra Pradesh. This study has not calculated an aggregated Sectoral Index or an aggregated Human Development Index for each of the districts in Andhra Pradesh. As such no such conclusions can be drawn from the CESS study.

(b) Does not arise.

(c) Does not arise.

శ్రీమతి వై· సీతాదేవి:- Madam Speaker :- సెక్టోరల్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్స్ మీద రిసెర్చ్ చేయడం జరిగింది· యాక్చువల్‌గా ఫైనాన్స్ మినిష్టర్ గారు చెప్పిన దానికి, దీనికి కూడా ఏమంత పెద్ద యిన్ఫర్మేషన్ మాకు రాలేదు· Actually what is the Study and who has done the Study? It it true that according to the Regional Development Analysis and Human Development Analysis excluding the Capital City of Hyderabad between 1982-83 and 1992-93 only Adilabad district in Telangana is identified as the back-ward is both Human and Regional Development while in Coastal area three districts viz., Srikakulam, Vizianagaram and Prakasam districts are identified as backward in all respects. Similarly, in Rayalseema, Kurnool and Anantapur are stated to have been identified as backward. Is it also true all these are identified as having been below the powerty-line also? Which are the districts falling behind in Human Development? I would like to know all these aspects. Are you goint to have special plan to develop these districts?

P. Ashok Gajapathi Raju:- Madam Speaker, this study was done by one Sri Ghanshyam Mahanthy, an M.Phil. student. It was sponsored by Netherlands. He has taken some parameters viz., agriculture input, agriculture output, industrial input, industrial output, economic infrastructure, education health, nutrition habits, social gender, demography, standard of living, environment etc., As I had answered, here the study had not calculated an aggregated Sectoral Index or an aggregated Human Development Index for each of the districts in Andhra Pradesh. So, we are not able to draw any conclusion. In fact, the study is not even completed. As soon as it is completed, you will have a copy of it. We will also have a look into it. We are interested in progress of our back-ward areas and also neglected areas.

## బాల నేరస్థుల గృహాలు

41-

*4683-సర్వశ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం), ఎస్. వెంకటవీరయ్య, పి. రామయ్య, ఎం. ఎ. గఫూర్, డి. రాజగోపాల్, శ్రీమతి పి. భారతి, శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లో చెంచల్‌గూడా సమీపాన గల బాలనేరస్థుల పరిశీలనా గృహాన్ని, ఇందుకు సంబంధించిన సిఫారసులకు విరుద్ధంగా చెంచల్‌గూడా కారాగారం పరిసరాలలోనే కొనసాగించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణాలేవి;

(ఇ) చెంచల్‌గూడా సమీపాన గల బాల నేరస్థుల పరిశీలనా గృహంలోని నికృష్ట పరిస్థితులను గూర్చి, ఖైదీలను హింసించుటను గూర్చి ప్రభుత్వానికి విదితమేనా, అయినచో, ఆ విషయంలో తీసుకున్న చర్యలేవి ?

మహిళాభ్యుదయం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పి. అరుణ):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) వెంగళ్‌గూడా, జువైనెల్ అబ్జర్వేషన్ హోమ్‌లో అమానుష పరిస్థితులుగానీ, నివాసితులను చిత్రహింసలు పెట్టిన సంఘటన లేనేలేవు· ఇటీవల మహిళా శిశు సంక్షేమంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ సంఘం 11-4-1997 తేదీన సందర్శించి హోమ్ సంతృప్తికరంగా పనిచేస్తున్నట్లు భావించింది·

(ఈ) లేదండి·

ఉ· 10·40 శ్రీ కె·రాములు:- మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న క్లియర్‌గా వున్నప్పటికి గౌరవ మంత్రిగారు 'లేదండి' అని సమాధానమిచ్చారు· 'ఏ' విభాగానికి సమాధానంగా 'ఈ ప్రశ్నకు తావులేదు' అన్నారు· ఇది ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను· 10-3-97 నాడు గౌరవ మంత్రిగారే జువెన్నైల్ హోమ్‌ను సందర్శించి స్టేట్‌మెంట్ ఇచ్చారు· నిజంగా అది ఒక నరకం· వారి బ్రతుకులు హీనాతిహీనం అనే మాట చెప్పారు· 31-5-97న 'జువెన్నైల్ హోం అనబడే పిల్లల నరకంలో లేత రెక్కలకు రోగాల తిప్పలు' అని ఒక పత్రికా ప్రకటన వచ్చింది· 3-6-97నాడు 'బడికి పోతామంటే బడిత పూజ', అనీ, అదేవిధంగా 12-3-97 నాడు 'అధికారుల గారడీలలో జువెన్నైల్ గాండ్రులు'· అనీ, 7-6-97న 'జువెన్నైల్ సిబ్బంది నిర్లక్ష్యమే పిల్లల పరారీకి కారణం'· అని పత్రికలలో వార్తలు రావడం జరిగింది· కాని మంత్రిగారేమో ఏమీలేదని చెపుతున్నారు· అసలు జువెన్నైల్ హోంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారు, ఎంతమంది పరారయ్యారు, వారి సంస్కరణల గురించి ఏం చేశారు? అసలు జైళ్ల శాఖ నుంచి 1991లో జువెన్నైల్ హోమ్స్ విడిపోయిన తరువాత జైలు అధికారులను ఇంకా అక్కడ కొనసాగించడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను·

శ్రీ ఎం· గఫూర్:- మేడం స్పీకర్, మంత్రిగారు 11-4-97న అసెంబ్లీ కమిటీ పరిశీలించింది అని మాత్రం సమాధానం చెప్పారు· మేము ప్రశ్న అడిగితే అసెంబ్లీ కమిటీ పరిశీలించింది అని సమాధానం చెబితే ఎట్లా? ఏ రకంగా పత్రికలలో వార్తలు వచ్చాయో ఇంతకుముందు రాములుగారు డేట్-వైజ్‌గా చెప్పారు· అందులో మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ కూడా ఉన్నాయి· చాలా హారిబుల్ కండిషన్స్‌లో బాల నేరస్థులు వుండే పరిస్థితి వుంది· తెలిసో, తెలియకో తప్పు చేసిన పిల్లలను సంస్కరించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఏర్పాటుచేసిన జువెన్నైల్ హోమ్‌లో వారిని చిత్రహింసలు పెడుతూ, వారికి సరిగా భోజనం కూడా పెట్టకుండా, చదువుకోనివ్వకుండా అడ్డంకులు పెట్టే పరిస్థితి వుంటే మంత్రిగారు అలాంటిది ఏమీలేరు అని సమాధనమిచ్చి సభను తప్పుదోవ పట్టిస్తే ఎట్లా? బాలనేరస్థులను సంస్కరించానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారుచేయండి, ఆరకంగా మంచి జీవితాన్ని ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, గౌరవనీయులు రాములుగారు ఎప్పుడో వేసిన క్వశ్చన్ ఇప్పుడు వచ్చింది. అయితే 8–3–97న 11 మంది పిల్లలు తప్పించుకొన్నారని పత్రికలలో చూసిన వెంటనే నేను వెళ్ళి అబ్జర్వేషన్ హోంను పరిశీలించిన మీదట సుమారు రెండున్నర లక్షల రూపాయలతో మొత్తం రిపేర్ చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే రకంగా వారికి ఎడ్యుకేషన్ లేదు, స్కూల్ లేదు అని గౌరవసభ్యులు అన్నారు. అబ్జర్వేషన్ హోంలో సుమారు మూడు నెలలు వున్న తరువాత, వారి కేసులు రిఫర్ అయిన తరువాత కొంత మందిని బయటకు పంపించడం జరుగుతుంది. అయితే అబ్జర్వేషన్ హోంలో వుండి పోతున్నవాళ్ళకు విద్య నేర్పించడమే కాకుండా కార్పెంటరీగాని, డ్రెస్ మేకింగ్‌లోగాని – ఇలాంటి వాటిలో జువెన్నైల్ వెల్ఫేర్ బోర్డు ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతోంది. వీళ్ళు నెగ్లెక్టెడ్ పీపుల్ కాబట్టి వీళ్ళను బాగు చేయాలన్న ఉద్దేశంతో జువెన్నైల్ అబ్జర్వేషన్ హోమ్స్ ఉన్నాయి. రాష్ట్రంలో సమారు 17 జువెన్నైల్ అబ్జర్వేషన్ హోమ్స్ ఉన్నాయి. వీటిలో మెరుగైన సదుపాయాలు కల్పించాలన్న ఉద్దేశంతో 17 హోమ్స్‌లో నేను సుమారు 12 హోమ్స్‌ను చూడడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తల్లిదండ్రులు లేని పిల్లల్ని, నేరం చేసిన పిల్లల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్ది బయటకు వచ్చిన తరువాత వారు తమ కాళ్ళపై తాము నిలబడే విధంగా అబ్జర్వేషన్‌లో వున్నవారికి ట్రెయినింగ్ ఇప్పిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక బడికి పంపమంటే బడిత పూజ చేస్తున్నారని గౌరవ సభ్యులు అన్నారు. అబ్జర్వేషన్ హోమ్స్‌లోనే టీచర్స్ వుంటారు, సిబ్బంది వుంటారు, అక్కడ వుండే చదువుకొనే పరిస్థితులు ఉంటాయని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు అన్నీ మర్యాదగానే ఉన్నాయి, అన్నీ సంపూర్ణంగానే జరుగుతున్నాయనే పద్ధతిలో చెపుతున్నారు. అన్నీ మంచిగానే జరుగుతుంటే వారు ఎందుకు పారిపోతున్నారో చెప్పాలి. తిండి బాగా ఎక్కువైతే, అన్నీ బాగా జరుగుతుంటే అది భరించలేక పారిపోయారని అనుకుంటున్నారా మంత్రిగారు? అది కూడా చెప్పాలి. ఇక రెండవది బాల నేరస్థులలో చదువుకొన్నవారు ఎందరు? అసలు ఎంతమంది ఉన్నారు, వారిలో ఎవరెవరు ఏఏ తేదీలలో వచ్చారు, వారు ఇంతవరకూ ఏమేం చదివారు? వారి ఉత్తీర్ణతా పరిస్థితి ఎట్లా ఉంది – ఆ వివరాలు సభ ముందు పెట్టాలని కోరుతున్నాను. ఈ వివరాలు తెలిపితే పరిస్థితి తెలుస్తుంది.

శ్రీమతి పి. అరుణ:– అధ్యక్షా, జువెన్నైల్ హోంలో కెపాసిటీ 143 అయితే ప్రస్తుతం వున్నది 43 మంది. వాళ్ళంతా వివిధ రకాలుగా ట్రెయినింగ్ అవుతున్నారు. ఎవరెవరు ఎక్కడెక్కడ వున్నారనేది సపరేట్‌గా టేబుల్ మీద పెడతామని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

## మహారాష్ట్రలో తెలుగు మీడియం పాఠశాలలు

45—

*4260—సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):— పాఠశాల విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహారాష్ట్ర ప్రభుత్వంవారు తమ రాష్ట్రంలో తెలుగు మీడియం పాఠశాలలను అనుమతించడం లేదన్న విషయం తద్వారా తెలుగు మాట్లాడే కుటుంబాల వారిని ఇక్కట్లకు గురి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, తెలుగు మీడియం పాఠశాలలను ప్రారంభించటానికై మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. రామస్వామి:— అధ్యక్షా, ప్రతి రాష్ట్రంలోనూ అన్ని భాషలవారు నివసిస్తుంటారు. మన రాష్ట్రంలో అన్ని భాషల వారికి పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా మహారాష్ట్రలో తెలుగు విద్యార్థులు వున్నారు కాబట్టి అక్కడ తెలుగు మీడియం పాఠశాలలను ఏర్పాటుచేసేందుకు మన ప్రభుత్వం తరఫున ఏమైనా చర్య తీసుకున్నారా? 'ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు' అని మీరు సమాధానం చెపితే తెలుగువారు ఏ భాషలో నేర్చుకోవాలి. మహారాష్ట్రలో ఉన్నవారు మరాఠీలోనూ, కర్నాటకలో వున్నవారు కన్నడంలోనూ, మద్రాసులో వున్నవారు తమిళంలోనూ చదువు కోవలసి వస్తుంది. అందువల్ల ఆ రాష్ట్రాలలో వున్న మన తెలుగు విద్యార్థులు తమ మాతృభాషలో చదువుకొనేందుకు వీలుగా తెలుగు మీడియం పాఠశాలల్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:— అధ్యక్షా, మహారాష్ట్రలో తెలుగు మాట్లాడేవారు చాలా మంది ఉన్నారు. అయితే అక్కడ తెలుగు మీడియం పాఠశాలలు లేకపోవడం వల్ల తెలుగు విద్యార్థులకు ఇబ్బంది అవుతోంది కాబట్టి కనీసం సెకండ్ లాంగ్వేజ్‌గానైనా తెలుగును కన్సిడర్ చేయాలని మేము కోరడం జరుగుతోంది. అక్కడ తెలుగు మాట్లాడే వారి సంఖ్య ఎక్కువగా వుంది. ఎందుకంటే గతంలో నిజాం రాష్ట్రమైన హైదరాబాదు రాష్ట్రంలో వున్న కొన్ని జిల్లాలు మహారాష్ట్రలో కలపడం జరిగింది. అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారు. కనీసం తెలుగును సెకండ్ లాంగ్వేజ్‌గానైనా అక్కడి పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి రాష్ట్రప్రభుత్వం సంప్రదించిందా అంటే లేదు అంటున్నారు. అందువల్ల తెలుగు కనీసం సెకండ్ లాంగ్వేజ్‌గానైనా వుండేట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?.....

ఉ. 10.50 శ్రీ కె. రామకృష్ణ:- మహారాష్ట్రలో షోలాపూర్, నాగపూర్, బొంబె ఏరియాలలో తెలుగుమీడియం ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించాలి. అక్కడ తెలుగు మాట్లాడేవారు ఎక్కువ మంది ఉన్నారు. సరిహద్దు ప్రాంతం అయిన కర్నాటకలోకూడా - కోలారు, టుంకూరు, చిత్రదుర్గం జిల్లాలలో పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారున్నారు. ఇటీవల అక్కడి ప్రభుత్వాలు తెలుగును ఎంకరేజ్ చేయకుండా ముఖ్యంగా తెలుగు బోధనా ప్రాథమిక పాఠశాలలను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. కాని, మంత్రిగారి సమాధానంలో లేదు అంటున్నారు. కావాలంటే కనుక్కోండి? తెలుగు భాషను తగ్గించడానికి అదే పనిగా పాఠశాలలను తగ్గిస్తున్నారు. తెలుగు ప్రైమరీ స్కూల్స్ లేకుండా చేస్తున్నారు. కాబట్టి ఆ ప్రభుత్వాలతో సంప్రదించి ఏవైనా చర్యలు చేపట్టడానికి ముఖ్య మంత్రి స్థాయిలో లెటర్స్ వ్రాస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆంధ్రదేశం నుంచి మహారాష్ట్రకు బ్రతుకపోయిన వారు చాలా మంది వున్నారు. ఇప్పటికి కూడా కన్‌స్ట్రక్షన్ పనిలో ఎక్కువ భాగం తెలుగువారు వున్నారు. అలాగే, టెక్స్‌టైల్ మిల్సులో వున్నారు. ఎంత సంఖ్య వుంది అంటే ఒక ఉదాహరణ చెబుతాను - షోలాపూర్‌లో, వెంకప్ప మదూరు శాసనసభకు ఎన్నికయ్యారు. సేలం అనే ఆయన అసెంబ్లీ స్పీకరుగా కూడా ఎన్నికయ్యారు. అంత సంఖ్య వుంది తెలుగువారిది. అటువంటి చోట్ల తెలుగుకు ఒకటి అర అది కూడా మునిసిపాలిటీలలో తెలుగు పాఠశాలలు వున్నాయి తప్ప మిగతాచోట్ల తెలుగు పాఠశాలలు లేవు. అందుకని తెలుగు భాషకు ప్రాధాన్యత వుండాలి. అక్కడకు పోయినందుకు తెలుగు భాషను మర్చిపోయే పరిస్థితి, ప్రమాదం వున్నది. మన ప్రభుత్వం కొంత గ్రాంటు ఇచ్చి అయినా అక్కడ పాఠశాలలు పెట్టవలసిన అవసరం వున్నది. గుజరాత్, అహ్మదాబాదు, సూరత్ లాంటి చోట్ల వున్నది. తెలుగు భాషను కాపాడడానికి రెసిప్రోకల్ పద్ధతిలో అయినా సంప్రదించి యీ పాఠశాలలను పెట్టించడానికి ఏర్పాటు చేస్తారా? దయచేసి, యీ విషయంలో ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని సమాధానం చెప్పాలి. అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదించి మన భాషకు రక్షణ కల్పించే పద్ధతిలో అయినా ప్రయత్నించ డానికి పరిశీలిస్తారా ?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న ఉద్దేశ్యం ఒకటి వుంటే, గౌరవ మంత్రిగారు దీనిని సింపుల్‌గా తీసుకున్నారు. 'లేదండి' యీ ప్రశ్నకు. తావు లేదన్నారు. దీని ఉద్దేశ్యం ఏమిటంటే, మన ప్రక్క రాష్ట్రాలకు సంబంధించిన తమిళులకు మనం తమిళ యూనివర్సిటీని పెడుతున్నాము. అలాంటి శ్రద్ధను మనం తీసుకుంటున్నాం ఎందు కంటే, జాతీయ దృక్పథంతో, వారు కూడా మన దేశంలోని వారేనని గౌరవ ముఖ్యమంత్రి గారు వారికి యూనివర్సిటీని పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అటువంటప్పుడు తెలుగు విషయంలో కూడా ఇతర రాష్ట్రాలలో వున్న లేబర్, ఉద్యోగస్థులు, వ్యాపారస్థులు పోతే తెలుగు బోధనా సౌకర్యం కల్పించవలసిన బాధ్యత ఆ ప్రభుత్వాలకు వున్నది. ఈ క్వశ్చన్ వేసిన తరువాత యీ రాష్ట్ర ప్రభుత్వం ఆ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఒక అధికారిని పంపించారా. ? తెలుగు స్కూల్సు నడుస్తున్నాయా లేదా, ఆ వివరాలు తెలుసుకున్నారా లేదా

దీని గురించి ప్రభుత్వం తీసుకున్న చొరవ ఏమిటి? ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి? లేదు అంటే ఎట్లా? అక్కడ మహారాష్ట్రలో తెలుగు విద్యార్థులకు పాఠశాలలను నడిపించడానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందా? అధికారిని పంపించారా? ఆ అధికారిని పంపించితే ఆయన చెప్పిన రిపోర్టు ఏమిటి? చర్యలు ఏమిటి ?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, యిది చాలా మంచి ప్రశ్న. ప్రభుత్వం దీనిపై శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. తెలుగువారు వుండే మహారాష్ట్రయే కాదు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో తెలుగువారు వెళ్ళాక ఒక విధమైన నాగరికత పెంపొందించడం జరిగింది. ప్రధానంగా అక్కడ వుండే తెలుగు వారు యీ భాషను మర్చి పోకుండా, వారి పిల్లలు మర్చిపోకుండా చేయాలనే ఆసక్తి తెలుగువారిలో ఉన్నందువల్ల లక్షలాదిమంది తెలుగువారు నివశిస్తున్న ఇతర రాష్ట్రాలు, మహారాష్ట్ర, ఒరిస్సా, సరిహద్దు రాష్ట్రాల్లో యీ తెలుగు భాషను పాఠ్యాంశంగా చేర్చడానికి ప్రయత్నించాలి. అందుకు ప్రభుత్వం ఏ విధంగా కృషి చేస్తుంది? దాని మీద ఏమి చర్య తీసుకుంటుంది?

శ్రీ సి. కృష్ణయాదవ్:- జంటనగరాల్లో మరాఠీ స్కూల్సు ఉన్నాయి. మరాఠీ వారి సంస్థ చేపట్టిన స్కూల్సు జంటనగరాల్లో వున్నాయి. మన రాష్ట్రం నుంచి యీ బార్డర్ రాష్ట్రాల జిల్లాలకు వెళ్ళడం జరుగుతోంది. అక్కడికి వెళ్ళి వుండడం వాస్తవం. వారి పిల్లలు చదువుకోవడానికి శ్రద్ధ తీసుకోవాలి. మంత్రిగారు ఒక అధికారిని పంపించి అక్కడ వుండే ప్రభుత్వాన్ని సంప్రదించి ఆ పిల్లలు చదువుకోవడానికి తెలుగువారికి స్కూల్సు ఏర్పాటు చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? అక్కడ, వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి అయినా మహారాష్ట్రలో తెలుగువారికొరకు తెలుగు మీడియంలో పాఠశాలలను ప్రారంభించ డానికి ఏమి చర్యలు తీసుకుంటారు. మన రాష్ట్రంలో, జంట నగరాలలో వుండే, మరాఠీ స్కూల్సుకు ఎయిడ్ ఇస్తున్నాము. ఏడెడ్ స్కూల్సు ఉన్నాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- తప్పకుండా ఆ రాష్ట్రాలతో మాట్లాడి చెకప్ చేస్తాము.

## స్వల్పవ్యవధి ప్రశ్న

నెం. 7299-యు- సర్వశ్రీ కె. సుబ్బరాజు, వి. నారయ్య:- మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రజల సౌకర్యార్థం పప్పు ధాన్యాల టోకు వర్తకాన్ని విజయవాడ పాతనగరం నుండి నగర పొలిమేరలకు తరలించడానికి అవసరమైన అనుమతులను మంజూరు చేయడంలో దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, స్థానిక సంస్థల సిఫారసుల ప్రకారం టోకు వర్తకాన్ని తరలించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:-

(అ) హోల్‌సెల్ కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ గొల్లపూడి గ్రామంలోని 24-05 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి, పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టంలోని నిబంధనల క్రింద భూమి వినియోగ మార్పు, మినహాయింపు కొరకు దరఖాస్తు చేసుకున్నది. పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టంలోని 20(1) విభాగం క్రింద భూముల మినహాయింపు కోసం సొసైటీ చేసుకున్న విజ్ఞాపనను ప్రభుత్వం తిరస్కరించడం జరిగింది. పట్టణ భూమి (సి.ఆర్) చట్టంలోని 19(1)వ విభాగం క్రింద మినహాయింపు మంజూరుకోసం సొసైటీ మరల రివ్యూ దరఖాస్తును సమర్పించింది. ఇది రెవిన్యూ శాఖ పరిశీలనలో వున్నది. మార్కెటును తరలించేందుకు వీలు కల్పిస్తూ రెవిన్యూ శాఖ మినహాయింపు ఉత్తరువులను జారీచేసిన మీదట భూమి వినియోగాన్ని మార్పు చేసే ప్రతిపాదనను మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఖరారు చేస్తుంది.

శ్రీ కె. సుబ్బరాజు:- ఈ ప్రశ్న మునిసిపల్ శాఖ మరియు రెవిన్యూశాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం. దీనిలో దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతున్నది. వాస్తవమా అంటే 'లేదు'. అని చెప్పారు. నేను అక్కడ డిప్యూటీ మేయర్‌గా వున్న సందర్భంలో దీ. 6-8-85న దాదాపు దశాబ్దం క్రింద విజయవాడ నగరపాలక సంస్థ పాతబస్తీలో వున్న టోకు వర్తకాన్ని మార్చడానికి, ప్రజలకు సౌకర్యాన్ని కల్పించడానికి గొల్లపూడికి తరలించాలని కార్పొరేషన్ తీర్మానం చేసింది. తరువాత కార్పొరేషన్ చొరవ తీసుకుని అక్కడ వున్న స్థలాలను సేకరించేటటువంటి చర్యలు మొదలుపెట్టి అర్బన్ లాండు సీలింగు క్లియరెన్సు, ఛేంజ్ ఆఫ లాండు కోసం ప్రయత్నాలు అప్పటి నుంచి చేస్తున్నారు. అలాగే, లోకల్‌గా వున్న కార్పొరేషన్ దాదాపు 10 సంవత్సరాల నుంచి పరిష్కారం చేయలేదు. 29-6-95న మళ్ళీ కార్పొరేషన్ వారు దీనిని ఒక ప్రత్యేకమైన అంశంగా విజయవాడ మేయర్ భావించి తీర్మానం చేయవలసిన అవసరం వుందని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ క్లియరెన్సు ఇచ్చింది. ఛేంజ్ ఆఫ్ యుటిలైజేషన్ ఆఫ్ లాండుకు రెకమెండేషన్ చేయడం జరిగింది. కాని దిన్ని ఇటీవల కాలంలోనే తిరస్కరిస్తూ

11.00 ఉ. | వారికి ఆదేశాలు రావడం జరిగింది. ఇది ఏ మాత్రం కూడా సరైంది కాదు. సెక్షన్ 19 ప్రకారం వారు కోరితే, సెక్షన్ 20 ప్రకారం తిరస్కరించారు. సెక్షన్ 19 ప్రకారం పబ్లిక్ పర్పస్ కోసం వాడుతున్నారు. సొసైటీ ఆస్తి, అవసరమయితే మార్కెట్ సంస్థల తరఫున నడపడానికి నిర్ణయించారు. కాని దానిని ప్రయివేటు ఆస్తులుగా భావించి రిజెక్ట్ చేశారు. అది ఏ మాత్రం న్యాయమైనది కాదు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇవ్వడం అవసరం. నగర ప్రాముఖ్యత దృష్ట్యా లోకల్ బాడీస్ అన్నీ రికమెండ్ చేశాయి కనుక ప్రధాన సమస్యగా భావించాలి. ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ కూడా తీర్మానించింది. పోలీసు కమీషనరుగారు కూడా అక్కడ ఇరుకుగా వుందని, గొడవగా ఉందని, కేసులు పెడుతున్నారు. మంత్రి ఎన్. రఘురాంగారు వచ్చినప్పుడు వారికి కూడా చెప్పాము. వారు కూడా ఇది న్యాయం అయినదని, తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పారు. దీనిని ప్రధాన సమస్యగా భావించాలి. రెవ్యూ పిటిషన్ పెట్టారు కనుక రెవిన్యూ మినిష్టరు గారు, మునిసిపల్ మినిష్టరుగారు వెంటనే పరిష్కరించడానికి ఏదయినా చర్య తీసుకుంటారా?

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- సుబ్బరాజుగారు దశాబ్దాల నుంచి పెండింగ్ ఉందన్నారు. 1985లో వారు ల్యాండ్ కొన్నారు. 26-3-92న "విజిటియుడిఎ"కి దరఖాస్తు వచ్చింది. రిమార్క్సు వచ్చిన తరువాత, అర్బన్ ల్యాండ్ క్లియరెన్స్ సర్టిఫికేట్ కోసం 31-3-94న వి.జి.ని అడిగాము. విజయవాడ అర్బన్ ల్యాండ్ సీలింగ్ నుంచి సర్ప్లస్ ల్యాండ్ అని ఎస్.వో., యు.ఎల్.సి. చెప్పారు. యు.ఎల్.సి. క్లియరెన్సు కావాలని మేము పార్టీని అడిగాము. రెవిన్యూ డిపార్ట్మెంట్‌ని అడిగితే 8-11-96న, సెక్షన్ 20 ప్రకారం రిజెక్ట్ చేశారు. దాని తరువాత గౌరవ సభ్యులు చెప్పినట్లు సెక్షన్ 19(1) క్రింద మళ్ళీ అప్పీల్ చేశారు. అది రెవిన్యూ డిపార్ట్మెంట్‌లో పెండింగ్‌లో ఉంది. రెవిన్యూ అధికారులు ఆ సెక్షన్ అబ్జర్వ్ చేసిన తరువాత, క్లియరెన్స్ వచ్చిన తరువాత ల్యాండ్ ఇస్తాము. సుబ్బరాజుగారు ల్యాండ్ ఇచ్చినట్లు చెప్పారు. వాస్తవంగా ల్యాండ్ ఇవ్వలేదు. యు.ఎల్.సి. క్లియరెన్స్ వచ్చిన తరువాతనే ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు ప్రధానంగా మార్పు తేవాలి. విజయవాడ నడిబొడ్డు ప్రాంతంలో జన సాంద్రత వల్ల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. తీవ్రమైన పరిస్థితులు ఉన్నాయి. హోల్‌సెల్ పళ్ళ కమర్షియల్ కాంప్లెక్స్ సొసైటీ 24 ఎకరాల వ్యవసాయ భూమిని కొని, భూమి వినియోగ మార్పు, మినహాయింపు కోసం సిఫార్సు చేశారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వారు, అర్బన్ సీలింగ్ అధికారులు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు కూడా రికమెండ్ చేశారు. అటువంటప్పుడు మార్పు చెయ్యడానికి అభ్యంతరం ఏమిటి? వెంటనే మార్పు చెయ్యడానికి రెవిన్యూ మంత్రిగారు, మునిసిపల్ మంత్రిగారు కూడా ఆలోచించి, చెయ్యాలి. ఆ రకంగా చేస్తే అక్కడ జనసాంద్రతకు రాకపోకల సౌకర్యం ఉంటుంది. వారు మార్పును కోరారు. ఈ సమస్య పరిష్కరిస్తారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, వారు సర్ప్లస్ ల్యాండ్ గురించి ప్రస్తావించారు. సెక్షన్ 19(1) క్రింద అడుగుతున్నట్లు కోరారు. దాని ప్రకారం ఇండివిడ్యువల్స్‌కు అయితే అబ్జెక్షన్ ఉంటుంది. కేసు టోటల్‌గా చూస్తే కాని తెలియదు. గౌరవ మునిసిపల్ మంత్రిగారు, నేను కూర్చుని ఏదో ఒక రకంగా సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తాము. 19 ప్రకారంగా ఎగ్జెంప్షన్ ఇండివిడ్యువల్ కోసం అయితే సాధ్యం కాదు. ఆల్‌రెడీ సొసైటీ పేరుతో ఉండి ఉంటే, ఆలోచించవచ్చు. ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, పరిష్కారం చేస్తాము.

శ్రీ పి. నాగేశ్వర రావు:- విజయవాడ నగరంలో హోల్‌సెల్ పళ్ళ మార్కెట్‌ని ఛేంజ్ చేసే అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోందా? లేదా? భావిస్తే చెయ్యడం ప్రభుత్వ బాధ్యత కాదా? ట్రాఫిక్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయని అంటున్నారు. 10 సంవత్సరాలనుంచి అప్లికేషన్ ఉందంటున్నారు. బాధ్యత ఉందా లేదా? సొసైటీ అప్లయ్ చేసిందని స్పష్టంగా చెబుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నాయి. ప్రభుత్వాలు మారిపోతున్నాయి. ఈ ప్రభుత్వం అయినా త్వరలో ఆ మార్కెట్‌ని తరలించడానికి చర్యలు తీసుకుంటుందా? ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. ఏ రకమైన మెథడ్‌ను ఎడాప్ట్ చేస్తారు?
ఏర్పాటుచేసి,

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- జనవరి 1998న సెక్షన్ 19(1) ప్రకారం యు.ఎల్.సి. ఎగ్జెంప్షన్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు. రెవిన్యూ శాఖ మంత్రిగారు కూడా చెప్పారు. పరిశీలిస్తామన్నారు. మార్కెట్‌ను మార్చే అవసరం ఉంది. ఆలోచిస్తున్నాము. 8-11-96న లేటెస్ట్‌గా కార్పొరేషన్ తీర్మానం పాస్ చేశారు. చెయ్యవలసిన అవసరం ఉంది. యు.ఎల్.సి. క్లియరెన్స్ రావాలి. ఇద్దరు మంత్రులు కూర్చుని చేస్తామని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. ఒక సమావేశం ఏర్పాటుచేసి, క్లియరెన్స్ ఇవ్వవచ్చునా, లేదా, ఆల్టర్‌నేటివ్ ఏమిటి అనేది ఆలోచించి, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం చేస్తాము.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

## కరీంనగర్ జిల్లాలో పోలీసుల అన్‌రూలీ ప్రవర్తన గురించి

SRI N. CHANDRABABU NAIDU:- On 19-4-1998 some I. P. S. officers were transferred including S.P. Karimnagar. On learning about the transfer orders some police personnel of Karimnagar formed themselves into an unlawful assembly and caused damage to Government and public property. Their unruly behaviour resulted in injuries to RTC Personnel and members of public. RTC buses were damaged and some public and private properties were attacked including a hotel, shop, the houses of political leaders etc. and some other citizens. Presently RTC personnel are observing dharna and Collector and Senior Police officers from Hyderabad are at the scene to restore normalcy. Five cases in Cr. No. 112/98, 113/98, 119/98, 120/98 and 121/98 have been registered and more cases will be registered after obtaining conplaints from the affected parties. All accused personnel will be identified and stringent action will be initiated. All cases registered in this instance will be investigated by C.I.D. Director General of Police has been directed to conduct an enquiry to initiate disciplinary action including suspension of the police personnel. Judicial enquiry is being ordered into this incident.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్ విషయంలో ముఖ్యమంత్రిగారు వెంటనే రియాక్ట్ అయి, మేము అడగకముందే జ్యుడిషయల్ ఎంక్వయిరీ కూడా వేసినట్లు చెప్పారు.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

చెప్పనివ్వండి.. ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత జ్యుడిషియల్ ఎంక్వయిరీ అనో, సి.బి.సి.ఐ.డి. అనో, సి.బి.ఐ. అనో మేము అడగకముందె ప్రతిపక్షం రోల్, పాలకపక్షం రోల్ రెండూ ముఖ్యమంత్రి గారే నిర్వహిస్తున్నారని మనవి
11.10 ఉ. చేస్తున్నాను. తనంతటతానే జుడిషియల్ ఎంక్వయిరీ కావాలని కోరడం, ఎంత దిగజారిపోయిందో మీరే ఒకసారి బాగా గమనించాలని మనవి చేస్తున్నాను:

ఎందుకంటే ఈ రాష్ట్రాన్ని రక్షించే భటులే అన్‌లాఫుల్ కార్యక్రమాలు చేపడుతున్నారని దాని పైన ఈ రోజు జుడిషియల్ ఎంక్వయిరీ వేయడం జరిగిందని నేను అనుకుంటున్నాను. ఈ విధంగా జరగడం ఇదే మొదటిసారి అని నేను అనుకుంటున్నాను. నేను మీ ద్వారా మనవి చేసేది 15న అసెంబ్లీలో 4 సంఘటనల గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. హైదరాబాదు సిటీలో ఫరీద్‌ఖాన్‌ని సజీవ దహనం చేయడం జరిగింది.

ఛైర్ పర్సన్:—మీరు స్టేట్‌మెంట్ పైన మాత్రమే మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— మైకు లేదండి.

ఛైర్‌పర్సన్:— యు వెరిఫై ఇట్.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— మైకు ఉన్నదా, లేదా అని నేను మైకులో మాట్లాడి వెరిఫై చేయాలా?

ఛైర్‌పర్సన్:— మైకు లేదంటే వెరిఫై చేసుకోండి అంటున్నాను. సి.ఎం. గారు ఏ స్టేటమెంట్ ఇచ్చారో దాని పైననే మాట్లాడండి. జరిగిపోయిన ఇస్యూస్ తీసుకురాకండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— మూడు నెలల క్రితం సి.సి.ఎస్. కానిస్టేబుల్ రషీద్‌ఖాన్ అనే అతని ఇంటికి వెళ్లి అతని భార్య ఖాజా బేగంను మానభంగం చేశాడు. (మరలా మైక్ కట్ చేయబడినది).

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:— సబ్జెక్టు మీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— అన్నిటికి సంబంధం ఉంది. మమ్ములను ఏదీ మాట్లాడవద్దు అంటే ఎలా? ముఖ్యమంత్రి చేసింది బాగుందని భజన చేసుకుంటూ కూర్చోవాలా?

ఛైరపర్సన్:— స్టేట్‌మెంట్ పైన మాట్లాడమని చెబుతున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— ఈరోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయని ముఖ్యమంత్రి గారే ఒప్పుకోవడం జరిగింది. శాసనసభలో కూడా వారు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. 17-4-98న మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ఫరీద్ ఖాన్ పైన పెట్రోలు పోసి చంపిన తరువాత మూడు నెలల నుంచి సి.సి.ఎస్. కానిస్టేబుల్ రషీద్‌ఖాన్ ఇంటికి పోతున్నాడు. అక్కడ ఖాజాబేగంను మానభంగం చేశారు. పై అధికారులైన కమీషనర్‌గారిపైన, డిప్యూటీ కమీషనర్ గారి పైన యాక్షన్ తీసుకోవాలని

- కోరడం జరిగింది. అక్కడ యాక్షన్ తీసుకోలేదు. హౌసెనెటి మాజీ నక్సలైట్,

(అంతరాయం)

ఛైర్‌పర్సన్:- ఇష్యూ మీద మాట్లాడండి. పాత ఇష్యూస్ పైన ఎందుకు మాట్లాడతారు? అవెందుకు రైజ్ చేస్తారు ?

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- మీరిలా మైక్ తీసివేస్తే ఎలా ? ఈ ఇష్యూకు కారకులైన ఎ.ఎస్.పి. మీద యాక్షన్ తీసుకోవాలి. తీసుకోలేదు. మీ ద్వారా మనవి చేసేది కరీంనగర్ జిల్లాలో విలేఖరిపైన జరిగిన దౌర్జన్యం........

(అంతరాయం)

చెప్పేది వినండి. ఎవరైతే కానిస్టేబుల్ ఉన్నారో వారి మీద యాక్షన్ తీసుకోవడం కాక ముఖ్యమంత్రిగారు ఉమేష్‌చంద్ర, ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేస్తామని 16న హౌస్‌లో చెప్పడం జరిగింది. 16న ముఖ్యమంత్రిగారు 1.30 నుంచి 1.45 గంటల వరకు మాట్లాడిన తరువాత మేము ఎటువంటి క్లారిఫికేషన్ అడగకుండా మీరు హౌస్ ఎడ్జర్న్ చేసి వెళ్ళి పోవడం జరిగింది.

ఛైర్‌పర్సన్:- మీరు ఈ రకంగా పాత ఇష్యూస్ తీసుకురాకండి. ఈ పర్టిక్యులర్ ఇష్యూపైన మీకు మాట్లాడాలని లేదు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- అదే చెబుతున్నాను. 16న క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తే ఈరోజు కరీంనగర్‌లో ఇటువంటి సంఘటన జరగకపోతుండేది. ఈ రోజు ఇటువంటి సంఘటన జరగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారే బాధ్యులు. ఎందుకంటే అక్కడ ఎస్.పి. ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుందన్నారు. అక్కడ ఎస్.పి. కాకుండా కర్నూల్‌లో సంతోష్ మెహ్రాను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. సురేందర్ బాబు రెండు నెలలు కర్నూలులో పని చేయలేదు. అక్కడ నుండి అతనిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎవరైతే ఆఫీసర్స్ నీతి నిజాయితీతో ఈ రాష్ట్ర ప్రజల గురించి పాటు పడుతున్నారో, ఎవరైతే ఎస్.పి.లు, కలక్టర్లు, అధికారులు ముఖ్యమంత్రి చెప్పుచేతులలో లేరో వారిని వెంటనే అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఎవరైతే ఎలక్షన్స్‌లో వీరిని రిగ్గింగ్ చేయకుండా ఆపగలిగారో, ఎవరైతే తెలుగుదేశానికి వ్యతిరేకంగా.........

ఛైర్‌పర్సన్:- వాటీజ్ దిస్. స్టేట్‌మెంట్ మీద మాట్లాడకుండా ఇదేమిటి? ఇది డిబేట్ కాదు. రాజేశ్వర రావు గారు మీరు మాట్లాడండి. జనార్ధన రెడ్డి గారు ఐ యామ్ వెరీ సారీ. నేను మిమ్మల్ని ఎలౌ చేయడం లేదు. ఇష్టం వచ్చినట్లుగా సభలో మాట్లాడితే ఎలా? బాధ్యత కలిగిన ఫ్లోర్ లీడర్ అయి వుండి ఇలా అయితే ఎలా? పర్టిక్యులర్ ఇష్యూ పైన మాట్లాడండి. యు విల్ గెట్ మైక్. సి.ఎం. గారి స్టేట్‌మెంట్ పైన మాట్లాడండి.

(అంతరాయం)

డాక్టర్ డి. శివరామ్ (కందుకూరు):– చెప్పదలచుకున్నదేదో ఈ స్టేట్‌మెంట్ పైన చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– నేను మంచిగా చెప్పకపోతే నా తరువాత నీవు మాట్లాడి నప్పుడు మాట్లాడు. ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ. ఈ రోజు రాష్ట్రంలో పోలీసులు తిరుగుబాటు చేయడం జరుగుతోంది. ఇది బాగా ఆలోచించవలసిన విషయం అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కర్నూలు జిల్లాలో విధ్వంసాలు జరిగాయంటే, అన్‌లాఫుల్ థింగ్స్ జరిగాయంటే వెంటనే వెళుతున్నారు. హైదరాబాదులో పెట్రోలు పోసి కాల్చి చంపినా వెళ్ళలేదు.

ఛైర్‌పర్సన్:– సి.ఎం. గారిచ్చిన స్టేట్‌మెంట్ పైన మాట్లాడరా? బాధ్యత కలిగిన ఫ్లోర్ లీడర్ అయి ఉండి పర్టిక్యులర్ ఇష్యూ పైన మాట్లాడకుండా డిస్కస్ చేసిన ఇష్యూస్ పైన ఎందుకు మాట్లాడుతున్నారు? ఇటీజ్ నాట్ అడ్వయిజబుల్?

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– దాని పైననే మాట్లాడుతున్నాను. కరీంనగర్ జిల్లాలో ఈ రోజు బంద్ కాల్ ఇచ్చారు. కరీంనగర్‌లో జరిగిన అన్‌లాఫుల్ సంఘటన గురించి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అక్కడ కొంతమంది ఐ.పి.ఎస్. ఆఫీసర్స్‌తోబాటు ఉమేష్ చంద్ర గారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అక్కడ ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేయడమే కాకుండా కొద్దిమంది సీనియర్ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసినందుకు క్రింది లెవల్ అధికారులు కాని, పై అధికారులు కాని, కానిస్టేబుల్స్ కాని డిమోరలైజ్ అవుతున్నారు. తిరగబడడం జరుగుతోంది.

(అంతరాయం)

వినండి. మాకు ఇప్పుడే ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. జామి ఉస్మానియా రైల్వే స్టేషన్ దగ్గర పెట్రోలు పోసి నక్సలైట్లు తగులబెట్టడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. కరీంనగర్ జిల్లాలో.........

ఛైర్‌పర్సన్:– హోం డిమాండ్స్‌లో మాట్లాడండి. ప్రస్తుతం స్టేట్‌మెంట్ మీద మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– హోం డిమాండ్స్ ఎప్పుడు వస్తుంది? అసలు డిమాండ్స్ రావడం లేదు. కరీంనగర్ జిల్లాలో నిన్న జరిగిన సంఘటనలో – ఇంత సీరియస్‌గా ఎందుకు తీసుకున్నారంటే తెలుగుదేశం నాయకుల ఇంటి మీద అటాక్ చేయడం, తెలుగుదేశం వారి ఇంటి మీద పడి కార్లు ధ్వంసం చేయడం, వారి కార్యకర్తలపైన జరిగి న సంఘటన కాబట్టి ముఖ్యమంత్రిగారు వెంటనే అక్కడకు వెళ్ళి చూశారు. ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఎక్కడ ఇటువంటి సంఘటన జరిగినా వెళ్ళి చూసి ఉంటే

బాగుండెది. హైదరాబాదులో ఫరీద్‌ఖాన్‌ను కాల్చినప్పుడు అక్కడకు వెళ్ళలెదు. ఏదయితే అక్కడ ఈ సంఘటన జరిగిందో......

ఛైర్‌పర్సన్:– ఐ కాలి రాజేశ్వర రావు గారు. ఐ యామ్ సారీ. నేను మీకు అవకాశం ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– ఒక్క నిముషం ఇవ్వండి.

11.20 ఉ. అనలాఫుల్ యాక్ట్సును పోలీసు పర్సనల్ చేస్తున్నారని చెప్పారు. ఇక్కడ 112/98, 113/98, 119/98, 120/98 అదే విధంగా 121/98 అని క్రైమ్ కేసులను ఇచ్చారు. అసలు ఈ కేసులను ఎవరు బుక్ చేశారు? మీ ద్వారా మనవి చేసేదేయంటె, ఈ పనులను పోలీసులు చెశారా? లెక వేరె ఎవర్చైనా చెశారా? మంత్రి రామకిషన రావుగారు ముఖ్యమంత్రి మరియు హోం మినిష్టర్ గారితో మాట్లాడుతూ, ఈ పనిని ఎటివిపి మరియు బిజెపి వాళ్ళు చెసినట్లు తనకు ఎస్. పి. ఉమేష్‌చంద్ర చెప్పినట్లు, ఆయన వారికి ఫోనలో చెప్పినట్లు, 'ఈనాడు' పేపర్లో వచ్చింది. ఎవర్చైనా ప్రజల ఆస్తులను ధ్వంసం చెయడం మంచి పద్ధతి కాదు. ఎందుకు ఈ విధంగా జరిగింది? సిన్సియర్ ఆఫీసర్లను ట్రాన్సఫర్ చెయకుండా వున్నట్లయితే ఈరోజు శాంతిభద్రతలకు భంగం కలిగివుండెది కాదు. మీరు చెప్పినట్లు చేయాలంటె, మీరు ఏది చెబితె ఆ పనిని పోలీసులు చెయాలనడం మంచి పద్ధతి కాదు. మేము 15వ తారీఖున వాయిదా తీర్మానం యిచ్చిన తరువాత, ముఖ్యమంత్రి గారు రిప్లై యిచ్చిన తర్వాత క్లారిఫికెషన్స్ అడగడానికి అవకాశం యిచ్చి వుంటె, ఈ సంఘటనలు జరిగివుండెవి కావు.

(అంతరాయం)

మీరు ఎన్నిసార్లు మైకు బంద్ చెస్తారు మేడమ్, రెండు నిముషాలు యివ్వండి. పూర్తి చేస్తాను.

ఛైర్‌పర్సన్:– మీరు సబ్జెక్టు గురించి మాట్లాడడం లేదు, ఎపుడో జరిగిన విషయాల గురించి మాట్లాడితే ఎలా, రాజేశ్వరరావుగారూ మీరు మాట్లాడండి.

శ్రీ పి. రామస్వామి:– ఈ విధంగా చెప్పిందె చెప్పుకుంటూ, సబ్జెక్టు గురించి మాట్లాడకుండా, మాకు అవకాశం ఇవ్వకుండా సభా సమయాన్ని వారు వృధా చెస్తున్నారు, యిది ఏమి పద్ధతండి ?

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– రెండు నిముషాలు మైకు ఇవ్వండి, కన్‌క్లూడ్ చెస్తాను, మీరు ఆరోజు రిప్లై యిచ్చిన తరువాత క్లారిఫికెషన అడగడానికి మాకు అవకాశం ఇవ్వలెదు. ఆ తర్వాత రోజుంటె 16వ తారీఖున మమ్ములను హౌస నుండి సస్పెండ్ చెసి బయటకు పంపించారు.

(అంతరాయం)

ఎందుకు మేడమ్, మళ్లీ మైకును బంద్ చేశారు?

ఛైర్‌పర్సన్:– సి.ఎం. గారు యిచ్చిన స్టేట్‌మెంట్ మీద మీరు యిప్పుడు క్లారిఫికేషన్స్ అడగండి. మీకు యిష్టమొచ్చిన సబ్జెక్టుమీద మాట్లాడితే ఎలా?

శ్రీ పి. జనార్ధన రెడ్డి:– లేకపోతే సి.ఎం. గారు చేస్తున్నటువంటి పనులను చూస్తూ భజన చెయమంటారా? సబ్జెక్టే మాట్లాడుతున్నాను, మైకు ఇవ్వండి. మీ ద్వారా మనవి చేసేదేమంటే, దీనికంతటికి కారణం ముఖ్యమంత్రిగారే, పోలీసు అడ్మినిస్ట్రేషన్ పైన ఆయనకు పట్టు లేదు. తన ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నందున పోలీసు వర్గం నిరసన వ్యక్తం చేస్తోంది. దీనిని బాగా అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారు రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలించడంలో విఫలం అయ్యారు. కాబట్టి యిప్పటికైనా ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– మేడమ్, ఈ శాసనసభలో ఎన్ని రాజకియపార్టీలు ఉన్నప్పటికి, ఎన్నో అభిప్రాయాలున్నప్పటికి, మౌళికంగా ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజా సేవ చెయడానికి బాధ్యత గల ప్రజాప్రతినిధులుగా మన పాత్ర నిర్వహించడానికి, ఈ సేవా కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది, సివిల్ అధికారులు, పోలీసు అధికారులు మనకు సహకరిస్తేనే మనం ప్రజలకు జవాబుదారిగా వుండగలం. కర్తవ్య నిర్వహణలో ఎవ్వరూ కూడా తప్పులు చెయడానికి వీలులేదు. ప్రభుత్వ సిబ్బందిలో, ప్రత్యేకంగా శాంతిభద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత గల పోలీసులే ఈ విధంగా ఘోరాతిఘోరంగా, పూర్తిగా ప్రజా వ్యతిరేకమయిన పద్ధతుల్లో వ్యవహరించడం చాలా దురదృష్టకరం. దీన్ని అందరం ముక్త కంఠంతో, పార్టీ భేదాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీతో సహా, ఈవేళ గురిపెట్టబడినటువంటి తెలుగుదేశం పార్టీ వరకు ఈ సంఘటనను ఖండించాలి. ఆ విధంగా చేసినట్లయితే మనకున్నటువంటి సాలిడారిటి రుజువవుతుంది. సామరస్యంగా అందరం కలిసి వుండవలసిన సమయంలో ఈ విధంగా ఎవరికి వాళ్ళు విడివిడిగా మాట్లాడడం సమంజసం కాదని నేను మనవి చేస్తున్నాను.

కరింనగర్ ఎస్.పి. ట్రాన్స్‌ఫర్ విషయం గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ విషయాన్ని ఆమోదించని వాళ్ళు ప్రభుత్వానికి చెప్పవచ్చు, ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయవచ్చు. ఆ విషయాన్ని చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది. అంతేగాని చట్టాన్ని అమలుపరచవలసిన పోలీసులు ఏకంగా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, తమకు యిష్టం వచ్చినట్లు వ్యవహరించడాన్ని తప్పకుండా ఖండించాలి. ఈ పనిని కాంగ్రెస్ వాళ్ళు చేశారని, లేకపోతే ఎబివిపి / బిజెపి వాళ్ళు చేశారని తప్పుడు నినాదాలు యిచ్చారని అనుకుంటున్నాను. మీరు చెప్పారని అనడం లేదు. తాము చేస్తున్నటువంటి నిచాతినిచమైన పనులను కప్పిపుచ్చుకోవడానికి రాజకియ రంగు పులుముకొని, ఒకపోట ఎబివిపి వాళ్ళు చేశారని, మరొకపోట బిజెపి వాళ్ళు చేశారని ప్రచారం చేస్తున్నారు. వందల మంది పోలీసులు ఈ సంఘటనలో పాల్గొన్నారు.

ఇదే యుసిపి మీద వారు (కాంగ్రెస్ వారిని వుద్దేశించి) కోర్టులో కేసు వేశారు.
(ఇంటిరప్షన్స్)

దయచేసి వినండి. ఎందుకు చెబుతున్నానంటే ఒకరు చేస్తే ఒక సూత్రం, వేరొకరు చేస్తే మరొక సూత్రం వుండకూడదు. అందరికి ఒకే సూత్రం వుండాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మేము పేరుపెట్టి కావాలని కోరడం లేదు. ఆ రోజు జరిగిన సంఘటన విషయంలో చెప్పాము..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ప్రజల మీద దాడి, ప్రజల ఆస్తుల నష్టం జరిగింది. ఇది ఖండించదగిన ఘటన, బలపరచదగింది కాదు అనే విషయం తాము గుర్తించవలసిన అవసరం వుంది. చివరిగా ఒక మాట. బిజెపి కార్యకర్తలో, మరొక కార్యకర్తలో, లేక యువజన కార్యకర్తలో ఎవరయినా కావచ్చు. జ్యుడిషియల్ ఎంక్వయిరి వేస్తున్నారు కనుక ఎవరయినది బయటపడి వారు శిక్షించబడతారు. పోలీసులే కావచ్చు, లేదా యితరులు కూడా వుండవచ్చు. మొత్తం బయటకు తియడానికి ప్రయత్నం చేద్దాము ఎవరి కార్యకర్తలయినా, ఎవరయినాసరే నిర్భీతిగా బయటకు రావలసిందే. ఎవరయినా సరే చేయదగింది కాదు. ఇంతవరకు తీసుకున్న చర్యలు బాగానే వున్నాయి. అదే సందర్భంలో జ్యుడిషియల్ ఎంక్వయిరి సిట్టింగ్ హైకోర్టుజడ్జితో చేయించండి. ఈ విషయం గుర్తు చేయదలచుకున్నాను. తక్కువ కాలంలో ఎంక్వయిరి పూర్తి చేసి శిక్షించేవిధంగా వుండాలి. అప్పుడు వారి మీదకు ఏమీ రాదు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ప్రభుత్వానికి కానివ్వండి, శాసనసభకు కానివ్వండి ప్రజలే సుప్రీం పవర్. ప్రజల మీదకు దాడి చేయడానికి మనం యిక్కడ కూర్చోలేదు. ప్రజలకు కావలసిన సౌకర్యాలను కల్పించడానికి కూర్చున్నాము. ప్రజలు పన్నులు కట్టి, ఆ డబ్బుతో మనకు వేతనాలు యిచ్చి, ఉద్యోగులకు వేతనాలు యిచ్చి పంపితే అందరం కలిసి వారిపై దౌర్జన్యం చేయడం అనేది కంచే చేను మేసిన విధానం, తప్ప మరొకటి కాదు. అందుకని తక్షణమే, ఈ సంఘటనకు ఎవరు బాధ్యులో వారిని సస్పెండ్ చేయండి. వాందరిప్పైన జ్యుడిషియల్ ఎంక్వయిరి వేసి, ఆ ఎంక్వయిరి పూర్తి అయిన తరువాత డిస్మిస్ చేస్తారో, శిక్షిస్తారో, జైళ్ళలో వేస్తారో న్యాయం ప్రకారం చేయవలసిన అవసరం వుందని సీరియస్‌గా మాపార్టీ తరపున భావిస్తున్నాను. వాస్తవంగా కొన్ని ఘటనలు చూస్తున్నాము, ఇద్దరు యస్.ఐలు 11 కార్లు దొంగతనంగా అమ్ముకున్నారు. అటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. పోలీసులలో అసాంఘిక శక్తులు చొరబడ్డాయో, లేక ఎందుకు జరుగుతున్నాయో తెలియదు గాని వాటిని ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది. వరంగల్‌లో గతంలో ఇటువంటి ఘటన జరిగింది. పోలీసులకున్న బాధలను నివారించే విషయం కూడా ప్రభుత్వం విచారించవలసిన అవసరం వుంది. పోలీసుల బాధలు, యిబ్బందులు కూడా విచారించి వారికి న్యాయం చేయండి. ఎవరూ ఆక్షేపించే సమస్య లేదు. ఇల్లు కాలితే బొగ్గులు ఏరుకునే చందంగా యిలాంటి సంఘటనలు జరుగుతూ వుంటే వూరుకుంటే పరిణామాలు యింకోవిధంగా వుంటాయి..

నామీదనో, యింకొకరి మీదనో దాడిచేసే పరిమాణాలు ఏర్పడతాయి. ఈ సంఘటనను ఖండిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లా ఎస్.పిని, జగిత్యాల ఏ.యస్.పి.ని బదిలీ చేసిన సందర్భంగా కొంతమంది పోలీసులు ఈ రకంగా స్వైరవిహారం చేయడం, బీభత్సం సృష్టించడం, విధ్వంసక చర్యలకు పాల్పడడం ఖండించదగిన అంశం. నిజంగా పోలీసులకు యస్.పి. పట్ల, ఎ.యస్.పి పట్ల ప్రేమ, అభిమానం వుంటే బదిలీ చేసినందుకు అసోసియేషన్స్ ద్వారా, యూనియన్స్ ద్వారా నిరసన తెలపవచ్చు. దాన్ని కాదనడానికి వీలు లేదు. వారు విధ్వంసక చర్యలకు ఎందుకు పాల్పడ్డారు? అందులో ఎవరి హస్తం వుంది? ఎందుకు చేయవలసి వచ్చింది? పోలీసులు ఎందుకు ఆ రకంగా చేశారనేది చర్చించవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పోలీసులు కొంతమంది పోలీసు వ్యవస్థకే తలవంపులుగా తయారై మానభంగాలు, దొంగతనాలు, లూటీలు, దౌర్జన్యాలు చేస్తున్నారు. ఇటువంటి అకృత్యాలకు పాల్పడేవారిపైన ప్రజా ప్రతినిధులు, ప్రజలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం, ముఖ్యమంత్రి వారిపై చర్య తీసుకోవడం జరుగుతోంది. అయితే పోలీసు వ్యవస్థనే పూర్తిగా స్వంతంగా తమ యిష్టానుసారం నడిపించుకుంటాము అనే పద్ధతిలో పోలీసులు వ్యవహరించడం మంచి పద్ధతి కాదు. ప్రజలను రక్షించడానికి పోలీసు వ్యవస్థను మనం పెట్టుకుంటే రక్షకులే భక్షకులైతే, కంచె చేను మేస్తే ఎవరు రక్షించాలి? సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడిది? వీరు చివరకు ఆసుపత్రులను కూడా వదలలేదు. రోగుల మీద కూడా లాఠీఛార్జి చేశారు. సామాన్యంగా కర్ఫ్యూ విధించె సందర్భంలో కూడా మెడికల్ షాప్స్ తెరిచేవుంటాయి. కాని వీరు మెడికల్ షాప్స్‌నుకూడా
11.40 ఉ. బంద్ పెట్టించారు. చివరికి వారి యొక్క వాహనాల్ని కూడ ధ్వంసం చేశారు. ఇంతకంటె సిగ్గుచేటు ఏముంటుంది! ఎంత మూర్ఖత్వం వాళ్ళది. ఈ విధమైన రాక్షస కృత్యాలకు పాల్పడటానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు. జిల్లాపరిషత్ ఛైర్మన్ ఇంటిపై డిజిల్ పోసి కాల్చడం ఎంతవరకు సమంజసం? అదేవిధంగా డి.సి.సి.బి. ప్రెసిడెంట్ అయిన వెంకటేశ్వర్లు ఇంటి పైన కూడా దాడిచేసి, వాళ్ల వస్తువులన్నింటిని చిందరవందర చేసి, బీభత్సం చేశారు. చివరికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై కూడ దాడి చేసి అక్కడ ఉన్న ఫోన్‌ను పగులగొట్టి, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. సినిమాహాలులో సినిమా చూస్తున్న ప్రజలపైన, అదే విధంగా ఒక శుభకార్యానికి గాను ఫంక్షన్ హాల్‌కు వెళ్ళిన మహిళలపైన, పసికందులపైన దాడులు చేశారు. ఎందుకు ఆ విధంగా చేశారు.? గతంలో ఈ ఎస్.పి. కడపలో ఉన్నప్పుడు, అక్కడ నుండి బదిలీ అయితే ఇదే విధంగా పోలీసులు కడపలో స్వైరవిహారం చేశారు. ఎందుకు పోలీసులు ఈ విధంగా దిగజారిపోతున్నారు? ఆ ఎస్.పి వ్యక్తిగతంగా మంచిగా ఉంటే ఉండవచ్చు. అయితే ఆయన ఎప్పుడు ట్రాన్స్‌ఫర్ అయినా ఈ విధంగా విధ్వంసాలు జరుగుతున్నాయి. ఎందుకు ఈ విధంగా జరుగుతుందో మనమందరం ఈనాడు బాగా లోతుగా చర్చించాలి. ఉమేష్‌చంద్రలాంటి మంచి ఐ.పి.ఎస్. ఆఫీసర్లు పోలీసు వ్యవస్థలో ఎంతో మంది ఉన్నారు. నక్సలైట్లు సిన్సియర్ ఐ.పి.ఎస్.

ఆఫీసర్ అయిన వ్యాస్‌ను చంపారు. ఆవిధంగా ప్రాణాలు త్యాగం చేసిన వాళ్ళు ఉన్నారు. ఏదైన సమస్య వస్తే ప్రభుత్వాన్నికోరాలి. ముఖ్యమంత్రిని కోరాలి. పోలీసులు కోరడం ఏమిటి? ఇది చాల అన్యాయం. జిల్లా మంత్రి రాంకిషన్‌రావుగారు ఈ విధ్వంసం గురించి ముఖ్యమంత్రిగారికి, హోమ్ మినిస్టర్‌కు చెప్పగా, ముఖ్యమంత్రి ఆ ఎస్.పి.ని అడిగితే, అసలు దీనికంతటికి కారణం బి.జె.పి., ఎ.బి.వి.పి. వాళ్ళే చేశారని అయన మా మీద నింద మోపాడు. ఈ విధంగా బి.జె.పి. విధ్వంసకాండ జరుపుతుందా? ఎప్పుడూ జరపదు.

(సభలో నవ్వులు)

మేము శాంతియుతంగా పోరాటం చేస్తాం. అసలు నిరంతరంగా శాంతియుతంగా పోరాటం చేస్తాం. పెద్దలు కూడ చెప్పారు. గతంలో కాకతీయ ఎక్స్‌ప్రెస్ బోగీని కాల్చినపుడు మా ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలే బోగీ నుండి కాలిన శవాల్ని బయటకు తీసి, మృతుల కుటుంబాలకు అందచేయడం జరిగింది. అయితే ఇదే సభలో అప్పటి చీఫ్ మినిష్టర్ స్వర్గీయ చెన్నారెడ్డిగారు – ఇందులో ఆర్.ఎస్.ఎస్. పాత్ర ఉండవచ్చు అన్నారు. దేశంలో ఏ మూల ఏ విధ్వంసం జరిగినా, ఏ అరాచకం జరిగినా, దానికి ఆర్.ఎస్.ఎస్., బి.జె.పి., ఎ.బి.వి.పి.లకు అంటగట్టడం మంచిది కాదు. దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. నిన్నటి కరీంనగర్ సంఘటనలో ఎస్.పి.ని వెంటనే సస్పెండ్ చేయాలి. అతని చేతకాని దద్దమ్మతనానికి బి.జె.పి. మీద నింద మోపడం ఆయనకు ఎంత ధైర్యం? అతను మంచి వ్యక్తి కావచ్చు. కాని అతన్ని వెంటనే డిస్‌మిస్ చేయండి. గతంలో అతన్ని కడప నుండి ట్రాన్స్‌ఫర్ చేసినపుడు కూడ ఆయన అక్కడ పోలీసుల్ని ఇదే విధంగా రెచ్చగొట్టి సివిలియన్‌లమీద దాడి చెయించడం జరిగింది. ప్రజల్ని రక్షించవలసిన బాధ్యతల్ని విస్మరించి ఈ విధంగా ప్రజల్నే శిక్షించడానికి ప్రయత్నం చేస్తున్న ఆ ఎస్.పి. వెంటనే సర్వీసు నుండి డిస్‌మిస్ చేయాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుల కోరిక మేరకు జ్యుడిషియల్ ఎంక్వయిరీ అన్నారు. నిజంగా మా పార్టీ తరఫున అందుకు వారికి మేము అభినందిస్తున్నాం. పోలీసు వ్యవస్థలోని అరాచకత్వానికి పారద్రోలేందుకుగాను జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తున్నందుకు అభినందిస్తున్నాను. కాని జ్యుడిషియల్ ఎంక్వయిరిలో మేము చెప్పే కొన్ని అంశాల్ని కూడ చేర్చవలసిన అవసరం ఉంది. కరీంనగర్ జిల్లాలో గత సంవత్సరం నుండి జరిగిన సంఘటనలకు సంబంధించి కూడ విచారణ జరిపించాలి. జ్యోతి కాలేజ్ ప్రిన్సిపాల్ విషయంలో ఖాజామొయిన్ అనే సి.ఐ.ని సస్పెండ్ చేయడం జరిగింది...

ఛైర్‌పర్సన్:– మీరు ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ మీద మాట్లాడాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఆ సి.ఐ.ని మన హోమ్ డిపార్ట్‌మెంట్ సస్పెండ్ చేయడం జరిగింది. నోటీస్ ఇవ్వడం జరిగింది. ఆ నోటీసును ఈ ఎస్.పి. రిజెక్టు చేశారు. డి.ఐ.జి. ద్వారా తిరిగి అతని ఇంటి వద్ద పెట్టడం జరిగింది. ఈ విధంగా ఆ ఎస్.పి. చేసిన దురాగతాన్ని బయటకు తీయవలసిన అవసరం వుంది. ఖాజామొయిన్‌ను సస్పెండ్

చేసినా ప్రభుత్వం యొక్క ఉత్తర్వుల్ని ఆయన లెక్కచేయలేదు. అదే విధంగా ఇటీవల జిల్లా శాసనసభ్యుడైన రాజమల్లును అరెస్టు చేసి సెల్‌లో వేశాడు. ఆ సెల్‌లో అప్పటికే చాలా దుర్గంధం ఉంటే, దానిని క్లీన్ చేసి, మళ్లీ అదే సెల్‌లో పెట్టడం జరిగింది. అదే విధంగా జర్నలిస్టులపైన లాఠీఛార్జి చేయించడం, తప్పుడు కేసులు పెట్టడం జరిగింది. అదే విధంగా ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చినపుడు జిల్లా తెలుగుదేశం నాయకులపైన, కార్యకర్తలపైన లాఠీఛార్జి చేయించి, భీభత్సం చేయించడం జరిగింది. ఈ విధంగా చేసి ఈ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనా? లేకపోతే తన పౌరోయిజాన్ని ప్రదర్శించాలనా? కాబట్టి ఈ విషయాలన్నింటిని కూడ జ్యుడిషియల్ ఎంక్వయిరిలో టర్మ్స్ అండ్ రెఫరెన్స్‌లో చేర్చాలని కోరుతున్నాను. పోలీసు వ్యవస్థ సామాన్య ప్రజలకు రక్షణ కల్పించడానికి గాని భక్షించడానికి కాదు అనే విధంగా పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు సిట్టింగ్ హైకోర్టు జడ్జి ద్వారా ఎంక్వయిరి జరిపించాలని కోరుతూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:—మేడమ్ స్పీకర్‌గారూ, కరీంనగర్ జిల్లా ఎస్.పి.ని జగిత్యాల ఎ.ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేస్తే వందలాది పోలీసు ఎంప్లాయిస్ రౌడీలులాగా రోడ్ల మీదకు వచ్చి ఆర్.టి.సి. బస్సులను ధ్వంసం చేసి, జనాల్ని కొట్టి దాడి చేశారు. ఇదంతా సడన్‌గా రాలేదు. దాని గురించి విచారించాలి. ఆ ఎస్.పి.గారు ఎవరికైనా ఒకరిద్దరి ఎంప్లాయిస్‌కు ఆయన ఫేవర్ చేయవచ్చు. కాని ఇంత మంది వందల మంది పోలీసులు ఇట్లా చేస్తారా అండీ? పోలీసు డిపార్టుమెంట్‌లో రౌడీయిజం వచ్చేసింది. ఈ రోజు తెలుగు దేశం నాయకులపైన, జిల్లా పరిషత్ ఛైర్మన మీద దాడి చేశారని చెప్పి జ్యుడిషియల్ ఎంక్వయిరీ అంటున్నారు. మళ్లీ కరీంనగర్ వెళ్లి చూసి వస్తామంటున్నారు. కాని హైదరాబాద్ సిటీలో ఒక ముస్లిం యువకుడైన ఫరీద్‌ఖాన్‌ను పోలీసులు కాల్చి చంపితే, కనీసం వాళ్ల ఇంటికి పోయి మాట్లాడేందుకు సి.ఎం.కు మనసు రాలేదు. దాని వల్ల ముస్లింలకు అనుమానాలు వస్తున్నాయి. దాని గురించి, నేను మంచితనంతో మీకు చెపుతున్నాను. ఏ విషయమైన పోలీసుల మీద చర్య తీసుకోవాలి. ట్రాన్స్‌ఫర్ చేయడమంటే పనిష్‌మెంట్ కాదు. అడ్మినిస్ట్రేటివ్‌గా మీరు చేయవచ్చు. ఏ గవర్నమెంట్ అయినా అధికార్లను ట్రాన్స్‌ఫర్ చేసే పద్ధతి ఉంది. కాని ట్రాన్స్‌ఫర్ చేస్తే, ఇంత గొడవ ఎందుకు చేయాలి? ఇదంతా ఆల్ ఆఫ్ సడన్‌గా రాలేదు.

హైదరాబాద్‌లోని షంషేర్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డిని కమీషనర్ ఆఫ్ పోలీసు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అప్పుడు మాధవరెడ్డి ట్రిబ్యునల్‌కు పోయాడు. ఓల్డ్ సిటీ ఎం.ఎల్.ఏ.ల ఒత్తిడి చేశారని, అందువల్లే తనను ట్రాన్స్‌ఫర్ చేశారని ట్రిబ్యునల్‌లో చెప్పాడు. దానిని ప్లీడ్ చేస్తూ కమీషనర్ కానీ, డి.సి.పి. కానీ, ఎ.సి.పి. కానీ ట్రిబ్యునల్‌లో కౌంటర్ వేయలేదు. ఎందుకు వేయలేదు? ట్రిబ్యునల్‌లో ఎక్స్-పార్టీగా డెసిషన్ వచ్చింది. దానితో మళ్లీ అతన్ని షంషేర్‌గంజ్ పోలీసుస్టేషన్‌కు ఇన్‌స్పెక్టరుగా పోస్టు ఇచ్చారండీ. ఈ గవర్నమెంట్‌కు ఎంత సిగ్గుచేటు కావాలండీ? ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డి మన హోమ్ మినిస్టర్ మాధవరెడ్డికి రిలేటివ్ అండీ. అందువల్ల ఆ ఇన్‌స్పెక్టర్ మీరు ఏమి చేసుకొంటారో చేసుకోండి అని ధైర్యంగా చెపుతున్నాడు...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేనే అతన్ని......

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- నన్ను కంప్లీట్ చేయనీయండి.

11.50 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- అమానుల్లాఖాన్ గారు అనవసరంగా మాట్లాడుతున్నారు. అతనిని నేనే ట్రాన్స్‌ఫర్ చేశాను. అనవసరంగా మాట్లాడితే ఎట్లా? గవర్నమెంటు నుంచి నేనే ట్రాన్స్‌ఫర్ చేశాను. ఆయన కోర్టుకు పోయి ఆర్డరు తెచ్చుకున్నాడు. అవాస్తవాలు చెప్పవద్దు. ట్రాన్స్‌ఫర్ నేను చేశాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఆయన ట్రిబ్యునల్‌కు పోయాడా లేదా? ఒక ఆర్డినరి పోలీసు ఇన్స్‌పెక్టర్ ట్రాన్స్‌ఫర్ మీద ట్రిబ్యునల్‌కు పోతే మరి యింకేమిటి? కోట్లాది రూపాయల ల్యాండు అమ్ముకున్నారు. ఇంటెలిజెన్సు రిపోర్టు తెప్పించుకోండి. హోం మినిష్టరు మా చుట్టమని ఆయన చెబుతున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎవరు చెప్పారు? అతను మా బంధువు కాడు. కంప్లయింట్సు వచ్చాయి. ఎలిగేషన్సు వచ్చాయి. ఆ ఎలిగేషన్సు మీద ట్రాన్స్‌ఫర్ చేశాను. అనవసరమైన విషయాలు చెబుతున్నారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ట్రాన్స్‌ఫర్ చేశారు. తర్వాత ట్రిబ్యునల్‌కు పోయి యిక్కడనే వున్నాడు. కమీషనరు గాని, పోలీసు డిపార్టుమెంటు గాని స్టేడ్ వేయలేదు. ఎక్స్‌పార్టీ అయింది. 3 నెలల నుంచి మన స్టేటులో లా అండ్ ఆర్డర్ లేదు. తక్షణం చర్య తీసుకుని దీని మీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ పెట్టించండి. ఫరీద్‌ఖాన్ కేసులో కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీ పెట్టించండి. పోలీసులు ల్యాండ్ గ్రాబింగ్ చేసుకున్నారు. మీకు మంచి పేరు వస్తుంది ఎంక్వయిరీ వేయించండి. హోం మినిష్టరుగారు సూమోటోగా చేయండి. 3 నెలల నుండి లా అండ్ ఆర్డర్ వుందా ఈ స్టేట్‌లో? ముఖ్యమంత్రి గారికి, ఈ గవర్నమెంటుకు మంచి పేరు వస్తుంది. మాధవరెడ్డి గారు రిజైన్ యివ్వాలి.

Sri Asaduddin Owaisi (Charminar):- Madam Panel Speaker, we are discussing about the incident that occured on 19-4-1998, at Karimnagar, in which the Police Personnel went on rampage, causing heavy damage to both public and private Property.

Madam, we can very well call the last 10 days, as black days. In the annals of police history of our State. It was observed that the police personnel are acting in a very high handed manner and committing atrocities on innocent people day in and day out. The above incident is also a glaring example of criminalisation of Police. The police atrocities committed throughout the State during the last 10 days have generated a fear psychosis in the minds of the common people of peace-loving State of Andhra Pradesh.

Madam, the rape of Mumtaz in Kadari town, setting ablaze Fareed Khan at Hyderabad and raping Hussain Bee at Mahaboobnagar were all committed by the Police Personnel of out State. All these, no doubt, prove the fact that unless and until Government sets its law and order machinery intact the people are going to lose whatever little faith and confidence they have in police force. It is going to be eroded. Madam, I want to know as to why the case of Hussain Bee was referred to CBCID, which, at this point of time, not even indentified a single person accused in the case. So far nothing has happened. We have also represented in this House the case of burning alive Fareed Khan, an incident in which a woman was also raped.

Chairperson:- Please confine to the point.

Sri Asaduddin Owaisi:- No Madam, I am only talking on the subject. All these incidents are continuation of the whole thing. These are all chair events a chain of atrocities committed by the police. Without these references my speech is going to be empty. It is a good thing that Hon'ble Chief Minister had ordered for a Judicial enquiry. What kind of enquiry is it? have you booked Sec-307 or for that matter 147, 148, 149, 151 and Sec-3 and 4 of PD Act or Sec-7 of the Criminal Procedure (Amendment) Act? Why I am asking this is because cases under these sections were booked against the people who staged dharna at Shamsheer Gunj Police Station. I want to know all these things because I have no confidence in CBCID. It is a surprising thing that the department, so far, is unable to identity a single culprit in Hussian Bee's case. Madam Speaker, at the time when these incidents were being taken up for discussion, the entire House pleaded with the Chief Minister to order a Judicial enquiry. But he said that there was no need for ordering a Judicial enquiry. But he said that there was no need for ordering a Judicial Inquiry. If that is the case, do mean to say that a Telugu Desam Party MLA is more important than a common person? Yes I too agree he is a Member of the House, but did we get elected by the people as a Government or as MLAs ? We have to take that aspect also into consideration.

Madam Speaker, let all of unanimously pass a resolution condemning these police atrocities. I also request you Madam, to take a decision suo-motu to allow the same against the rowdy police people, who ransacked the House of an MLA and who behaved as a law unto themselves thinking that they are indispensible. Madam, it is prerogative of the Government to order a transfer. At the same time, regarding transferring of police personnel. I want to know from the Government, particularly from the Hon'ble Chief Minister, as to why the CI of Karimnagar, Sri Tajuddin was transferred ? As a matter of fact, he was not even transferred but suspended. The reason for that was, he did his duty and booked a case against the principal of some college, when he found him behaving in an unacceptable way. But some political pressure was brought in and instead of taking

action against the principal, the CI was served with suspension orders. Madam, an agitation is going on there now. The whole population of Karimnagar knows that Tajuddin is an innocent and honest person. He has no vested interest because he is not a corrupt officer. Instead of encouraging such an officer, the Government have suspended him. Madam Speaker, my request is, that in the case of Fareed Khan also let the Government suspend the concerned CP and DCP, for their ineffective handling, My question is, why are you protecting these people ? In some cases, police officers are not questioned, because they are close to somebody who happens to occupy higher echelons of power. It should also be seen.

Madam Speaker, I welcome the Judicial Inquiry ordered by the Government regarding Karimnagar incident. But at the same time, I would also request them to order the same Judicial Inquiry in the case of Hussain Bee and other women who were raped in the recent past and also in the case of Fareed Khan.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– మేడమ్, గత కొద్ది మాసాలుగా మన రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సంఘటనల మీద ప్రభుత్వం కొన్ని విషయాలలో అతిగా స్పందించడం, వెంటనే యాక్షను తీసుకోవడం, కొన్ని విషయాలలో తక్కువ స్పందించడం, మరికొన్ని విషయాలలో మీడియంగా వుండడం జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వం ప్రధానంగా గుర్తించవలసింది, కరీంనగర్ జిల్లాలో జరిగిన దానిపై ముఖ్యమంత్రి గారు స్పందించారు. వెంటనే స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందరమూ అప్రిషియేట్ చేస్తున్నాము. కాని యింతవరకు రాష్ట్రంలో పోలీసులు ఎప్పుడూ చేయని కార్యక్రమం ఈ కరీంనగర్‌లో చేసినది. ధర్నాలు చేస్తే, ఆందోళనలు చేస్తే వారిని బెదరగొట్టి ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను రక్షించడానికి వున్న ఈ పోలీసులు స్వయంగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం యిది ఫస్టు యిన్సిడెంటు అనుకుంటాను. దీని మీద ప్రభుత్వం తమ బాధ్యతగా గుర్తించవలసిన విషయం వుంది. ఉమేష్‌చంద్ర గారిని ట్రాన్స్‌ఫర్ చేయడం వల్ల యిటువంటి యిన్సిడెంట్సు జరిగాయంటున్నారు. రాష్ట్రంలో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసినపుడు ప్రజలు అప్పుడపుడు స్పందిస్తున్నారు. కర్నూలు, పశ్చిమ గోదావరి, కడప వంటి చోట్ల ప్రజలు స్పందించి వారాల పాటు ధర్నాలు చేశారు. అక్కడ, ఆ జిల్లాలలో వుండే పరిస్థితుల వల్ల అదే విధంగా బాధ్యతాయుతంగా వుండే అధికారుల పట్ల ప్రజలు ఆ విధంగా స్పందిస్తున్నారని ప్రభుత్వం గుర్తించాలి. ఒక్కొక్కసారి పార్టీల ఒత్తిడివల్ల కూడా బాధ్యత కలిగిన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయడం ద్వారా కూడా ప్రభుత్వం ప్రజల వ్యతిరేకతను కూడా పొందాల్సిన పరిస్థితులు సంభవిస్తున్నాయి. అవినీతిని రక్షించకుండా, అవినీతి నుంచి పార్టీని, ప్రభుత్వాన్ని రక్షించడం వల్ల ప్రజలకు చేరువ కావచ్చును. ఇది ప్రధానంగా గుర్తించాలి. ప్రతిపక్షంగా కాకుండా, విమర్శగా కాకుండా, ప్రత్యేకంగా ప్రభుత్వానికి ఒక మంచి సలహా యివ్వాలనే ఉద్దేశంతో మా పార్టీ తరఫున చెబుతున్నాను.

12.00 మ.

ఈ రోజు జరుగుతున్న ఈ చర్యలన్నింటి వెనుక తప్పనిసరిగా కొన్ని సంఘవ్యతిరేక శక్తులు పనిచేస్తున్నాయనే విషయం ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. పేరుకు కొంతమంది పోలీసులు ఇన్వాల్వ్‌మెంట్ ఇందులో వుంది. పోలీసులు కూడా సంఘ వ్యతిరేక శక్తులు చేసేదాంట్లో భాగస్వాములుగా పనిచేస్తున్నారనే విషయం ప్రభుత్వం గ్రహిస్తే మూలమయిన విషయం పరిశోధించడానికి, కేసులు బయటకు రావడానికి అవకాశం ఉంటుంది. జరిగిన ఇన్సిడెంట్స్‌ను చూడండి. ప్రభుత్వాన్ని దెబ్బతీయాలనే దృష్టితో చేయాలనే వ్యవహారం రాష్ట్రంలో కనిపిస్తున్నది. రాయలసీమ జిల్లాల్లో కొంతమంది అజ్ఞాతవ్యక్తులు రాత్రికి రాత్రి గ్రామాలమీద, ఇండ్లమీద పడి నాశనం చేయడం జరుగుతోంది. సైలెంట్ కిల్లర్స్ పేరుతో ఇది జరుగుతోంది. ఇంతవరకు ఒక్కకేసు బయటకు రాలేదు. కొంతమంది వ్యక్తులు వారికి అనుకూలంగా వున్న ల్యాండ్ గ్రాబింగ్, అక్రమ మద్యం అటువంటి వారికి తొత్తులుగా వున్న పోలీసువారిని రక్షించడం కోసం ట్రాన్స్‌ఫర్స్ ఆపుచేయించుకొని వారిని నిలబెట్టడానికి పనిచేయడం వలన ఇటువంటి సంఘటనలు తలెత్తే అవకాశం వుంది. నిష్పక్షపాతంగా ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ కాపాడాలనే దృష్టితో, పూర్తిగా ప్రజలను రక్షించాలనే ధ్యేయంతో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా ఇవ్వకుండా ప్రభుత్వం సరైన మార్గంలో ఎంక్వయిరీ చేయించగలిగితే అసలు విషయం బయటకు వస్తుంది. తప్పనిసరిగా అసాంఘిక శక్తులు పనిచేస్తున్నాయి. నిన్న కరీంనగర్‌లో జరిగిన ఈ సంఘటన కూడా పోలీసులు శాంతియుతంగా ధర్నా చేయాలని అనుకొని వుండవచ్చు. ఎందుకంటే తీవ్రవాద సమస్య అక్కడ ఎక్కువగా ఉంది కనుక ఆ సమస్య నుండి ఉమేష్‌చంద్ర వంటి బాధ్యత కలిగిన ఆఫీసర్ రక్షిస్తారనే భావన ఉండవచ్చు. దానిని అడ్డంపెట్టుకొని ఎక్కువ మంది అసాంఘిక శక్తులు ప్రవేశించడం జరిగింది. వారి ఇష్టం వచ్చినట్లు అర్ధరాత్రి స్వైరవిహారం చేసి అనేక మంది మహిళలను ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం జరిగింది. దీనికి జుడీషియల్ ఎంక్వయిరీ వేశారు. ఇంతకంటే సిట్టింగ్ జడ్జిచేత దీనిమీద ఎంక్వయిరీ చేయిస్తూ, అది కూడా ఇది పోలీసులే చేస్తున్నారు అనే దిశగా కాకుండా ఆ శక్తులను నడుపుతున్న ప్రధానమయిన అసాంఘిక శక్తి ప్రభుత్వాన్ని దింపడానికి ప్రయత్నం చేస్తున్న ఆశక్తి ఏమిటి అనే దిశగా ఎంక్వయిరీ ప్రయాణం చేయించితే ప్రభుత్వానికి మంచిది అని సలహా ఇస్తున్నాను.

శ్రీ టి. జనార్ధన్ (పెన్నూరు):-మేడం, ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో ఎస్‌పి మరియు ఎఎస్‌పిల ట్రాన్స్‌ఫర్ గురించి పోలీసులు జరిపిన సంఘటనను ఖండిస్తున్నాను. ఒక లైసెన్స్‌డ్ గుండాల మాదిరిగా ప్రజల ఆస్తులపైన తెలుగుదేశం పార్టీ నాయకులపైన వారి ఇండ్లపైన దౌర్జన్యం చేసి ఆర్‌టిసి బస్సులు హోటల్స్, సినిమాహాల్స్‌పై దౌర్జన్యం చేసి బీభత్సం సృష్టించారు. దానికి మన ముఖ్యమంత్రిగారు స్పందించి ఏ రాజకీయ పార్టీలు డిమాండ్ చేయకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్‌లో సిబిసిఐడి ఎంక్వయిరీ, జుడీషియల్ ఎంక్వయిరీ వేసి అన్నిచర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. దానికి అన్ని రాజకీయపార్టీలు మాట్లాడుతూ హర్షం వెలిబుచ్చినా, కాంగ్రెస్‌పార్టీ రాజకీయ లబ్ధికి వాడుకొంటూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలనీ, ఇంకేదో చేయాలనీ

బాధ్యత వహించాలనే వారు కోరడం శోచనీయం. ఈ రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో వున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులను అవసర నిమిత్తం ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం ఉంటుంది. అందులో భాగంగానే ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. ఈ విధంగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి పొందాలనే భావన సబబు కాదని వారికి సూచన చేస్తూ, ముఖ్యమంత్రిగారు తీసుకొన్న అన్ని చర్యలను బలపరుస్తూ, వారిని అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):-అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో పోలీసు ఉన్నతాధికారుల బదిలీ సందర్భంగా పోలీసులు చేసిన వ్యవహారం పట్ల ఇది దురదృష్టకర చర్యగా తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రజానీకానికి పోలీసు వ్యవస్థమీద అంతగా నమ్మకం లేదు. ఈనాడు జరిగిన సంఘటనప్పై ప్రజానీకానికి పోలీసు వ్యవస్థపై పూర్తిగా నమ్మకం పోయే పరిస్థితి ఉంది. తమకు తెలుసు, ప్రజలను రక్షించవలసిన వారు, ప్రజలయొక్క ప్రభుత్వంయొక్క, ఆస్తులను కాపాడాల్సిన ఉద్యోగస్తులు బదిలీని అసరా చేసుకొని సామాన్య ప్రజలకు, ప్రత్యేకించి కరీంనగర్ లోని మొత్తం ప్రజానీకానికి ఇబ్బంది కలుగ జేసిన సంఘటన చాలా దురదృష్టకరం. వారు ప్రభుత్వ వాహనాలనే కాకుండా ప్రైవేటు వాహనాలను, మొత్తం జిల్లాను బలవంతంగా బంద్ చేయించి, హోటల్స్ మూయించి బజారులోని ప్రజానీకంప్పైన దాడిచేసిన సంఘటన దురదృష్టకరం. పోలీసు వ్యవస్థమీద నమ్మకం కలిగించడానికి ప్రభుత్వం, ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. ఈ పోలీసు వ్యవస్థపై ప్రజలలో నమ్మకం కలగాలంటే ఇందులో మార్పులు తీసుకొని రావలసిన అవసరం కూడా ఉందని మనవిచేస్తున్నాను. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 50 సంవత్సరాలు అయినా, ఎన్నో రంగాలు మారినా ప్రజలకు ఇబ్బంది కలిగించే ఈ వ్యవస్థ, దుర్మార్గమయిన ఈ వ్యవస్థ మారలేదు. ఇది అనుభవపూర్వకంగా చెబుతున్నాను. పోలీసు వ్యవస్థ ప్రజాస్వామిక సంరక్షణ కోసం గ్రామీణ ప్రాంతాలలో పేద అమాయక ప్రజానీకానికి నమ్మకం కలిగించడానికి ఈ సంఘటన పట్ల న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించి అవసరం అయితే ఉద్యోగాల నుండి డిస్‌మిస్ జరిపి దోషులను శిక్షించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-ఒక సంప్రదాయం ప్రకారం పార్టీకి ఒకరు మాట్లాడారు. లీడర్స్ మాట్లాడారు. దయచేసి ఇక నన్ను రిప్లయి ఇవ్వనివ్వండి.

(అంతరాయం)

12.10 మ. కనీస సాంప్రదాయాలు పాటించమని కోరుతున్నాను. వారు పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

ఈ రోజు ఇదొక బాధాకరమయిన సంఘటన. ఈ మాట నేను ఎందుకు అంటున్నాను అంటే, మనం పోలీసు వ్యవస్థను క్రియేట్ చేసుకొన్నది ప్రజల మాన, ప్రాణాలను కాపాడాలని. ఈ ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వం వచ్చినాకూడా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంప్లిమెంట్ చేస్తూ ప్రభుత్వం అందుకు జవాబుదారీగా ఉంటుంది. అందరూ మాట్లాడతారు, ఇక్కడ మేము సమాధానాలు చెబుతాము. ఈ హౌస్‌లో రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఉంటే డిస్కెడ్ చేసుకొని చెప్పడం జరిగింది. ట్రాన్స్‌ఫర్స్ జరిగిన తరువాత ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం. ఎవరయితే సివిల్ డ్యూటీలో ఉన్నారో, లేదా పోలీసు దుస్తుల్లో ఉండి వెపెన్స్ వారికి ఇచ్చి లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెన్ చేయమని అంటే తిరిగి వారు ఆ వెపెన్స్‌తోనే ప్రజలను కొట్టడం, దురదృష్టకరం. మొత్తం పోలీసు వ్యవస్థ ఇదేవిధంగా ఉందని అనడంలేదు. కుండెడు పాలల్లో ఒక్క విషం బొట్టు కలిపితే మొత్తం పాలు పాడైపోతాయి. ఒక్క వ్యక్తి వల్లనో, వీరిలో సగం మంది వల్లనో మొత్తం వ్యవస్థకి చెడ్డపేరు వచ్చే పరిస్థితి వచ్చింది. ఈనాడు కరీంనగర్ జిల్లాలో అలా ఏర్పడింది.

కొంతమంది మాట్లాడుతూ చెప్పారు. ఎవరెవరు మాట్లాడింది వారి వారి విజ్ఞతకే వదలిపెట్టాను. రాష్ట్ర ప్రజానీకం మొత్తం ఇది చూస్తున్నది. నేను ఏమీ చెప్పదలచుకోలేదు. ఒకసారి రాజేశ్వరరావుగారు చెప్పారు. అబౌ పాలిటిక్స్, అబౌ పొలిటికల్ పార్టీస్ మనం థింక్ కావలసిన అవసరం ఉంది. కొన్ని అకేషన్స్ ఉన్నాయి. ప్రతిరోజూ రాజకీయాలు చేసుకోవడానికి ఎన్నో ఇన్సిడెంట్స్ ఉంటాయి. కాని ఇష్యూస్‌ను డైల్యూట్ చేయడం, రాజకీయం చేయడం కాదు. రేపు రాబోయే రోజులలో ప్రజాస్వామ్య విలువలు కాపాడడం కోసం, డెమాక్రసీని కాపాడడం కోసం మౌలిక భేదాభిప్రాయాలు వచ్చినప్పుడు, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు దీనిని అందరూ ఖండించవలసిన అవసర ఉంది. నేను అందరివద్ద నుండి ఇలా ఆశించాను. చాలా మంది చెప్పారు. ఆ విషయంలో ఇప్పుడు కాంట్రవర్సీ అవసరం లేదు.

దీనిమీద నేను ఒకటే హామీ ఇస్తున్నాను. రాష్ట్రం అంతా చూసే పరిస్థితి వస్తుంది. ఈ సమాచారం అంతా తరువాత వస్తుంది. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఎ.బి.వి.పి. జిందాబాద్ అనడమో, లేనట్లయితే కాంగ్రెస్ జిందాబాద్ అనడమో ఆ విధంగా వేరే వారి మీద పెట్టి వారు తప్పించుకునే విధంగా వేరే వారి ఇమేజ్ దెబ్బ తినేవిధంగా ప్రవర్తించారు. ఆ సమాచారం వస్తోంది. ఏది ఏమయినా ఒకటే హామీ ఇస్తున్నాను. ఎక్కడ పొరపాటు ఉన్నా, క్షాళన చేయవలసిన అవసరం ఉంది. ఎవరు తప్పు చేసినా తీవ్రంగా శిక్షించవలసిన అవసరం ఉంది. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేసి కేసులు రిజిష్టర్ చేస్తున్నాము. ఇప్పుడు కొంత మంది మాట్లాడుతూ, ఎటువంటి కేసు పెడతారు, ఏ క్రైమ్‌కి ఏ కేసు అని ఒవైసిగారు అన్నారు. ఎన్ని జరిగాయో అన్నింటికి కూడా క్రైమ్‌ని బట్టి సెక్షన్స్ ఉంటాయి తప్ప దానిని డైల్యూట్ చేసే సమస్య లేదు. దాని

ప్రకారంగా చర్య తీసుకుంటారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అని వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాదు. ఫంక్షన్ హోల్స్ మీద పడ్డారు. మ్యారేజ్‌హాల్స్ మీద, హాస్పిటల్స్ వద్దకు వెళ్ళారు. ఆర్.టీ.సి. బస్సుస్టాండ్ వద్ద దెబ్బతిన్న వారంతా అంటే ఉద్యోగస్థులు అంతా హాస్పిటల్‌లో ఉండే పరిస్థితి వచ్చింది.

వారంతా విచక్షణారహితంగా యాక్ట్ చేశారు. అయితే ఎంత మంది ఉన్నారనేది కావాలి, అందరూ ఉన్నారని చెప్పడం కాదు. ప్రాథమిక సమాచారం రాలేదు. ఎవరు ఇన్‌వాల్వ్ అయ్యారో వారి మీద చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. రెచ్చగొట్టిన వారిని గుర్తించాలి. మొదటిది సి.బి.సి.ఐ.డి విచారణ, రెండవది డి.జి.పి.ని వెంటనే డిసిప్లినరీ యాక్షన్ తీసుకోమనడం, సంబంధించిన వారిని సస్పెండ్ చేయడం, మూడవది జ్యుడిషియల్ ఎంక్వయిరీ. ఎవరు దోషులనేది తెలిస్తే తప్పకుండా వారిమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇది చాలా బాధాకరమయిన సంఘటన. అయినా కూడా ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు గైకొంటుంది. ఈనాడు ఒకరు, ఇద్దరు అని కాదు. ఎవరు తప్పు చేసినా వారిని పనిష్ చేయడం జరుగుతుంది. వెనుకకు పోవడం జరగదు. మొత్తం వ్యవస్థకు మచ్చ తెచ్చే విధంగా అందరూ చేశారని కాదు. ఏ వ్యవస్థ అయినా, ఎవరు తప్పు చేసినా వారిని క్షాళన చేయడంలో వెనుకకుపోము. తప్పకుండా చర్య తీసుకుంటామని తమ ద్వారా హౌజ్‌కి, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఈ ఇష్యూని డైవర్ట్ చేస్తూ కొంతమంది హైదరాబాదు విషయం మాట్లాడారు ఈ హైదరాబాదు విషయంలో ఎవరిని క్షమించలేదు సంబంధించిన వారిని ఉద్యోగాల నుండి తీసివేసాము. ఎవరిని క్షమించే పరిస్థితిరాదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- హైదరాబాదులో జరిగిన సంఘటనలపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ప్రజలలో నమ్మకాన్ని క్రియేట్ చేయడం కోసం ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళతారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను వెళతాను....

(అంతరాయం)

అమానుల్లాఖాన్, ఒవైసిగార్లు మాట్లాడారు. హైదరాబాదులో జరిగిన సంఘటన విషయంలో ఎవరయితే బాధ్యులో వారందరిని క్లియర్‌కట్‌గా సర్వీసుల నుండి డిస్మిస్ చేస్తున్నాము. ప్రాసిక్యూట్ చేసాము, పోలీసు కేసు పెట్టాము, క్రిమినల్ యాక్షన్ తీసుకోవడానికి అవకాశాలు ఉన్నాయి. కేసులు ఎస్టాబ్లిష్ అయ్యాయి, ఇంకా ఎస్టాబ్లిష్ కావలసిన అవసరం లేదు. కల్‌ప్రిట్స్ ఎవరో తెలిసింది. వారిని డిస్మిస్ చేశాము. అరెస్టు చేశాము. ప్రాసిక్యూట్ చేశాము. కోర్టులో ప్రొడ్యూస్ చేస్తున్నాము. చర్య తీసుకోవడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లాలో అక్కడ ఒక్కరు కాదు, ఎంతో మంది చేశారు. కాబట్టి మొత్తం ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉంది. అందరిని ఐడెంటిఫై చేయాలి. యాక్షన్ తీసుకోవాలి. ఇది అది డిఫరెంట్. దయచేసి అర్థం చేసుకోమనండి. రాజకీయాలు చేయవద్దు అని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య:- సిట్టింగ్ జడ్జిచేత మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంటనే చర్య తీసుకోవాలి కాబట్టి సిట్టింగ్ జడ్జి అంటే సమయం అవుతుంది. వెంటనే చర్య తీసుకోవడానికి ఎందులో వీలుంటుందో అలా చేస్తాము.

(అంతరాయం)

Chairperson:- The Paper to be laid on the Table is deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రము

1. A copy of the 19th Annual Report of the A.P. State Seeds Development Corporation Limited for the year 1995-96, as required under Section 619-A of the Companies Act, 1956.

1998-99 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదకొండవరోజు

Dr. N. Janardhan Reddy:- (Deputising the Chief Minister) Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.738,99,68,000/- under Demand No. XLVIII - Civil Supplies Administration."

Sri P. Ashok Gajapathi Raju:- (Deputising the Minister for Agriculture) Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.320,29,02,000/- under Demand No. XXXI - Agriculture.

Sri K. Satyanarayana:- I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 64,72,74,000/- under Demand No. XXXV - Cooperation.

Sri P. Ashok Gajapathi Raju:- (Deputising the Minister for Animal Husbandry and Fisheries):-Madam, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.117,29,16,000/- under Demand No.XXXII - Animal Husbandry and Dairy Development."

"That the Government be granted a sum not exceeding Rs. 21,94,67,000/- under Demand No. XXXIII - Fisheries.

Sri P. Ashok Gajapathi Raju:- (Deputising the Minister for Forests & Environment):-Madam, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 193,03,41,000/- under Demand No. XXXIV - Forests.

Chair Person:- The Demands are moved. Now, the Cut Motions are deemed to have been moved.

DEMAND No. XXXI - AGRICULTURE

Sri P. Janardhan Reddy:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలో వందలాది ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలో నాసికరాల విత్తనాలు అమ్ముతున్నా ప్రభుత్వాధికారులు వ్యాపారస్తులతో కలసి అనేక అవకతవకలకు పాల్పడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

For not providing sufficient subsidy for fertilisers.

Sri N. Varadharajulu Reddy:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

కర్షక విజ్ఞాన పరిషత్ పేరుతో కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనమును దుర్వినియోగ పరచుతున్నందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

కృష్ణా జిల్లాలోని కొత్తనూడేరు మరియు కూచిపూడి మేజరు గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను మంజూరు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి·వో·ని అమలు జరపనిదానికి నిరసనగా·

Sri D. Raja Gopal:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా అచంట మండలము అచంటలో కొత్తగా అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ ఏర్పరచినందున రైతులకు విశ్రాంతి భవనము నిర్మాణము నిమిత్తము 15 లక్షల రూపాయల గ్రాంటును మంజూరు చేయమని కోరిననూ యింతవరకు ఏ చర్యా తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు చక్కెర కర్మాగారాలు మూతపడి 5 సం·లు కావస్తున్నప్పటికీ యింతవరకు తెరిపించకపోగా చెల్లించవలసిన కార్మికుల జీతాలు చెల్లించమని వివిధ పర్యాయములు కోరుతున్నప్పటికీ యింతవరకు ఏ చర్యా తీసుకోనందుకు నిరసనగా·

Sri N. Narsimha Reddy:- Madam, I beg to Move :

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

నల్లగొండ జిల్లా పత్తి, వరి, ఆముదము, కంది చేను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారము ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని రైతులకు అవసరమైన స్ప్రింకర్స్ ప్రభుత్వం నుండి సబ్సిడీపై సరఫరా చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

నల్లగొండలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బయాలజికల్ ల్యాబ్ నిర్మించినప్పటికీ నేటికీ ప్రారంభం చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 320.29.02.000/- for Agriculture by. Rs. 100/-

నల్లగొండ జిల్లాలో కల్తీ పురుగు మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నా అధికారులు తగు చర్య తీసుకోకపోవడం వలన రైతులు నష్టపోవుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 320.29.02.000/- for Agriculture by. Rs. 100/-

నల్లగొండ జిల్లాలో వరి విత్తనములు నాణ్యమైనవి సరఫరాకాక రబీలో వరి పంట నష్టపోయిన రైతులను ఆదుకొనకపోవడానికి నిరసనగా.

Sri Deshini Chinna Mallaiah :- I beg to move:

To reduce the allotment of Rs. 329,29,02,000/- for Agriculture by Rs. 100/-

కరీంనగర్ జిల్లాలో ఆర్టికల్చర్, మామిడి, బత్తాయి తోటలకు సాగునీటి కొరత తీర్చుటకు స్ప్రింకులర్స్, డ్రిప్ ఇరిగేషన్ డ్రిల్ ఇరిగేషన్ మంజూరీ చేయటంలో మంజూరీ చేయటంలో ఎ.డి.లు జె.డి.ఎ. లాంటి వారలు ఆలస్యము అజాగ్రత్త నిర్లక్ష్యము చేస్తు రైతులను నష్టపెడుతున్న వారి చర్యలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320.29.02.000/- for Agriculture by. Rs. 100/-

పేద రైతుల ఆత్మహత్యలకు కారణమైన వ్యవసాయాభివృద్ధికి కావలసిన వనరులు ఏర్పాటు చేయడంలో, కల్తీ విత్తనాలను, కల్తీ క్రిమి సంహారక మందులను అరికట్టబడుట లేనందుకు వ్యవసాయ మార్కెట్లలో రైతులకు వసతులు కల్పించుటలో వైఫల్యం చెందినందుకు నిరసనగా.

Sri K. Venkata Narsaiah:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

ఖమ్మం జిల్లా మధిర, వైరా మండల కేంద్రాలలో వ్యవసాయ మార్కెట్లలో రైతుల పంటలు కొనే ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri Ch. Raji Reddy:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

వరంగల్ జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఉన్న డబ్బు రైతుల సంక్షేమం కొరకు లింకు రోడ్లు కావాలని కోరి, ప్రతిపాదనలు పంపి రెండు సంవత్సరాలు దాటినా మంజూరీ ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320.29.02.000/- for Agriculture by. Rs. 100/-

వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాలు మందులు అమ్మి నష్టపోయిన మెహబూబాబాద్ ప్రాంతంలో రైతులకు నష్టపరిహారం ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

వరంగల్ జిల్లాలో ప్రత్తి, కంది తదితర పంటలు వేసిన నిజమైన పట్టాదారుల (దరఖాస్తులు పెట్టుకొన్నవారు)కు నష్టపరిహారము ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

వరంగల్ జిల్లాలో వ్యవసాయ శాఖలో 80 పోస్టుల వరకు అన్నీ కలిపి ఖాళీగా ఉన్నా భర్తీ చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29.02.000/- for Agriculuture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములో జామ, మామిడి, బొప్పాయి, పూలతోటల రైతులకు స్ప్రింకర్ల సరఫరా చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- To reduce the allotment of Rs. 320,29.02,000/- for Agriculture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గంలో ఉన్న రైతులకు రసాయనిక ఎరువులు సకాలంలో సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

రంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలో ఉన్న రైతులకు చేతి పంపులు సరఫరా చేయనందుకు నిరసనగా.

Sri K. Venkata Narsaiah:- Madam, I beg to move:

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by Rs. 100/-

ఖమ్మం జిల్లా కల్లూరు మండలములో తుఫాను వల్ల దెబ్బతిన్న ధాన్యమునకు నష్ట పరిహారము ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 320,29,02,000/- for Agriculture by. Rs. 100/-

ఖమ్మం జిల్లా కూసుమంచి, నేలకొండపల్లి మండలాలలో తుఫాను వలన దెబ్బతిన్న రైతాంగానికి నష్టపరిహారము ఇవ్వవలసి ఉన్ననూ ఇవ్వనందుకు నిరసనగా.

**DEMAND NO. XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT**

Sri P. Janardhan Reddy:- Madam, I beg to move :

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పాల ఉత్పత్తిదారులకు సరైన ధరలు ఇచ్చుటలో ఎ.పి.డి.డి.సి. వారు విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16 000/- for Animal Husbandry and Dairy Development by. Rs. 100/-

ఎ.పి.డి.డి.సి. వారు పాల ఉత్పత్తిదారులకు అనేక విధములుగా ఇబ్బందులకు గురిచేస్తూ తద్వారా ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16 000/- for Animal Husbandry and Dairy Development by. Rs. 100/-

పశు వైద్యశాలలో సరియైన సిబ్బంది, పరికరాలు, మందులు లేనందుకు నిరసనగా.

Sri P. Rajagopal:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలము, ఆచంట గ్రామములోని వెటర్నరీ ఆసుపత్రికి లేవటర్ మరియు బాత్రూమ్ లేనందుకు వెంటనే నిర్మించమని కోరిననూ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,17,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామములో వెటర్నరీ ఆసుపత్రి షెడ్ బాగా పాడయినందున కొత్తగా నిర్మాణం చేయుటకు గ్రాంటు మంజూరు చేయమని కోరిననూ ఇంతవరకూ చేయనందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:- I beg to move.

To reduce the allotment of Rs. 117,29,17,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గంలోని (1) కొండాపురం (2) జెప్తి వీరప్ప గూడెం (3) వెల్దండ (4) సర్వారం గ్రామాలలో పశు వైద్యశాలలను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

నల్గొండ జిల్లాలో మత్స్యకార్మికులకు స్కీకిళ్ల ఇస్తామని ఇవ్వనందుకు నిరసనగా.

Sri K. Ramulu:-Madam, I beg to move:

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న పశు వైద్యశాలలకు సరియైన మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లాలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పశు సంరక్షణ శాఖ డాక్టర్లను, కాంపౌండర్లను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజక వర్గములోని అన్ని గ్రామాలలో నివసించుచున్న గొర్రెల, మేకల వృత్తి వారందరికీ, గొర్రెల విత్తనం పొట్టేండ్లను అందరికీ సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గములోని గొర్రెలు, మేకల పెంపకందారుల వృత్తి సంఘాలకు సరైన సమయములో మందులు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్రంలో 77, 68 లక్షల గొర్రెల, మేకల సంరక్షణకొరకు కేటాయించిన సొమ్ము తక్కువ చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్రంలో గొర్రెల, మేకల పెంపకందారులకు రెవెన్యూ శాఖవారు జి.వో. 559, తేదీ 9-7-96 న జారీ చేసినా, ఈ నాటికి అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్రంలో సంవత్సరంలో 4,900 పశు గణాలు చనిపోతున్నాయి. చనిపోవడానికి కారణాలు కనుగొని నివారించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములో పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న డాక్టర్స్ పోస్టులను, కాంపౌండర్స్‌ను భర్తీ చేయనందుకు నిరసనగా.

Smt. P. Bharathi:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

గుంటూరు జిల్లా తక్కెళ్ళపాడు గ్రామానికి పశువుల ఆసుపత్రి మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

సత్తెనపల్లి రూరల్ మండలం కొమ్మెరెపూడి గ్రామములో పశువుల హాస్పిటల్ మంజూరీ చేయనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్రంలోని గొర్రెల కాపరులకు వాటి మేత కొరకు మైదాన ప్రాంతాలు కేటాయించనందుకు నిరసనగా.

Sri N. Narsimha Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలో జి. యెడవల్లి, పనిపాకల, టి. వెల్లంల గ్రామాలలో పశు వైద్య డిస్పెన్సరీలు మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

నల్లగొండ జిల్లాలోని పశువైద్యశాలలో డాక్టరు పోస్టులను నియామకము చేయక పశువైద్యం రైతులకు అందకుండా పోతున్నదానికి నిరసనగా.

Sri S. Venkata Veeraiah:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

ఖమ్మం పాలేరు నియోజక వర్గం టీరోలు గ్రామంలో పశువైద్యశాల నిర్మించాలని ప్రతిపాదన వున్నూ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

ఖమ్మం జిల్లా పాలేరు 'నియోజకవర్గంలో పమ్మిలో పశువైద్యశాల నిర్మించాలని ప్రతిపాదన వున్నూ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామ పశువైద్యశాలకు డాక్టర్ పోస్టులను మంజూరి చేస్తామని చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలో చెన్నారు గ్రామంలో పశువైద్యశాల మంజూరీచేయవల్సి ఉన్నను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో బోదులబండలో పశువైద్యశాల నిర్మించాలనే ప్రతిపాదన వున్నను నిర్మించనందుకు నిరసనగా.

Sri Ch. Raja Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్రంలో గొర్రెల కాపరుల ఫెడరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ యిచ్చి చెయ్యనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

రాష్ట్రంలో గొర్రెలకాపరులకు మందులు సరిగా సరఫరా చెయ్యనందున వేలాది గొర్రెలు చనిపోతున్నవి, మందులకు డబ్బులు కేటాయించనందుకు నిరసనగా,

Sri D. China Mallaiah:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లిలో గల ఆర్.ఎల్.యు. సబ్‌సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేయమని 15 సంవత్సరములుగా కోరినా మంజూరీ చేయబడనందుకు, అదే విధంగా (1) అంతకపేట, (2) మొగిలిపాలెం (3) నవాబుపేట గ్రామాలలో పశు వైద్యశాలలు మంజూరీ చేయనందుకు నిరసనగా,

Sri N. Rama Mohan Rao:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 117,29,16,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-.

మంగళగిరి నియోజకవర్గంలో పెనుమాక గ్రామములో వెటర్నరీ హాస్పటల్ పెట్టమని ఎన్ని విజ్ఞప్తులు చేసినా యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా,

DEMAND NO. XXXIII - FISHERIES

Sri P. Janardhan Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

జిల్లా స్థాయిలలో మత్స్య సహకారసంఘాలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

రాష్ట్రంలో మత్స్యకారులకు సరియైన గృహ నిర్మాణములు చేపట్టనందుకు నిరసనగా,

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

మత్స్యకారులకు సరియైన ఆర్థిక సహాయం అందించనందుకు నిరసనగా;

Sri J. Ranga Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని రుద్రారం చెరువు క్రింద చేపపిల్లలు ఉత్పత్తి చేస్తామని చేయనందుకు నిరసనగా;

Sri D. Rajgopal:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

ఆచంట మండలం అయోధ్యలంక గ్రామము, కోడేరు గ్రామములో మత్స్యకాలకు సరిపడు ఫిషరీస్ గృహాలు మంజూరు చేయమని కోరిననూ ఇంతవరకూ ఎటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri N. Narsimha Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

నల్లగొండ జిల్లా మత్స్య సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వాన్ని తొలగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

నల్లగొండ జిల్లా డిండి గ్రామములోని చేపపిల్లల కేంద్రంలో చేపపిల్లల ఉత్పత్తి నిలుపుదల చేసి మత్స్యకార్మికులకు చేపపిల్లలను సరఫరా చేయనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 21,94,67,000/- for Fisheries by Rs. 100/-.

ఖమ్మం జిల్లా పాలేరు వద్ద వున్న మత్స్యశాఖ పరిశోధనా కేంద్రమును విస్తరించాలని ప్రతిపాదన వున్ననూ చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXIV - FORESTS DEPARTMENT

Sri P. Janardhan Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

రాష్ట్రంలో తగిన సంఖ్యలో వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 193, 03,41,000/- for Forests by Rs. 100/-.

రాష్ట్రంలో టేకు, ఎర్రచందనము, కలప మొదలగు వాటిని అక్రమంగా నరికి స్మగ్లింగ్ చేస్తున్నా వారిపై తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

అటవీ శాఖ అవినీతి పెరిగి పోతున్నందుకు నిరసనగా.

Sri P. Ramaiah:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

తునికాకు సేకరణ కూలీ రేట్లను 100 ఆకుల కట్టకు రూ. 1.50 పైసలు నిర్ణయించి అమలు జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

1987వ సంవత్సరము నుండి పనిచేస్తున్న 1100 మంది విలేజి ఫారెస్టు వర్కర్సును 1997వ సంవత్సరంలో తొలగించింది. వీరిని తిరిగి తీసుకోవడానికి పునరాలోచిస్తామని గౌ ।। ముఖ్య మంత్రి గారు తేది. 22-2-1997న శాసన సభలో హామీ యిచ్చి, ఈ నాటికీ ఆ హామీని నెరవేర్చనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:-Madam I beg to move.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

నల్లగొండ జిల్లాలో డి ఫారెస్టు ప్రాంతంలో ఫారెస్టు వేయనందుకు నిరసనగా.

Sri K. Bojji:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

భద్రాచలం నియోజకవర్గ ప్రాంతంలో 1996 సం॥లో కనీసం 10 ప్లేసలు పెంచమని కోరాగా పెంచకపోగా ప్రభుత్వం నోషిధించింది. ఇపుడు 1998 సం॥రానికి మాత్రం 5 ప్లేసలు పెంచారు. కానీ 1996 సం॥రానికి పెంచాల్సిన 5 ప్లేసలు పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 193,03,41,000/- for Forests by Rs. 100/-.

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు సుమారు 250 కి. మీ. దూరం గొట్టి కోయలు వచ్చి వేలాది ఎకరాల రిజర్వు ఫారెస్టు టేకు కర్రను నరకడం, కాల్చివేయడం జరుగగా మిగిలిన కర్రను తీసుకురమ్మని ప్రభుత్వానికి చెప్పినా తీసుకురానందుకు వారిని జాళీ వేయించనందుకు, తిరిగి మొక్కలు నాటనందుకు నిరసనగా.

DEMAND NO. XXXV - CO-OPERATION

Sri P. Janardhan Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

అన్ని ప్రాథమిక సహకార సంఘాలలో బినామీ పేర్లతో రుణాల వ్యవహారాలపై దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

ప్రజలకు యిచ్చిన అప్పులు వసూలు వేయుటలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

నిబంధనలకు వ్యతిరేకంగా కో-ఆపరేటివ్ బ్యాంకులు ఏర్పాటు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

Sri D. Rajagopal:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

అనంత మృత్యుంజయ సహకార రూరల్ బ్యాంకులో జరిగిన అవినీతి ఎంక్వయిరీ జరిపినప్పటికి సిబ్బందిపై సక్రమంగా చర్య తీసుకోలేదని సక్రమంగా రికవరీ చేయడానికి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్ర సహకార బ్యాంకులో (ఎ.పి.సి.ఓ.బి.) అక్వాకల్చర్ లోన్సులో సుమారు 40 కోట్ల రుణాలు యిచ్చుటలో తక్కువ సెక్యూరిటీ తీసుకొని, ఎక్కువ రుణాలు యిచ్చి బ్యాంకు డబ్బును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

రాష్ట్రంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో రుణాలుయిచ్చుటలో పేదరైతులకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంవలన పేద రైతులు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగి అధిక వడ్డీతో నష్టపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

రాష్ట్రంలోని సహకార సంఘాలలో ఆడిట్ ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం చేయక పోవడం వలన సొసైటీ నిధులు సకాలంలో బయటకు రాక ప్రజాధనం దుర్వినియోగం జరుగుతున్న దానికి నిరసనగా.

DEMAND No. XLVIII - CIVIL SUPPLIES ADMINISTRATION

Sri S. Venkata Veeraiah:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

ఖమ్మం జిల్లాలో రుణాలను రీ-షెడ్యూలు చేసి కొత్త రుణాలు యివ్వాలన్న ప్రతిపాదన వున్ననూ చేయనందుకు నిరసనగా.

Sri Ch. Raji Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 64,72,74,000/- for Co-operation by Rs. 100/-.

వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారు పేదలకు 75 శాతం రుణాలు యివ్వనందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

పేద వర్గాల వారికి కిరోసిన్ కోటా తగ్గింపు మరియు సక్రమంగా సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

అర్హులైన వారికి తెల్ల కార్డులు యివ్వకుండా అధికారులు దళారీలతో కుమ్మక్కై అర్హులైనవారికి తెల్ల కార్డు లేకుండా చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులో వుంచని ప్రభుత్వ విధానమునకు నిరసనగా.

Sri D. Rajgopal:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

రాష్ట్రంలో రేషన్ కార్డులు అర్హులైన వారందరికి యివ్వనందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టౌనులో కొన్ని రేషన్ షాపులు ప్రకాశ్ నగర్, బాపూజీనగర్ ఈదులగూడెం ఏరియాలలో షాపులు డివిజన్ చేయాలని కోరగా డివిజన్ చేస్తామని చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by Rs. 100/-.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో మండల వారీ ఫుడ్ కమిటీ సమావేశాలు జరుపుతామని జరుపనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 738,99,68,000/- fdor Civil Supplies Administration by Rs. 100/-

విజయవాడ నగరంలో మిగిలిన నగరాలతో పాటు కిరోసిన్ పంపిణీ జరుగనందుకు, పెంచిన కార్డులకు కోటా పెంచనందులకు నిరసనగా.

Smt. P. Bharathi:-Madam, I beg to move.

To reduce the allotment of Rs. 738,99,68,000/- for Civil Supplies Administration by.

గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గములోని వేలాది మంది అర్హత ఉన్నవారికి తెల్ల రేషన్ కార్డులు యివ్వనందుకు నిరసనగా.

### 1985-86 మరియు 1986-87 సంవత్సరాలకు అధిక గ్రాంట్ల కొరకు

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I beg to move:

That the Government be granted a sum not exceeding Rs. 20,74,48,243/- for the excess expenditure incurred in the year 1985-86 as per the heads of demands shown in the Notice dated 19th March, 1998. (Annexure 1).

"That the Government be granted a sum not exceeding Rs. 47,33,47,290/- for the excess expenditure incurred in the year 1986-87 as per the heads of demands shown in the Notice dated the 19th March, 1998. (Annexure 2).

Chairperson:- Motion moved. The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 20,74,48,243/- for the excess expenditure incurred in the year 1985-86 as per the heads of demands shown in the Notice dated the 19th March, 1998. (Annexure 1).

"That the Government be granted a sum not exceeding Rs. 47,33,47,290/- for the excess expenditure incurred in the year 1986-87 as per the heads of demands shown in the Notice dated the 19th March, 1998. (Annexure 2).

( PAUSE )

The motions was adopted and the Demands were granted.

### A N N E X U R E - 1

| | | |
|---|---|---|
| I. | State Legislature | 1,47,380 |
| II. | Governor and Council of Ministers | 10,14,576 |
| XVII. | Pensions | 29,52,997 |
| XIX. | Political and Other Pensions | 28,98,426 |
| XX. | Education | 21,00,811 |
| XXI. | Medical and Health Services | 2,80,545 |
| XXII. | Housing | 34,81,906 |
| XXIII. | Urban Development | 5,56,04,079 |
| XXX. | Relief on Account of Natural Calamities | 7,66,81,457 |
| XXXV. | Animal Husbandry | 57,56,554 |
| XXXIX. | Loans for Forest | 33,000 |

| | | |
|---|---|---|
| XLI. | Indutries | 5,17,649 |
| XLVII. | Minor Port Development | 5,02,553 |
| XLVIII. | Roads Development | 5,54,76,310 |
| | Total: | 20,74,48,243 |

1986-87

| | | |
|---|---|---|
| II. | Governor and Council of Ministers | 12,24,169 |
| XIV. | Jails Administration | 3,08,548 |
| XVIII. | Pensions | 91,50,263 |
| XIX. | Political and Other Pensions | 3,86,020 |
| XXI. | Medical and Health Services | 2,68,846 |
| XXII. | Housing | 8,54,628 |
| | Debt. Servicing | 33,76,48,855 |
| XXIII. | Urban Development | 2,46,81,113 |
| XXVII. | Social Welfare | 2,46,81,113 |
| XXX. | Relief on Account of Natural Calamities | 4,00,00,000 |
| XLI. | Industries | 2,01,740 |
| XLII. | Village and Small Industries | 13,98,678 |
| XLIII. | Mines and Minerals | 2,49,99,956 |
| XLIV. | Multipurpose River Projects | 32,45,859 |
| XLVI. | Power Development | 1,16.787 |
| XLVII. | Minor Port Development | 13,71,441 |
| XLVIII. | Roads Development | 59,22,776 |
| | Total: | 47,33,47,290 |

Chairperson:- Now, shall we go to Zero hour or 304?

Sri M. Kodanda Reddy:- Zero Hour.

Sri K. Ramakrishna:- Zero hour.

Chairperson:-I don't mind takingup Zero Hour. But since one week or ten days, we are not able to takeup 304 matters.I will allow both Two minutes each for Zero Hour.

Before going to Zero Hour, I have to announce that the rules should be observed by the Hon'ble Members. Under Rule 277, the Members while sitting in the House, shall not read any book, newspapers or letter except in connection with business of the House. Ebery Day I am observing from the Front Benches that they are reading newspapers. It is not advisable.

జీరో అవర్

శ్రీ ఎం. కోదండరెడ్డి:-మేడమ్ స్పీకర్, ఇది మునిసిపల్ శాఖ మంత్రి గార్కి సంబంధించిన విషయం. మన రాష్ట్రములోను, రాజ్యాంగపరంగా 73, 74 అమెండ్‌మెంట్స్‌ని తీసుకువచ్చి రాష్ట్రములో 1995వ సంవత్సరంలో లోకల్‌బాడీస్‌కి, మునిసిపల్ కార్పోరేషన్‌కి ఎన్నికలు జరిపారు. ఇంకా రాష్ట్రంలో అనేక పంచాయితీలకు, మండలాలకు, కార్పోరేషన్స్‌కి ఎన్నికలు జరగాల్సి ఉంది. షెడ్యూల్డ్ ఏరియాలలోని 1584 పంచాయితీలకు ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉంది. అలాగే 2 జిల్లా పరిషత్‌లకు, 15 మునిసిపాలిటీలకు, రెండు మునిసిపల్ కార్పొరేషన్స్‌కి ఎన్నికలు జరగాల్సిఉంది. హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌కి చుట్టుప్రక్కల ఉన్న 9 మునిసిపాలిటీలకు 1995 లో ఎన్నికలు జరుగలేదు. ఆ రోజు నుండి నేటి వరకు ప్రభుత్వం ఏదో సాకు చూపిస్తూ వాయిదా వేసుకొంటూ వెళుతోంది. ఒక సందర్భంలో కీ.శే. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌కి, హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న 9 మునిసిపాలిటీలను కలిపి గ్రేటర్ హైదరాబాద్‌గా చేసిన పిదప ఎన్నికలు జరిపిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్' విషయమై ఇదే శాసనసభలో సుదీర్ఘమైన చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వానికి అనేక సూచనలు చేశాము. గ్రేటర్ హైదరాబాద్ అనేది అసంభవమని, సాధ్యపడదనీ, రాజ్యాంగపరంగా అనేక ఇబ్బందులు ఉన్నాయని చెప్పడం జరిగింది. రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ టి. దేవేందర్‌గౌడ్ గారు మేడ్చల్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆనాడు అన్న మాటలను ఇప్పుడు గుర్తు చేస్తున్నాను. సిక్స్ పాయింట్ ఫార్ములా అడ్డు వస్తుందని చెప్పాము. హైదరాబాద్ ఫ్రీజోన్. రంగారెడ్డి జిల్లాలో ఉన్న 9 మునిసిపాలిటీలు గ్రేటర్ హైదరాబాదులో కలిపితే ఉద్యోగాల భర్తీ విషయంలోనూ, ప్రమోషన్స్ విషయంలోనూ అనేక రకాలైన అన్యాయాలు జరుగుతాయనే అందువల్ల అలా చేయడానికి వీలు లేదనీ, ఇది ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఆదేశం కాబట్టి మీరు దీనికి పూనుకోవడం మంచిది కాదని మేము స్పష్టముగా చెప్పాము. బొంబాయిలో కోటి జనాభా ఉంది. అదనంగా రెండు మునిసిపల్ కార్పోరేషన్‌లు ఉన్నాయి. కలకత్తాలో ఉన్నాయి. పాలనాపరంగా సాధ్యం కాదు. హైదరాబాద్ నగరానికి పోలీస్ కమీషనర్ ఉండగా, రంగారెడ్డి జిల్లాకు ఎస్.పి. ఉన్నారు. ఈ విధంగా చూస్తే పాలనాపరమైన ఇబ్బందులే కాక, పెద్ద జనాభా ఉన్నప్పుడు సివిక్ అమెనిటీలు ప్రొవైడ్ చేయడం కూడా సాధ్యం కాదు.

శ్రీ వి. కృష్ణయాదవ్:- స్పీచ్ ఇస్తున్నారండీ...

(అంతరాయం)

ఛైర్ పర్సన్:—ఎజెండా చాలా ఉంది. ముగించండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:—ఆ నాడు ప్రభుత్వం దీనిని నిశితంగా పరిశీలించిన తరువాత మొదట హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్, 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిపిస్తామని అన్నారు. తరువాత 1997న ఎన్నికలు జరిపించడానికి ప్రయత్నాలు చేయమని, ఏర్పాట్లు చేయమని ఆదేశాలు ఇచ్చింది. 6–1–98న మునిసిపల్ కార్పోరేషన్‌కి, వార్డ్సు పునర్వ్యవస్థీకరణ చేసి రిజర్వేషన్ నిర్ణయం చేసి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి, 9 మునిసిపాలిటీలకు ఎన్నికలు జరపమని ఒక లేఖ ప్రభుత్వం వ్రాయడం జరిగింది. 4–4–1998న మరల మరోలేఖ ప్రభుత్వం వ్రాస్తూ జిల్లాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు వెళుతున్నాయనీ ప్రస్తుతం ఎన్నికలు నిర్వహిస్తే ఆ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుందని అందువల్ల ఎన్నికలు సాధ్యం కావని అన్నారు. ఆ మరుసటి రోజున క్యాబినెట్‌లో చర్చించి గ్రేటర్ హైదరాబాద్ చేయాలన్న తలంపు ఉంది కాబట్టి ఎన్నికలు జరుపడానికి సాధ్యం కాదని చెప్పారు. ఎన్నికల కమిషన్....

ఛైర్ పర్సన్:—ప్రశ్న చేయండి. మీరు మెన్షన్ చేసి ఆ కాగితాలు ఇవ్వండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:—అధ్యక్షా, ఇది రాష్ట్రానికి క్యాపిటల్ సిటీ. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చారు. తేదీలు ప్రకటించారు. నామినేషన్ తేదీలు కౌన్టింగ్ తేదీలు ప్రకటించారు. కోడ్ ఆఫ్ కాండక్ట్ తదితర విషయాలపై అన్ని పార్టీల వారిని పిలిపించి చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిమిషానికో మాట గంటకో మాట మార్చేసి హైదరాబాద్.........

శ్రీ సి. కృష్ణయాదవ్:—అధ్యక్షా, ఏమిటిది..... ఎంతసేపు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:—ఇది జీరో అవర్. ప్రజలకు సంబంధించిన విషయం ఇది. త్రాగడానికి నీరు లేక ప్రజలు సతమతమౌతున్నారు. కృష్ణయాదవ్ గారు మీరు అర్థం చేసుకోండి. గంటలు,గంటలు మీరు మాట్లాడుతారు. ప్రజలకు సంబంధించిన విషయాలు శాసన సభలో ప్రస్తావించేప్పుడు మీకు మింగుడు పడకపోతే ఎట్లా?....

(అంతరాయం)

రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేయడానికి ఒకసారి గ్రేటర్ హైదరాబాద్‌నీ, మరొకసారి మరొకమాట మారుస్తున్నారు. ఎన్నికలు జరుపడానికి ఎన్నికల కమీషన్ లెటర్ వ్రాసిన తరువాత.....

ఛైర్ పర్సన్:—మినిష్టర్‌గారు, సమాధానం చెబుతారా ?

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:—మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు....

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:-నేను పూర్తి సమాచారం చెప్పనేలేదు.

(అంతరాయం)

ఛైర్ పర్సన్:-మీరు మెన్షన్ చేయాలండీ...

శ్రీ ఎం. కోదండరెడ్డి:-అన్ని రాజకీయ పార్టీలను ఎలక్షన్ కమీషన్ పిలిపించింది. వారికి ఉన్న ఇబ్బందులను చెప్పింది. మా దగ్గర ఈ కాగితాలు ఉన్నాయి. శాసనసభ జరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఒక ప్రకటన చేయాల్సిన అవసరం ఉంది. మీరు ఎన్నికలను ఎందుకు పోస్ట్‌పోన్ చేస్తున్నారు. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కి, దాని చుట్టుపక్కల ఉన్న 9 మునిసిపాలిటీలకు.......

(అంతరాయం)

12.30 మ. ఛైర్ పర్సన్:- కోదండరెడ్డిగారూ, మీరు కోపరేట్‌చేయాలి. Otherwise, It would be very difficult. ప్రతి సభ్యుడూ ప్రజలకు సంబంధించి చెపుతాడు. అందరూ చెప్పాల్సి వుంది. మీకు అవకాశం యిస్తే, యిచ్చారంటారు ఇవ్వకపోతే యివ్వలేదంటారు. This is not the way. Please conclude.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేడం, ఈ గ్రేటర్ హైదరాబాద్ వస్తే, రాజ్యాంగ నిబంధనలకు యిబ్బంది వస్తుంది. మునిసిపల్ కార్పొరేషన్స్‌కు ఎన్నికలు జరిపేందుకు తేదీలను ప్రకటిస్తారా? ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, ఆఫీసర్ల అధికారానికి, పెత్తనానికి తిలోదకాలు యివ్వాలంటే ఈ ఎన్నికల అవసరం ఎంతైనా వుంది. దానిని గూర్చి చెప్పమనండి.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పిన సూచనలను నోట్‌చేసుకున్నాము. గ్రేటర్ హైదరాబాదు చేసేప్పుడు తప్పకుండా వారి సలహాలను తీసుకుంటాము. ఇబ్బందులు వుండేట్లయితే వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

పి. జనార్ధన్‌రెడ్డి:- ఎలక్షన్స్ పెడతారా లేదా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీరు ఎందుకు భయపడుతున్నారు?

Sri Asaduddin Owaisi:- Let them conduct election. This is against Six Point Formula.

Chair Person:- Please resume your seats.

శ్రీ కె. రామకృష్ణ:- రాష్ట్రంలో లక్షలాది, వేలాదిమంది చేనేత కార్మికులున్నారు వారు తాము పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ దృష్టికి తెచ్చేందుకు ప్రదర్శనగా యిక్కడకు రావడం జరిగింది. వారి యిబ్బందులను, సమస్యలను గమనించి మంత్రిగారు స్పష్టమైన సమాధానం యివ్వాల్సిందిగా కోరుతున్నాను. ప్రత్తి రైతులలాగానే వీరుకూడా చాలా యిబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు వారు యిక్కడికి వచ్చారు. ముఖ్యంగా వారికి ఐడింటిటీ కార్డులను యివ్వవలసిందిగా అడుగుతున్నారు.

(కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులనుంచి అంతరాయం)

ఛైర్‌పర్సన్:- ఇలా అయ్యేట్లయితే దానిని బి.ఎ.సిలో డిస్కస్ చేయవలసి వుంటుంది. మీరు మాట్లాడిన తరువాత, ఇంకా ఎవరినీ మాట్లాడకుండా చేయడం మంచి పద్ధతికాదు. ఇతర సభ్యులను అబ్‌స్ట్రక్ట్ చేయడం మంచిది కాదు.

శ్రీ కె. రామకృష్ణ:- మేడం, వ్యవసాయరంగం తరువాత దేశంలో లక్షలాది కుటుంబాలు చేనేత రంగంలో వున్నారు. వారు ఈనాడు వారి సమస్యలను తెలిపేందుకు ప్రదర్శన నిర్వహిస్తూ అసెంబ్లీవద్దకు వచ్చారు. వారంత తమకు ఐడింటిటీ కార్డులు కావాలంటున్నారు. అలాగే ఐ.ఎ.వై. స్కీము హరిజన, గిరిజనులకు మాత్రమే వర్తింపబడు తోందని, దానిని తమకు కూడా అంటే బి.సిలకు కూడా వర్తింపచేయాలని కోరుతున్నారు. నాబార్డ్ వారు ఐ.ఎ.వై. క్రింద 26 వేలు, 20 వేలు రూపాయలు యిస్తున్నారు. దానిని వీరికి కూడా వర్తింపచేయాల్సిందిగా కోరుతున్నారు. అలాగే వారు తీసుకున్న అప్పులకు వడ్డీలను రద్దు చేయాలి. కనీస వేతనాలను ఏర్పాటు చేయాలి. అలాగే 60 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు 250 రూపాయల చొప్పున వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలి. చేనేత కార్మికులకు మార్కెట్ సదుపాయాలు కల్పించవలసిందిగా కూడా కోరుతున్నారు. ఈ విషయమై ఈ మధ్య ముఖ్యమంత్రిగారు క్యాబినెట్‌లో చర్చించారు. అదేవిధంగా ఆప్కో వారికి 20 కోట్ల రూపాయలను శాంక్షను చేయాలని, తద్వారా ఆప్కోవారు చేనేత కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండు చేస్తున్నారు. రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ కార్మికుల నిమిత్తం బడ్జెటులో 100 కోట్ల రూపాయలను కేటాయించి వారికి, చేనేత రంగానికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయమై మంత్రిగారు స్పష్టమైన సమాధానం యివ్వాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.క్రిష్టప్ప:- ఐడింటిటీ కార్డులు యివ్వడం పట్ల రెండు రకాల ఒపీనియన్స్ వినిపిస్తున్నాయి. అందులో కొందరు వీటివల్ల ఉపయోగం వుండదనీ, కొందరు ఉపయోగం వుంటుందనీ అంటున్నారు. కనుక ఇస్తేబాగుంటుందా? లేదా అన్న ఆలోచన వుంది. పాస్‌బుక్స్ అడుగుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- మంత్రిగారు చెప్పేది ఎలా వుందంటే, కోడిగుడ్డంత బంగారం లేని కొంపేలేదన్నట్లుగా వుంది. పనిలేక బాధపడుతున్నారు, పనులు యిప్పించండి. లేకపోతే అప్పయినా యిప్పించండంటే మీరు యిలా మాట్లాడటం న్యాయం కాదు. అప్పిచ్చే పరిస్థితి లేదంటున్నారు. సబ్సిడీ అయినా యివ్వండి.

శ్రీ ఎన్. క్రిష్ణప్ప:- ఈనాడు ఆప్కోలో రిబేటు 10 శాతం నుంచి 20 శాతం పెంచాము. ఆప్కో వారికి కూడా ఐ.ఎ.వై. స్కీము యివ్వాలంటున్నారు. హరిజనులకు, గిరిజనులకే కాకుండా వీరికి కూడా కావాలంటున్నారు. దీనిగూర్చి సెంట్రల్ గవర్నమెంటు గైడ్‌లైన్స్‌లో వుంది. వీరికి కూడా అమలు చేయవచ్చు. అయితే నిబంధనల ప్రకారం బిలో పావర్టీ లైను ప్రకారం కలెక్టరుగారికి తెలియజేసి, ఆ సర్టిఫికెట్‌ను ఎం.ఆర్.ఓ. ద్వారా పొంది, దానిని కలెక్టరుగారికి పంపినట్లయితే వారికి కూడా ఈ స్కీము తప్పకుండా అమలు చేయబడే అవకాశం వుంది. వారు ముందు అప్లయ్ చేసుకోవాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఇంప్లిమెంటు చేస్తున్న స్కీము యిది. ఇందులో కోపరేటివ్ సొసైటీలకు, బయటివారికి కూడా యివ్వవలసిందిగా కోరుతూ సంబంధిత కేంద్ర మంత్రిగారికి ముఖ్యమంత్రిగారు రాశారు. ఉత్తర్వులు వచ్చిన తరువాత వాళ్ళకు దానిని వర్తింపచేస్తాము. నాబార్డ్ ద్వారా బ్యాంకులు ఋణాలు యిస్తున్నాయి. అది టి.డి.పి. ప్రభుత్వం వచ్చిన తరువాతే యిస్తున్నారు. వెబ్‌స్టెడ్ వారికి కూడా బ్యాంకులు 20,800 రూపాయలు యిస్తే, అందులో కార్మికుడు 5,200 రూపాయలు ముందుగా భరించాల్సి వుంది. హౌసింగ్ స్కీము అన్నది ఎం.ఎల్.ఏల ద్వారా ఇంప్లిమెంటు చేస్తున్నాము. మీ మీ ప్రాంతాలలో ఈ స్కీమును సంబంధిత సొసైటీలకు అమలు చేస్తూ గృహాలను కట్టించేందుకు ఎటువంటి ఇబ్బంది లేదు. మీరు కూడా ఇంప్లిమెంటు చేసుకోవచ్చు.

జనతా వస్త్ర ఉత్పత్తి అన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన స్కీము ఆ రెండూ కలిపి సబ్సిడీ యిచ్చేవి. ఇప్పుడు ఆ స్కీము రద్దు చేయబడింది. పునఃప్రవేశ పెట్టే ఆలోచన లేదు. ఇంకా ముఖ్యమైన డిమాండ్స్ ఏమైనా వుంటే ఆఫీసుకు వస్తే చెపుతాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- మంత్రిగారి మాటలు ఇందాక చెప్పినట్లు కోడిగుడ్డంత బంగారం లేని ఇల్లున్నదా న్నట్లు వున్నాయి. అందరూ బాగా బ్రతుకుతున్నారంటున్నారు. ఆకలి చావులు చస్తున్నారనుకోవడంలేదు. అదే వచ్చిన పంచాయతీ.

శ్రీ ఎన్. క్రిష్ణప్ప:- రాష్ట్రంలో చేనేత కార్మికులకు సమస్యలు చాలా వున్నాయి. అందువల్లనే ఎన్నో స్కీములు యిచ్చి, కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం జరుగుతోంది. వారిని ఎంకరేజ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా వీరి విషయమై స్పందించి, ఒక సమావేశం ఏర్పాటు చేసి చేనేత కార్మికులను ఆదుకునేందుకు, వారి సమస్యలను పరిష్కరించడానికి ఆలోచన చేస్తున్నారు. అందుకోసం ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. తప్పకుండా అన్ని పార్టీల నాయకులతో చర్చించి చేనేత కార్మికుల డిమాండ్లను పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

12.40 మ. మీ పార్టీలకు చెందిన చేనేత కార్మికుల నాయకులను తీసుకొనివస్తే, వాళ్ల డిమాండ్సును పరిశీలించి రాబోయే రోజుల్లో చేనేత కార్మికుల శ్రేయస్సు కోసం ఏవిధమైన నిర్ణయాలు తీసుకోవాలనేటువంటి ఆలోచనతోటే ఉన్నాము. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం ఆర్టిజాన్స్‌కోసం 100 కోట్ల రూపాయలు బడ్జెటులో పెట్టడం జరిగింది. చేనేత కార్మికుల శ్రేయస్సు కోసం ఖర్చు పెట్టడం జరుగుతుంది. మీరు ఇచ్చేటటువంటి సలహాల మేరకే ఖర్చు పెట్టడం జరుగుతుంది అని ఈ సభ ముఖంగా తెలియచేస్తున్నాను. ఆప్కోకూడా ఇబ్బందులలో వుంది. 20 కోట్ల రూపాయలు కావాలని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ఇది కూడా పరిశీలనలో వుంది. తప్పకుండా ఆప్కోను కాపాడటానికి ప్రయత్నం చేస్తాము.

ఎన్. రాఘవరెడ్డి:-అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి పోస్టు గ్రాడ్యుయేటు డాక్టర్సు అందరు సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు ఒకసారి స్టైఫండు పెంచుతామని 1988లో ఒక జి.ఓ. ఇచ్చింది. 1997 వరకు ఇచ్చారు 1998 నుంచి మానివేసింది. ప్రభుత్వం మానివేసింది కాని ధరలు మాత్రము పెరుగుతున్నాయి. వాళ్ళు భరించలేని పరిస్థితులో ఉన్నారు. కనీసం తిండి అయినా ఉండాలని కదా అనేటటువంటి పరిస్థితిలోకి వచ్చారు. అందుకని సమ్మె జరుగుతావుంటే రోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి సంవత్సరం తమయొక్క అడ్మిషన్సుకు, పరీక్షలకు ఒక తేదీ అనేది ఉండాలి. వాళ్ళ ఇష్టం వచ్చినట్లు ఒక నెల ముందుకు రెండు నెలలు వెనుకకు వుండవద్దు. దాని వల్ల పరీక్షలు ఎప్పుడు వస్తాయో తెలియకుండా అయోమయంలో ఉంటున్నది. 15 శాతం జి.ఓ. ఏదైతే వున్నదో దానిని యదాతథంగా అమలు జరపండి. డిప్లమో హోల్డర్సుకు ఒక సంవత్సరం తగ్గించండి. మిమ్మలను పదే, పదే విజ్ఞప్తి చేశారు. వాళ్ల సమ్మెను దయతో పరిష్కరించి రోగులు అవస్థలను తప్పించండి. నేను ఉస్మానియా ఆసుపత్రిని నిన్న, మొన్న సందర్శించినాను. రోగులు చాలా అవస్థలు పడుతున్నారు. కేవలం ప్రొఫెసర్సు మాత్రమే చేయాలంటే అది ఇబ్బందిగా ఉంటుంది. ఆ విషయం గమనించండి. ప్రభుత్వం చప్పుడు చేయకుండా కూర్చొంటే ఉపయోగం లేదు. దయచేసి వెంటనే పరిష్కారం చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, జూనియర్ డాక్టర్సు స్ట్రైక్ ఉన్నారు. వారు నోటీసు ఇవ్వకుండా స్ట్రైకు పోవడం మంచిది కాదు అండి. నన్ను కలిస్తే 4, 5 రోజులో కన్సిడర్ చేస్తామని చెప్పాను. వాళ్ళు డెప్యూటీ సెక్రటరీకి నోటీసు ఇచ్చామని చెప్పారు, అది మంచిది కాదు. వాళ్లను వెంటనే జాయిన్ కమ్మని చెప్పండి. గతంలో జి.ఓ. ఇచ్చినట్లు వాస్తవం. ఆ జి.ఓ. అమలు చేయాలంటే కొద్దిగా ఇబ్బందికరంగా వుంది. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి 15 శాతం పెంచుకుంటు పోతే సివిల్ అసిస్టెంట్ సర్జెన్ కంటే జీతాలు ఎక్కువ ఇచ్చే పరిస్థితి వస్తుంది. అది కొంచెము పరిశీలిస్తున్నాము. వాళ్లతో మా సెక్రటరీగారు మాట్లాడుతున్నారు. ఈ రోజు కూడా మాట్లాడడం జరుగుతావుంది. వెంటనే డ్యూటీలో జాయిన్ అవమనండి, వాళ్ల యొక్క సమస్యలు పరిష్కారం చేస్తాము. వాళ్లను పిలిచి చర్చలు జరుపుతాము పరిష్కరిస్తామండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-అధ్యక్షా, ఈ నెల 12వ తేదీ రాత్రి 8 గంటలకు నా నియోజక వర్గంలోని జేబాబాగ్ సమీపంలో మిలన్ టాకీస్ ఉంది అక్కడ ఆర్.టి.సి. బస్సు నెం."5" ఎం. (బస్సు నెం. 2233, కంటోన్మెంట్) వేగంగా వచ్చి ఇద్దరు దళితులను చంపడం జరిగింది. ఆ దళితుల్లో ఒకరు ఆర్. కన్నయ్య ఇతనికి తల్లి, భార్య ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు. మరో అతను హనుమంతుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీళ్ళ హమాలి పని చేసుకొని బ్రతుకుతున్నారు. రోజుపని చేస్తున్నా కానీ వాళ్ళయొక్క కుటుంబాన్ని పోషించలేక పోతున్నారు. అటువంటి పరిస్థితులలో ఆర్.టి.సి. బస్సు వేగంగా వచ్చి వీళ్ళను చంపడం జరిగింది. డ్రైవర్, కండక్టరు ఎక్కడ ఉన్నది ఇంతవరకు తెలియడం లేదు. డ్రైవర్ మెహదీపట్నం డిపోలో డ్యూటీ దిగిపోయేటప్పుడు బస్సు మీద పడిన రక్తం మరకలు కడిగి వేసి ఆర్.టి.సి. అధికారులకు చెప్పక, పోలీసు రిపోర్టు ఇవ్వకుండా ఆ రకంగా మోసం చేసాడండి. ఇది గమనించ వలసిన విషయం. డ్రైవర్ కండక్టరు ఈ విషయం అధికారులకు తెలపనందున పోలీసులకు రిపోర్టు చేయనందున వాళ్ళను సస్పెండు చేయాలి. వాళ్ళను ఎక్కడ పెట్టినారో తెలియడం లేదు. వాళ్ళను హత్యా ప్రయత్నం క్రింద కేసు బుక్ చేయాలి, వాళ్ళను అరెస్టు చేయాలి. చనిపోయిన వారికి ఒక్కొక కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మీ ద్వారా అశోకగజపతిరాజు గారికి మనవిచేస్తున్నాను.

శ్రీ అశోక గజపతిరాజు:-అధ్యక్షా, వారి నమ్మకాన్ని ఉల్లంఘించమండి. నోటు చేసుకొన్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఉర్దూకు న్యాయం చేస్తున్నదనే మాటి మాటికి ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. 8 జిల్లాల్లో ఉర్దూను రెండవ భాషగా చేసినారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వాళ్ళు పాలిటెక్నిక్ ఎంట్రెన్సు ఎగ్జామ్ అప్పుడు ఇంగ్లీష్ మీడియం వాళ్ళకు ఇంగ్లీష్‌లో పేపర్సు ఇస్తున్నారు. తెలుగు మీడియంవాళ్ళకు తెలుగులో పేపర్లు ఇస్తున్నారు. ఉర్దూ మీడియం వాళ్ళకు ఉర్దూలో పేపర్లు ఇవ్వడంలేదు. వాళ్ళు సమాధానం వ్రాయాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. స్టేటు బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వాళ్ళకు 15-4-98 నేను ఒక లెటరు వ్రాసాను. 26వ తారీఖున వాళ్ళకు పరీక్షలు ఉన్నాయి. ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉర్దూలోనే పేపర్లు ఇవ్వాలని మీ ద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.వి. రత్నయ్య:- అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం నోటు చేసుకొన్నాను. వెంటనే తగు చర్యలు తీసుకొంటాను. డిపార్టుమెంటుకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

12·50 మ· Sri Asaduddin Owaisi:- Madam Chairperson, this issue pertains to the Hon'ble Minister for Revenue. An exercise has been ordered by the State Government whereby the Revenue Divisional Officers are directed to conduct survey in each Parliamentary constituency including Assembly constituency and submit a report to the State Government in turn to forward the same to the Central Government. This is in relation to the 33% reservations to women which is still pending in the Parliament. Hopefully we are awaiting it. My party is not against that bill. But, at the same time what we want is that reservations should also be given to the minority community as they are Socially and economically backward. These Revenue Divisional Officers are specially directed by the Hon'ble Minister for Revenue to conduct a survey in such a manner that the Hyderabad Parliamentary Constituency should be reserved for women. In this connection, I request the Government not to close the doors of the Parliamentary Democracy in such a vast country like India. Because, once you close the doors of it, then the people of minority community have to come on the street to ventilate their grievances. When you have ordered a survey for Hyderabad Parliamentary Constituency, at the same time, why do not you conduct the surveys for other constituencies like, Secunderabad, Nagarkurnool, Siddipet etc. Hyderabad Parliamentary Constitunecy is the only constituency in Andhra Pradesh where more than 40% to 50% muslims are living. You cannot take away the rights of our people. It is totally wrong. It is against natural justice. Don't close the doors of Parliamentary democracy. If you do like that, the consequences will be draconian. Still you have the time to take back your Orders.

Sri P Ashoka Gajapathi Raju:- Reservations and delimitations will be done by the Government of India on the basis of census and the State Government has nothing to do in that regard.

Sri Asaduddin Owaisi:- Express Orders have been given by the State Government to the R.D.Os to conduct surveys.

Sri P. Ashoka Gajapathi Raju:-Let us not create a bogey of it. The survey has to be done only by the Central Government. Census is the legal document. We will look into the matter.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:-మహిళలకు వారి పార్టీ వ్యతిరేకమా? అసలు ఎమ్.ఐ.ఎమ్ లో మహిళలే ఉండరా? ఇదెక్కడి అన్యాయం? మహిళలకు వ్యతిరేకంగా మాట్లాడితే ఎట్లా? 1991 సెన్సెస్ ప్రకారము జరుగుతుంది, స్టేట్ గవర్నమెంట్‌కు కూడా పవర్స్ లేవు.

Sri Asaduddin Owaisi:- We are not against women. The Government have issued express orders to conduct survey. It is against the Principle of natural justice.

Sri T. Devender Goud:- The doubts expressed by Sri Asaduddin Owaisi are totally baseless. We are not competent enough to direct any of our Officers with regard to that survey. As expressed by him, if there are any such Orders, I request him to pass on to me, I will take appropriate action against the concerned officials.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మేడమ్, ఇది కర్నూలు జిల్లా కల్లూరు మేజర్ పంచాయతీకి సంబందించినది. దాదాపు 20 సంవత్సరాలుగా అక్కడి పంచాయతీకి సంబంధించిన స్థలంలో 72 మంది కటుంబాలు గుడిసెటు వేసుకొని నివశిస్తున్నారు. వారి సర్వే నంబర్లు:54/11547/548/549/550. ఈ స్థలాల్లో ఉంటున్నవారు 1995లో అప్పటి జాయింట్ కలెక్టర్ సతీష్‌చంద్రగారికి ఆ స్థలాలను రెగ్యులర్జైజ్ చేయమని విజ్ఞప్తి చేసుకున్నారు. దీనిపై సతీష్‌చంద్రగారు ఎమ్.ఆర్.ఓ. అశోక్ కుమార్‌గారికి లెటర్ వ్రాయడం జరిగింది. ఇది పంచాయతీకి సంబంధించిన స్థలం కాబట్టి పంచాయతీవారు యాక్సెప్ట్ చేస్తే ఇవ్వవచ్చని వారు తెలియచేశారు. 16-11-95వ తేదీన జరిగిన పంచాయతీ మీటింగ్‌లో గ్రామ సర్పంచ్ ఈ విషయాన్ని ఒప్పుకోవడం జరిగింది. దాని ప్రకారము లేఅవుట్ చేయడం అర్హిదారులను గుర్తించటం జరిగింది. దాని తరువాత కల్లూరు మండలాధ్యక్షుడు, అదేవిధంగా ప్రస్తుత మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఎస్. దనారెడ్డి అనే వ్యక్తి ఈ స్థలాన్ని పేదవారికి ఇవ్వనీయకుండా ప్రయత్నిస్తున్నారు. అక్కడ ఎస్.సి., బి.సి., మైనారిటీలకు చెందిన పేదవారు, రోజూ కూలీపని చేసుకునేవారు జీవితం గడుపుతున్నారు. వారికి సంబంధించిన ఈ 72 కుటుంబాలకు ఈ స్థలం ఇవ్వకుండా చేసేందుకు అతను ప్రయత్నిస్తున్నాడు. ఈ విషయంలో ధనారెడ్డిపైన, ఇతనికి సంబంధించిన వ్యక్తుల మీద అప్పటి జాయింట్ కలెక్టర్‌గారు కేసు బుక్ చేశారు. అధికారపార్టీకి చెందిన మరికొంతమంది వీరి మీదికి వెళ్ళి వీరికి అనేక రకాల ఇబ్బందులు

పెట్టారు. డి.పి.ఓ., డి.ఎల్.పి., ఎమ్.ఆర్.ఓ. అశోక్ కుమార్‌కు లంచాలు ఇచ్చి తొక్కిపెట్టడానికి అనేక ప్రయత్నాలు చేశారు. సతీష్‌చంద్రగారు ట్రాన్స్‌ఫర్ అయి వేరొకరువచ్చి కొన్నాళ్ళు తిరగకుండా వారు కూడా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. 5వ జన్మభూమిలో, నవంబర్ 1997లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆర్.డి.ఓ. గారు వారికి మరలా శాంక్షన్ చేయటం జరిగింది. తరువాత వచ్చిన ఇద్దరు ఎమ్.ఆర్.ఓ.లు, ఆర్.డి.ఓ. గారు, కలెక్టర్‌గారు నవంబర్, 1997లో జి.ఓ.ఎమ్.ఎస్. నం. 508 క్రింద రెగ్యులరైజ్ చేయమని మరలా ఆర్డర్స్ ఇచ్చారు. అయితే వ్యవహారం మరలా మొదటకు వచ్చింది. రెండుసార్లు వారికి శాంక్షన్ ఆర్డర్స్ వచ్చినప్పటికి స్థలం ఇవ్వకుండా తొక్కిపెడుతున్న ధనారెడ్డి వర్గంపై ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు. ప్రధానంగా ఇక్కడ గమనించాల్సింది ఏమంటే 69.97 ఎకరాల పంచాయతీ భూమిని వారు ఆక్రమించుకొని కోట్ల రూపాయలకు అమ్ముకోవటం జరుగుతోంది. ఈ భూకుంభకోణాల మీద ప్రభుత్వం యాక్షన్ తీసుకోలేదు. ఇతని కారణంగా ఇద్దరు ఎమ్.ఆర్.ఓ.లు పి. హేమంత్‌సాగర్, డి.సి. దత్తాత్రేయులు నెలలోగా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఆ పేదవారికి న్యాయం జరగడంలేదు. కలెక్టర్‌గారి వద్ద ఉన్నటువంటి ఆర్డర్స్ తొక్కిపెట్టడానికి అతను తన వ్యక్తిగతమైన, రాజకీయమైన పలుకుబడిని ఉపయోగించి వారికి అన్యాయం చేస్తున్నాడు. 20 సంవత్సరాలు నివాసం ఉన్నవారికి పట్టాలు ఇవ్వనీయకుండా అతను తొక్కిపెడుతూంటే ప్రభుత్వం ఏవిధమైన యాక్షన్ తీసుకోలేదు. తరువాత ఈ భూమి పబ్లిక పర్పస్ క్రిందికి వస్తుందని వారు పెట్టారు. దీనిపై ఎంక్వయిరీ వచ్చింది. అందులో ఈ భూమి పబ్లిక్ పర్పస్‌కు సంబంధించినది కాదు. ఇండ్ల స్థలాలకు సంబంధించినదని తేలింది. అక్కడ ఉన్నటువంటి స్థలం మూడు విభాగాలుగా ఉంది.

ఛైర్‌పర్సన్:-త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-అలాగే మేడమ్. పబ్లిక్ పర్పస్ క్రింద అనేది కేవలం వారు సృష్టించారు. అది కూడా కాదని, ఇండ్ల స్థలాలకు సంబంధించినదని కలెక్టర్‌గారు, ఆర్.డి.ఓ. గారు తీర్మానం చేశారు. అనేకమంది అధికారులు ట్రాన్స్‌ఫర్ అవుతున్నారే తప్ప పేదవారికి న్యాయంజరగటంలేదు. మినిష్టర్‌గారు దయచేసి వెంటనే స్పందించి ఆ పేదవారికి గుడిసెలు ఇప్పించాలని కోరుతున్నాను.

1.00 మ. శ్రీ మసాల ఈరన్న:-మేడమ్, ...

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-మేడమ్, మీరు పక్షపాతం చూపించడం సమంజసంగా లేదు. నేను పూర్తి చేయకముందే ఇతరులకు అవకాశమిస్తున్నారు.

ఛైర్‌పర్సన్:-మీరు స్పీచెస్ ఇస్తూంటే ఎలా. ఇప్పటికే 15 నిమిషాలు తీసుకున్నారు. జీరో అవర్‌లో కేవలం మెన్షన్ చేయాలి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను కంప్లీట్ చేయనవసరం లేదా? దానిపై మంత్రిగారు సమాధానం చెప్పవలసి ఉంది.

ఛైర్‌పర్సన్:-ఇంకా ఎంత టైం తీసుకుంటారు. త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-ఇది మంచి పద్ధతి కాదండి. ఇలా పార్షియాలిటీ చూపించకండి.

ఛైర్‌పర్సన్:-సరే, త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-20 సంవత్సరాలుగా ఉన్న గుడిసెవాసులు ఒక వ్యక్తి రాజకీయాలవల్ల నష్టపోతున్నారు కాబట్టి అప్పటి జాయింట్ కలెక్టర్ శ్రీ సతీష్‌చంద్ర గారు ఇచ్చిన రిపోర్టుమీద చర్యలు తీసుకొని ఆ గుడిసెవాసులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:-మేడమ్, వారు "వార్త"పత్రికలో వచ్చిన రిపోర్టు కూడా పంపించారు. నేను దానిని చూశాను. వారు చెప్పిన అంశాలన్నీ పరిశీలించి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ మసాల ఈరన్న:-అధ్యక్షా, నేను బోగస్ విషయాలను అసెంబ్లీలో మనవి చేయను.

(సభలో నవ్వులు)

నా నియోజక వర్గంలో 40 గడ్డివాములు దగ్ధమయ్యాయి. రైతులు పూర్తిగా నష్టపోయారు. పశువుల మేత కంప్లీట్‌గా దగ్ధమయింది. 7వ తారీఖున అగ్నిప్రమాదం జరిగింది. ఆ రోజున నేను ఇక్కడే ఉన్నాను. ఫైర్‌స్టేషన్ వారు 12 మంది ఉండి కూడా మంటలను ఆర్పడంలో విఫలమయ్యారు. రెచ్చిపోయిన ప్రజలు వారిని కొట్టబోయారు. నేను ఎం.ఆర్.ఓ. తో మాట్లాడాను. దాదాపు నాలుగు, ఐదు లక్షల రూపాయల నష్టం జరిగింది. నేను కలెక్టర్ గారితో మాట్లాడితే ఆ నష్టపరిహారాన్ని తాను ఇవ్వడానికి వీలు లేదని ప్రభుత్వాన్ని అడగమని చెప్పారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు, రెవిన్యూ మినిస్టర్ గారు, వ్యవసాయ శాఖ మినిస్టర్ గారు అందరూ ఉన్నారు. దగ్ధం అయిపోయిన వారికి నష్టపరిహారమివ్వాలని కోరుతున్నాను. ఇప్పటికే కరువు ఏర్పడింది. వారికి ఏమీ ఇవ్వకపోతే ఎన్నో ఇబ్బందులపాలవుతారు. వారు కర్నాటకనుండి 30 వేలు, 40 వేలు రూ.లు. పెట్టి తెచ్చుకున్నారు. పశువుల మేత లేక కబేళాలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. వారు దరఖాస్తు చేసుకున్నారు. ఎం.ఆర్.ఓ. గారి రిపోర్టు ఉంది. పత్రికల ప్రకటన కూడా ఉంది. వారికి నష్టపరిహారం ఇస్తే ప్రభుత్వానికి మంచి పేరు రాగలదు. దగ్ధమైన పశువుల మేతకు నష్టపరిహారమివ్వడానికి అధికారులు ఆ రిపోర్టు కావాలి, ఈ రిపోర్టు కావాలి చెప్పి జాప్యం చేస్తున్నారు. తక్షణమే ఒక్కొక్కరికి నాలుగువేలో, ఐదు వేలో ఆర్థిక సహాయం ఇచ్చే ఏర్పాటు చేయాలి. ఇటువంటి సందర్భాలలో రైతులను

ఆదుకునేందుకు ఒక జి.ఓ.ను జారీచేయాలి. ఇది రైతులకు సంబంధించిన విషయం కాబట్టి అందరు సభ్యులు కూడా దీనిని దృష్టిలో పెట్టుకుని స్పందించాలని కోరుతున్నాను. ఇది బోగస్ విషయం మాత్రం కాదని మనవి చేస్తున్నాను. ఇది సత్యమైన విషయం. న్యాయమైన విషయం. నేను ముఖ్యమంత్రి గారికి కూడా అడ్రెస్ చేశాను. వారికి ఆర్థిక సహాయం చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– మేడమ్ స్పీకర్, మసాలా ఈరన్న గారు ఇది బోగస్ విషయం కాదని మూడు సార్లు చెప్పడం చూస్తే నాకు అనుమానం వస్తున్నది. వారు రిపోర్టు ఇస్తే దానిని పరిశీలిస్తాను. ఆ సంఘటన ఫ్యాక్షన్స్ వల్ల జరిగిందా, యాక్సిడెంటల్‌గా జరిగిందా అన్న విషయం తెలియాలి. యాక్సిడెంటల్‌గా జరిగితే నష్టపరిహారం ఇవ్వబడుతుంది. నేను తప్పకుండా కలెక్టరు గారినుండి రిపోర్టు తెప్పించుకుని పరిశీలిస్తాను.

శ్రీ డి. అచ్యుతరామయ్య (ఇచ్ఛాపురం):– మేడమ్, ఇచ్ఛాపురంలో కంచిలి అనే మండలం ఉంది. ఆ కంచిలి సొసైటీలో రు. 1.20 కోట్లు అప్పులు ఇచ్చారు. దానిలో సుమారు రు. 35 లక్షల మేరకు బినామీ లోన్స్ తీసుకోవడం జరిగింది. ఆ విషయమై ఎంక్వయిరీ చేయడం కూడా జరిగింది. పేదవారి పేరుమీద బినామీ లోన్స్ ఇవ్వడం జరిగిందని ఎంక్వయిరీలో తేలింది. దానికి బాధ్యుడైన ఆ సొసైటీ ప్రెసిడెంట్‌పై యాక్షన్ తీసుకోవాలని ఎంక్వయిరీ ఆఫీసర్ రాయడం కూడా జరిగింది. కాని ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. యాక్షన్ తీసుకోకపోగా మళ్ళీ ఆ బినామీ సొసైటీకి లోన్స్ ఇస్తున్నారు. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేది ఏమంటే తక్షణమే పేద, బలహీనవర్గాల వారి పేరుమీద ఉన్న లోన్సును మాఫీ చేయాలని బినామీదారులు మీద తగిన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:– మేడమ్, నేను దీనిని నోట్ చేసుకున్నాను. ఈ విషయం సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ డి. అచ్యుతరామయ్య:–మేడమ్, ఆల్‌రెడీ ఎంక్వయిరీ కూడా అయిపోయింది. ఆ ఎంక్వయిరీ రిపోర్టు మీద యాక్షన్ తీసుకోవాలి.

ఛైర్‌పర్సన్:–నోట్ చేసుకున్నాను, సంబంధిత మినిస్టర్‌గారికి ఇంటిమేట్ చేస్తానని చెప్పారు కదా.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి):– మేడమ్ స్పీకర్, ఇది ఫారెస్టు ఎన్విరాన్‌మెంట్ మినిస్టర్ గారికి సంబంధించినది. మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే కాదు ఈ రోజు ప్రపంచం అంతా ఆందోళన పడుతున్న సమస్య ఇది. ఈ రోజు మన దేశంలో వాతావరణం కాలుష్యం రోజు రోజుకూ పెరిగిపోతున్నది. వాతావరణం కాలుష్యంతో ఎన్నో రోగాలు వస్తున్నాయి. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర

ప్రభుత్వం రెండూ కూడా ఈ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా అది రోజు రోజుకూ పెరిగిపోతూనే ఉంది. ప్రత్యేకంగా పట్టణ ప్రాంతాలలో, పారిశ్రామికవాడలలో ఈ కాలుష్యం చాల పెరిగిపోయి మానవులు భవిష్యత్తులో జీవించలేని ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతున్నది. మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఈ వాతావరణ కాలుష్యాన్ని ఏవిధంగా నివారణ చేయగలుగుతారని? ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో వాహనాలవల్ల వాతావరణం పూర్తిగా కాలుష్యమయిపోతున్నది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గానీ, ఆర్.టి.ఎ. వారు గాని ప్రయివేట్ వాహనాలను తనిఖీ చేసి సర్టిఫికెట్ ఇస్తున్నారు. కాని ప్రభుత్వ వాహనాల సంగతి దేవుడెరుగు. ఎందుకంటే ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణిస్తే ఆ పొగతో కళ్ళు మండుతున్నాయి. ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. ప్రయివేట్ వాహనాలను చెక్ చేస్తున్నారు కాని ప్రభుత్వ వాహనాలను, ఆర్.టి.సి. బస్సులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తనిఖీ చేయడం లేదు.

1.10
మ. ప్రైవేటు వాహనాల వాళ్ళు ఎప్పటికప్పుడు చెకప్ చేస్తుంటారు కాబట్టి పొల్యూషన్ ప్రాబ్లం కొంత మేరకు తగ్గుతుంది అయితే ప్రభుత్వ వాహనాలపై అసలు చెకప్ లేకపోవడం వల్ల యిది ప్రమాదకరంగా తయారు అయింది. మేము కొన్ని సూచనలు యిస్తాము. రాష్ట్రంలో కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుంది. దీన్ని నివారించడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలి. ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు, ఆర్.టి.సి. బస్సులను, ప్రభుత్వ వాహనాలను చెకప్ చేయాలని కోరుతున్నాను. ఈ విషయానికి సంబంధించి ఈ సభలో మూడు ప్రశ్నలు వచ్చాయి, చాలా సంతోషకరమైన విషయం, కాని ఒక్కదానికి కూడా సంతృప్తికరమైన సమాధానం రాలేదు. వారు యిచ్చిన రిపోర్టు చూస్తే, 1980 నుంచి 1990 వరకు యిచ్చారు 1989కు సంబంధించిన రిపోర్టును 1998లో ఈ హౌస్‌లో పెట్టారు. దీన్నిబట్టి చూస్తే, గవర్నమెంటుకు, పొల్యూషన్ కంట్రోలు బోర్డుకు ఈ విషయం పట్ల ఏమాత్రం శ్రద్ధ వుందో మనకు అర్థం అవుతోంది.

అధ్యక్షా మా నియోజకవర్గంలో సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటినుంచి వెలువడే బూడిద జంతువుల మీద, మనుష్యుల మీద పడడం వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. దీనికి సంబంధించి మనం ఒక హౌస్ కమిటీ కూడా వేయడం జరిగింది. రిపోర్టును సబ్‌మిట్ చేయడం కూడా జరిగింది. అయితే కమిటీ యిచ్చిన సూచనలను అమలు చేసినట్లు కనిపించడంలేదు. ఇండస్ట్రీస్ వల్ల కూడా కాలుష్యం పెరిగిపోతుంది. పరిశ్రమలు/కర్మాగారాలు విడుదల చేసే కెమికల్స్ వచ్చి "బుద్ధపూర్ణిమ" చెరువులో కలుస్తున్నాయి. దీనివల్ల ఆ ప్రాంతంలో పయనించేవాళ్ళు ఆ దుర్గంధాన్ని భరించలేక వ్యాధులపాలు అవుతున్నారు. కాబట్టి ఈ విధంగా సంభవిస్తున్నటువంటి కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ప్రభుత్వ వాహనాలు వదిలే పొగవల్ల ఏర్పడే కాలుష్యాన్ని ఏ విధంగా నిర్మూలిస్తారో ఈ సందర్భంగా జవాబు చెప్పవలసిందిగా కోరుతూ, మాట్లాడడానికి మీరు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:—మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు దామోదర్‌రెడ్డిగారు సుదీర్ఘంగా చెప్పిన విషయాలను నేను నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకునేందుకు గాను, ఈ విషయాన్ని సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళతానని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు):—మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేసేదేమంటే, మా గిరిజన ప్రాంతంలో ఈ సంవత్సరం ఏర్పడ్డ అనావృష్టివల్ల గృహ నిర్మాణానికి ఉపయోగించే గడ్డి దొరకనందువల్ల గృహ నిర్మాణాలకు చాలా ఇబ్బంది ఏర్పడింది. ప్రభుత్వపరంగా ప్రతి శాసన సభ్యుడు వెయ్యి గృహాలమేరకు మంజూరు చేసే అవకాశం వుంది. మిగతా ప్రాంతంలో ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి.లు వున్నట్లుగా కాకుండా మా గిరిజన ప్రాంతంలో నూటికి నూరు శాతం గిరిజనులే వున్నారు కాబట్టి అందరూ కూడా ప్రభుత్వం యిచ్చే గృహాలకు అర్హులవుతారు. ఏజన్సీ ప్రాంతమయిన మా ఏరియాకు వెయ్యిగృహాలుకాకుండా అదనంగా మరో రెండు వేల గృహాలను మంజూరు చేయవలసిందిగా గౌరవ ముఖ్య మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:—తగు చర్యలు తీసుకునే నిమిత్తమై గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

## అర్జీల సమర్పణ

శ్రీ కె. సుబ్బరాజు:—ఇది కోస్తా జిల్లాలో వున్నటువంటి న్యాయవాదులు మరియు క్లెయింట్స్ విజయవాడలో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ పెట్టు కున్నటువంటి పిటిషన్. గత కొన్ని సంవత్సరాలుగా ఈ డిమాండ్ వుంది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కూడా జరిగింది. కోస్తా జిల్లాల వారు ఎక్కడో నెల్లూరు నుంచి హైదరాబాదుకు రావాలంటే ఆర్థికపరమయిన ఆటంకాలు, యితర ఆటంకాలు ఎదురవుతున్నాయి. కాబట్టి విజయవాడలో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ఈ పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(పిటిషన్‌ను ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు):—అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే ఖమ్మం పట్టణంలో 'షాదీఖానా'కు స్థలాన్ని కేటాయించాలని ముస్లిం సోదరులు కోరుతున్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో యిచ్చిన విధంగా ఈ జిల్లాలో షాదీఖానాకు స్థలాలు యివ్వలేదు. కాబట్టి ప్రభుత్వం ఈ పిటిషన్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవలసిందని మనవి.

(పిటిషన్ ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు):- అధ్యక్షా, ఇది రెవెన్యూ మినిష్టర్ గార్కి సంబంధించిన విషయం. 1978లో ప్రొద్దుటూరు పట్టణంలో వీకర్ సెక్షన్స్‌కు కొంత స్థలం కేటాయించడం జరిగింది. అయితే ఆ స్థలాన్ని రైతు యివ్వకుండా దానిపై కోర్టుకు వెళ్ళాడు. ఈ బెనిఫిషియరీస్, సంబంధిత డిపార్టుమెంట్ అంతా కలసి రాష్ట్ర హైకోర్టును సమీపించారు. కోర్టుకూడా ఆ స్థలాన్ని వీకర్ సెక్షన్స్‌కు యివ్వాలని తీర్పు యిచ్చింది. తర్వాత ఆ రైతు సుప్రీంకోర్టుకు వెళ్ళాడు. సుప్రీంకోర్టు కూడా బెనిఫిషియరీస్‌కు తప్పకుండా ఆ స్థలాన్ని యివ్వాలని తీర్పునిచ్చింది. ఈ విషయానికి సంబంధించి ప్రభుత్వం కూడా ఒక ఉత్తర్వును జారీచేసింది. మొన్న 17వ తారీఖున రెవెన్యూ మినిష్టరుగారు మాట్లాడుతూ, యిళ్ళ నిర్మాణాలకు కేటాయించిన స్థలాన్ని వేరే సౌకర్యములకోసం యివ్వవలసిన అవసరం లేదని చెప్పారు. కావున దయచేసి ఈ పిటిషన్‌ను పరిశీలించి వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రికి ఒకటి వుంది. యిది కరీంనగర్‌కు 40 కిలోమీటర్ల దూరంలో వుంది. మూడు మండలాల ప్రజలు దీనిద్వారా సేవలు పొందుతున్నారు. అయితే శవాలను పోస్ట్‌మార్టం చేయాలనుకున్నపుడు హుజూరాబాద్ లేకపోతే కరీంనగర్‌కు తీసుకెళ్ళడానికి రెండు రోజుల సమయం పడుతోంది. ఆ లోపల శవాలు కుళ్ళిపోయి పోస్ట్‌మార్టానికి వీలు కాకుండా పోతున్నాయి. కాబట్టి 30 పడకల ఆసుపత్రిలోనే పోస్ట్‌మార్టం సౌకర్యాన్ని ఏర్పాటుచేసి ఆ ప్రాంత ప్రజల యిబ్బందులను తొలగించాలని కోరుతున్నాను.

(పిటిషన్ ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీ కె. రామకృష్ణ:- ఇది 'సొసైటీ ఫర్ ఇండియా డెవెలప్‌మెంట్' సంస్థవారు యిచ్చిన మెమోరాండమ్. రోడ్లను వెడల్పు చేసే కార్యక్రమంలో ప్రార్థనా మందిరాలు వున్నచోట ఈ రోడ్ వైడెనింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని, పట్టణాభివృద్ధి లేక నగరాభివృద్ధి జరగాలంటే ఈ ప్రార్థనా మందిరాలు వున్నచోట్ల కూడా రోడ్‌వైడెనింగ్ ప్రోగ్రామును చేపట్టాలని కోరుతున్నారు. కాబట్టి ఈ పిటిషన్‌ను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):-అధ్యక్షా, యిది వైద్య, ఆరోగ్య శాఖామంత్రిగార్కి సంబంధించిన విషయం. చిత్తూరు జిల్లా కలికిరి మండలంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి 10 సంవత్సరాల నుంచి పక్కా బిల్డింగ్ లేదు. పక్కా బిల్డింగ్ లేకపోవడం వల్ల రోగులకు అవసరమయితే పడుకోవడానికి చాలా యిబ్బంది ఏర్పడుతోంది. 10 సంవత్సరాల నుంచి పక్కా బిల్డింగ్ కావాలని కోరుతున్నారు. కాని యింతవరకు ఈ విషయంపై ప్రభుత్వం స్పందించలేదు. కాబట్టి దయచేసి ఈ మహల్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను·

(పిటిషన్‌ను ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీ ఎం·ఎ·గఫూర్ (కర్నూలు):– అధ్యక్షా, యిది 'రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాదు వారు పెట్టుకున్న పిటిషన్· యూనివర్సిటీలో రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని, ప్రత్యేకమయిన వర్గానికి ఈ విషయంలో అన్యాయం జరుగుతోందని ఈ పిటిషన్‌లో తెలియ జేశారు· కావున దీన్ని పిటిషన్ కమిటీకి రెఫర్ చేసి వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్ ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి):– ఇది అంగన్‌వాడీ వర్కర్స్‌కు సంబంధించిన విషయం· మన రాష్ట్రంలో 209 ఐసిడిఎస్ ప్రాజెక్టులున్నాయి· దీంట్లో పని చేస్తున్నటు వంటి అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామీణప్రాంతాలలోని ఎస్·సి·, ఎస్·టి· మహిళలకు, అదేవిధంగా బాలబాలికలకు, అలాగే పట్టణ ప్రాంతాల్లో మురికి వాడల్లో నివశించే వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారు· రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నటువంటి ఆడపిల్లల పథకం, గ్రామీణ మహిళల పొదుపు పథకం, అక్షరాస్యతా కార్యక్రమాలన్నింటినీ ప్రభుత్వం వారు ఈ అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా చేయిస్తున్నారు· మీరు మినిష్టర్‌గా వున్న సందర్భంలో, 1995లో మారుమూల ప్రాంతాల్లో వుండే వేలాదిమంది ఐసిడిఎస్ ప్రాజెక్టు వర్కర్స్ యొక్క యిబ్బందులను మీదృష్టికి తీసుకురావడం జరిగింది· తర్వాత 1996లో కూడా మళ్ళీ ముఖ్యమంత్రిగారి దృష్టికి వారి సమస్యలను తీసుకురావడం జరిగింది· వారి డిమాండును యిపుడు మీకు తెలియజేస్తాను·

ఛైర్‌పర్సన్: మీరు యిపుడు డిమాండ్స్ చెప్పడానికి వీలులేదు· మీరు పిటిషన్‌ను పంపించండి, పరిశీలిస్తాము· లెటస్ గో ఫర్ 304·

(శ్రీమతి పి· భారతి పిటిషన్‌ను ఛైర్‌పర్సన్‌కు సమర్పించారు)

1·20 మ· Chair Person:- The first 304, 'Political murders and havoc created by miscreants during the Parliamentary elections in Ongole Parliamentary Constiuency' is postponed because the Miniser concerned is not available as he has proceeded to Karimnagar along with the Chief Minister.

With regard to second 304, 'Modernisation of K.C. Canal the Minister concerned is not present as he is not feeling well and he has taken necessary permission. Hence, the same is postponed.

Now let us go to third 304, i.e. 'Indiscriminate permissions to wine shops.'

## 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము విచక్షణరహితంగా మద్యం దుకాణాలను అనుమతించుట గురించి.

శ్రీ కె. సుబ్బరాజు:—అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం క్రొత్త విధానం పేరుతో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను అనుమతిస్తున్న పరిస్థితుల్లో, అనేక ప్రాంతాలలో నగర ప్రాంతాలు కావచ్చు, పట్టణ ప్రాంతాలు కావచ్చు, గ్రామీణ ప్రాంతాలు కావచ్చు—దాదాపు రాష్ట్ర వ్యాపితంగా, నియమనిబంధనలకు తావులేని పద్ధతుల్లో మద్యం దుకాణాలు వెలియడం, అదేవిధంగా ఈ మద్యం దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి కోటానుకోట్ల రూపాయల ఆదాయం రావడం, ఈ ఆదాయం పేరుతో గతంలో ఎన్నడూ లేని పద్ధతుల్లో రాష్ట్రవ్యాపితంగా విచ్చలవిడిగా మద్యం దుకాణాలను అనుమతించడం జరుగుతోంది. హైదరాబాదు నగరం కావచ్చు, విజయవాడ నగరం కావచ్చు, లేదా యితర ప్రాంతాలలో కావచ్చు, ప్రత్యక్షంగా మేము చూపించడానికి కావలసిన ఆధారాలతో మాట్లాడుతున్నాను ఒకే వీధిలో లేదా వంద గజాల పరిధిలోని ఏడెనిమిది దుకాణాలకు పర్మిషన్ ఇవ్వడం అనేది జరుగుగోంది. గతంలో ఎన్నడూ ఈ విధానం చూడలేదు. ఈ రకమైన పద్ధతుల్లో వ్యాపారుల్లో కాంపిటీషన్ పెరగడం, వారిలో వున్న వ్యాపారాత్మక పోటీకి అనుగుణంగా అనేక రకాల పద్ధతుల్లో వారు వ్యవహరిస్తున్న పరిస్థితుల్లో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్స్ క్రియేట్ అవుతున్న పరిస్థితి కనబడుతోంది. అట్లాగే నియమనిబంధనలకు వ్యతిరేకంగా దేవాలయాల దగ్గర, చర్చిల దగ్గర, విద్యాసంస్థల దగ్గర కూడా, అక్కడున్న పరిసర ప్రజానీకం పిటిషన్స్ పెట్టుకున్నప్పటికీ, ఆ పిటిషన్స్‌కు తగిన గౌరవం, తగిన న్యాయం కల్పించకుండా మద్యం దుకాణాలకు అనుమతినివ్వడం, తద్వారా కొన్ని ప్రాంతాలలో బాలబాలికలు, టీచర్స్, విద్యార్థులు ఈ మద్యం దుకాణాలకు వ్యతిరేకంగా మా విద్యాసంస్థల దగ్గర, దేవాలయాల దగ్గర పెట్టారు. తొలగించవలసిన అవసరం వుంది. అనే పద్ధతిలో పిటిషన్స్ పెట్టడమే కాకుండా ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించవలసిన పరిస్థితి కనబడుతున్న పరిస్థితి వున్నది. దీనికి సంబంధించినంతవరకు, ఏ ప్రాంతానికి వెళ్ళినా, పోలీసు స్టేషన్స్ అన్నీ చాలా రద్దీగా కేవలం మద్యానికి సంబంధించిన గొడవలతో వున్న పరిస్థితి వుంది. అట్లాగే రోడ్ల మీద భార్యభర్తలు కావచ్చు, యితరులు కావచ్చు, సెకండ్ షో సినిమాలకు వెళ్లిన పరిస్థితుల్లో, యితర పద్ధతుల్లో వెళ్లిన పరిస్థితుల్లో ఈ యొక్క మితిమీరిన మద్యం వాడకం కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు యువకులు పాల్పడడం, అల్లర్లు చేయడం కారణంగా చాలా యిబ్బందికరమైన పరిస్థితి, కంప్లయింట్స్ ఎదుర్కొంటున్న పరిస్థితి వుంది. అందువల్ల ప్రజలు ఎదుర్కొంటున్న దురాగతాలను కంట్రోల్ చేయవలసిన, క్రమబద్ధం చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. అట్లాగే ఈనాడు ఈ మద్యం దుకాణాన్ని ఒకచోట పెట్టాలంటే నాకు తెలిసినంతవరకు కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి. లోకల్ బాడీస్ నుండి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేటు తీసుకోవలసి వుంటుంది. కాని గ్రామపంచాయతీలకు, కార్పొరేషన్స్‌కు, మునిసిపాలిటీలకు చెప్పకుండా, వారు రిజెక్టు చేసినా, కంప్లయింట్ చేసినా కూడా కొనసాగించే పరిస్థితి ఈనాడు వున్నది. ఈ విధానం

సరి అయినది కాదు. కేవలం ప్రభుత్వానికి ఆదాయం కావాలనే ఆలోచన తప్ప ప్రజా సంక్షేమం, ప్రజలకు సౌకర్యం కల్పించాలి, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలనే ఆలోచన, ప్రయత్నం ప్రధానంగా కొరవడుతున్న పరిస్థితి వున్నది. మితిమీరిన మద్యం దుకాణాల కారణంగా అనేక ప్రాంతాలలో కంప్లయింట్స్ వస్తున్నాయి. వీటిని దృష్టిలో వుంచుకొని మద్యం దుకాణాలను క్రమబద్ధం చేయడం ద్వారా వాటిని నివారించాలి. పెరుగుతున్న నేరాలను, కార్యకలాపాలను అరికట్టడానికి కావలసిన పద్ధతుల్లో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. ఈనాడు రకరకాల పద్ధతుల్లో మద్యం దుకాణాలు వస్తున్నాయి. ప్రభుత్వానికి నష్టం కలిగించే పద్ధతుల్లో, ట్యాక్స్ చెల్లించే అవసరం లేకుండా ఈ మద్యం కొనసాగుతున్న పరిస్థితి వుంది. దీన్ని అరికట్టడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నదని తమద్వారా మనవి చేస్తున్నాను. ఈ మద్యానికి సంబంధించినంతవరకు ఈనాడు బహిరంగంగా బార్స్ లైసెన్సులు లేవు. ఫైవ్‌స్టార్ హోటల్స్‌కు వెళ్లే శక్తి లేక షాపులనే బార్స్‌గా వాడుకునే పరిస్థితి వుంది. గతంలో మద్యం దుకాణాలు చిన్నగా వుండేవి. ఈనాడు నాలుగైదు గదులను కలిపి తీసుకొని లైసెన్సు లేకుండా బార్స్ లాగా కొనసాగుతున్న పరిస్థితి నిజం. బాహటంగా ఈ పరిస్థితి కనబడుతోంది. కొంత ఆందోళనకరమైన పరిస్థితి ఏమంటే మేము ఎక్కడికి వెళ్లినా 'ఓపెనింగ్ షార్ట్‌లీ' అనే పద్ధతుల్లో ఈ దుకాణాల బోర్డులు కనబడుతున్నాయి. హైదరాబాదులో క్రొత్త క్రొత్త బిల్డింగులకు రంగులు వేసి, షాపులకు రంగులు వేసి 'ఓపెనింగ్ షార్ట్‌లీ వైన్ షాప్' అని బోర్డులు పెడుతున్నారు. మనం ఎక్కడికి పోతున్నామో ఆలోచించవలసిన అవసరం వుందని మనవిచేస్తూ, ఈ షాపులను క్రమబద్ధం చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:-అధ్యక్షా, ఈ రాష్ట్రంలో క్రొత్తగా ఫ్రీ లైసెన్సింగ్ విధానం ద్వారా మద్యం షాపులకు లైసెన్సులు యివ్వడం జరిగింది. ముఖ్యంగా తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణం మద్యనిషేధం అమలు చేస్తామని వారు చెప్పడమే. అంతకుముందు 1994లో అక్టోబరు రెండవ తేదీ నాడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వుండగా, సికిందరాబాదులోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని మహిళలు చుట్టుముట్టి, మద్యనిషేధాన్ని ఎవరయితే అమలుపరుస్తారో వారే దండలు వేయాలని, లేకపోతే వేయకూడదని పట్టుపట్టడం జరిగింది. మమ్ములను దండలు వేయడానికి ముందుకు రానేయలేదు ఆ మహిళలు. ఆరోజుల్లో మేము సారాను నిషేధించాము. మద్యాన్ని అంచెలంచెలుగా నిషేధిస్తామని అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డి చెప్పారు. అటువంటి సమయంలో యన్.టి. రామారావు, చంద్రబాబు నాయుడు (మేడం స్పీకర్ తమరు కూడా వెంట వున్నారు) 'మేము మద్యనిషేధం అమలు చేస్తాము' అని చెప్పి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలదండలు వేయడం జరిగింది. మద్యనిషేధాన్ని అమలు చేస్తామని చెప్పి, యన్.టి. రామారావు అధికారానికి వచ్చారు. అధికారానికి వచ్చిన తరువాత

మద్యనిషేధాన్ని పేరుకు మాత్రమే అమలు జరిపారు. కానీ విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ స్మగ్లింగ్, దొంగసారా దొరకడం జరిగింది. ఆనాడు ఏ మహిళల్నైతే లాఠీ దెబ్బలు తిన్నారో, జైలుకు పోయినారో, ధర్నాలు చేశారో, అటువంటి మహిళల పేర్లు చెప్పి ఓట్లు సంపాదించి అధికారానికి వచ్చారు. యన్.టి. రామారావు అధికారం నుండి దిగిపోయిన తరువాత యన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హెల్త్ పర్మిట్స్ రూపంలో మద్యం యివ్వడం జరిగింది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత 1995 సెప్టెంబర్ 9వ తేదీనాడు జూబ్లీహాల్‌లో మీటింగ్ పెట్టి ఆ మీటింగ్‌కు జర్నలిస్టులను, మహిళలను ఫ్రీడం ఫైటర్స్‌ను, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించారు.
1.30 మ. శ్రీమతి రోషమ్మను కూడా ఆ మీటింగుకు పిలువడం జరిగింది. అక్కడ వున్న చంద్రబాబునాయుడు గారు మద్యనిషేధాన్ని పకడ్బంధీగా అమలు పరుస్తామని చెప్పారు. మేము ఆరోజే చెప్పాము మద్యనిషేధాన్ని అమలు పరిస్తే కుప్పం నుంచి మొగలు పెట్టాలని అన్నాము. స్వంత తమ్ముడు మద్యాన్ని అమ్ముతున్నారని పేపర్లో వచ్చింది. ఏమి చర్య తీసుకున్నారు? అడిగితే ఎంక్వయిరి చేపిస్తాను, ఏక్షన్ తీసుకుంటాను అని చెప్పడం జరిగింది. మీటింగులో ఎంతో గట్టిగా చెప్పడం జరిగింది. హెల్త్ పర్మిషన్ కూడా క్యాన్సిల్ చేస్తామని చెప్పారు. ఎంతమంది స్మగ్లింగ్ చేశారో నేను వేరే చెప్పనక్కరలేదు. ఎం.ఎల్.ఏ.ల పేర్లు వారి లీస్టు ముఖ్యమంత్రిగారే అసెంబ్లీలో పెట్టడం జరిగింది. స్మగ్లింగ్ చేసేవారిలో ఇద్దరు ఎం.ఎల్.ఏలు ఒక ఎం.పి. పేర్లు చెప్పడం జరిగింది. కాని, ఎటువంటి ఏక్షన్ తీసుకోలేదు. శ్రీ వైరెడ్డి రాజశేఖర రెడ్డి ఎందరో పేర్లను లీస్టులో ఇచ్చారు. కొందరు మంత్రులు ఇన్‌వాల్వుమెంటు వుంది. మంత్రులు ముఠాలు వున్నారు. రమేష్ అనే వ్యక్తి సి.యం.కు క్లోజు, సియం. పేషి నుంచి వ్యాపారం చేసారు. సారా వ్యాపారం, బ్రాండి వ్యాపారం చేసారని మనవి చేస్తున్నాను. ఒక వైపు మద్యాన్ని పకడ్బందిగా అమలు పరుస్తామని చెపుతూ, ఇంకో వైపు నల్గొండ జిల్లా వెళ్లినపుడు లంబాడి స్త్రీలు ఇక్కడ సారా బట్టీలు ఏమైనా పెడితె నేను వచ్చి కుండలు పగులకొడతాను అని చెప్పారు. కాని, పార్లమెంటు ఎలక్షన్స్, 1996 కంటె ముందు యీ రాష్ట్రంలో చాలా పకడ్బందీగా అమలు పరుస్తామని చెప్పారు. అట్లా చెప్పి ముఖ్యమంత్రిగారు ఓట్లు తీసుకున్నారు. నేషనల్ పాలసీగా పెట్టి దేవెగౌడ గారు, నేను కూడా దేశం అంతటా అమలుపరుస్తామని చెప్పారు ఆరోజుల్లో. ప్రజల నుంచి ఓట్లు తీసుకున్న తరువాత 1996 ఎలక్షన్స్ తరువాత అప్పటికే రూ. 5 వేల కోట్ల పన్నులు ప్రజలపై వేయడం జరిగింది. ఎందుకంటె, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు కాబట్టి నేను కఠోర నిర్ణయాలు రాష్ట్రాభివృద్ధికి తీసుకోక తప్పదని చెప్పారు. రెండు రూపాయల కిలో బియ్యం, రైతులకు హెచ్.పికి 50 రూపాయల చొప్పున ఇవ్వాలి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటున్నది. అని దీన్ని మేకప్‌చేసుకోవాలంటే నేను పన్నులు వేయకతప్పదని 5 వేల కోట్ల రూపాయల పన్నులు వేయడం జరిగింది. పన్నులు వేసిన తరువాత మళ్లీ రాష్ట్రంలో మద్యాన్ని కంట్రోలు చేయలేకపోతున్నాము అన్నారు. స్మగ్లర్స్, మాఫియా గ్యాంగులు, లీడర్స్ ఇటువంటి వారు వ్యాపారం చేస్తున్నారు కాబట్టి కంట్రోలు చేయలేకపోతున్నామని అందుకే మద్యనిషేధాన్ని

ఎత్తేస్తున్నామని చెప్పారు. ఎవరు యీ మాఫియా లీడర్సు, ఎవరు యీ కండబలం వున్నవారు? ఎవరు పేరు అంటె, వారి ముట్టుకుంటె, పదవి పోతుంది అనే భయంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. యీ రాష్ట్రప్రభుత్వం, యీ రాష్ట్రముఖ్యమంత్రి ఎప్పుడు అయితే కండబలం వున్నారు, మాఫియా లీడర్సు, స్మగ్లర్సును కంట్రోలు చేయలేకపోతున్నాము అన్నారో అప్పుడే లా అండ్ ఆర్డర్ కంట్రోలు చేయలేకపోయరని, ముఖ్యమంత్రిగా కంటిన్యూ కావడానికి అర్హత లేదని మేము ఆనాడే చెప్పడే జరిగింది. ఈరోజు అదే చెపుతున్నాము. స్టేట్‌మెంట్సు అన్ని ఉన్నాయి.

శ్రీ ఎన్. రఘురామ్:-శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడేది ఎన్నోసార్లు మాట్లాడుతున్నారు. పాడిన పాటే పాడుతున్నట్లుగా మళ్లీ మళ్లీ పాడుతున్నారు. ఇంతకుముందే వాటి అన్నిటికి సమాధానాలు చెప్పడం జరిగింది. ఈరోజు 304 కేవలం వైన్ షాప్సు ఎక్కువగా యిచ్చారు అనేదాని మీద మాత్రమే వుంది. ఆమేరకే మాట్లాడవలసిందిగా సభ్యులను మీద్వారా కోరుచున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-బాగా చెప్పారు మంత్రిగారు. మేము ఏది పాడినా బుద్ధి రాదు మీకు. వారికి అర్థం కావడం లేదు. పాట పాడేది మా స్వంత పాట కాదు. ఇది ప్రజల పాట; అవినీతి, బాధ పాట అని తెలియచేస్తున్నాను.

ఛైర్‌పర్సన్:-సబ్జెక్టు మట్లాడండి? డీవియేట్ కావద్దు మీరు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-కొద్ది మంది ఎస్.పి. లు కర్నూలులో కంట్రోలు చేయకపోతే ఎస్.పి. సురేందర్‌రెడ్డిని అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎంతోమంది సిన్సియర్ అధికారులను ట్రాన్స్‌ఫర్‌చేశారు. ఎంతో మంది కమీషనర్సును ఎక్సైజు డిపార్టుమెంటులో-సుమారు 5 మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. రేచల్ చటర్జీని, శ్రీ మహంతిని, దినేష్‌రెడ్డి లాంటి వారిని మార్చారు. తరువాత కంట్రోలు చేయడం లేదని చెప్పి ఎత్తివేయడం జరిగింది. స్మగ్లింగు చేసినవారి పేర్లు లిస్టు వుంది. మంత్రులు, మంత్రుల కుటుంబ సభ్యులు వున్నారు; అటువంటి వారిపై చర్య తీసుకోలేదు. ఈ లిస్టు అట్లాగే వున్నది. ఇది ముఖ్యమంత్రిగారు హౌసులో పెట్టిన లిస్టు నేను మండలానికి రెండు షాపులను పెట్టడానికి అనుమతిస్తున్నాను అన్నారు. తరువాత మంగళవారం డ్రైడేగా పెడతాను, ఢిల్లీలో మాదిరాగా సా. 7.00 గంటలకు బంద్ చేస్తామని అన్నారు. దీనిని పకడ్బందీగా ఫాలో చేస్తామన్నారు. గతంలో కాంగ్రెసు గవర్నమెంటు వున్నపుడు 8 లక్షల కేసులు అమ్ముడు పోతుంటె, యీ రోజు 98లో 6 లక్షల కేసులు అమ్ముడు పోతున్నాయి. 6 లక్షల కేసులు అమ్ముడు పోతే 1300 కోట్లు రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. 8 లక్షల కేసులు 94 లో అమ్ముడు పోతే ఈనాడు 14 లక్షలకేసులు అమ్ముడు పోవాలి. అట్లాంటిది తక్కువ ఎందుకు అయింది. ఇతర రాష్ట్రాల నుంచి స్మగ్లింగు చేయడం, టాక్సులను ఎగగొట్టడం జరిగింది. ఇది అంతా వారికి సంబందించిన

వ్యక్తులే వ్యాపారం చేస్తున్నారు. 1997-98 లో 3211 షాపులు పెట్టడం జరిగిందని చెప్పారు. కొన్ని టూరిజం డిపార్టుమెంటు పేరుమీద ఎపిక్యూర్స్ టూరిస్టు సెంటర్సుకు పర్మిషన్ ఏవిధంగా ఇచ్చారు. టూరిజం మినిష్టరుగారు జీవో ఇచ్చారు. మిర్యాలగూడ, సూర్యాపేట చౌరస్తాలో పెట్టారు అక్కడికి ఫారెనర్స్ వస్తారు. హైదరాబాదు, పంజగుట్టలో వున్న ఎపిక్యూర్స్ షాపునుంచి రిటేల్‌గా తీసుకుని అమ్ముకోవాలని చెప్పారు. కమిటి కూడా వేశారని చెప్పారు. ఏ అడ్డూ లేకుండా అందరికీ లైసెన్సులు ఇచ్చారు. అప్పుడు చర్య తీసుకుంటాము అని ముఖ్యమంత్రిగారు అన్నా తీసుకోలేదు. ఈరోజు ఆక్షన్ సిస్టమ్ పెట్టారు. ఇంతకు ముందు 3 వేల షాప్స్ ఇచ్చారు. ఈ మధ్యన ఫ్రీ లైసెన్సింగ్ సిస్టమ్ అని పెట్టి, ఎక్కడయినా ఎవరయినా అప్లయ్ చేసుకోమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా 200 మీటర్ల దూరం ఉండాలని, ఒకటి, రెండు ఫర్లాంగుల దూరంలో దేవాలయాలు, చర్చిలు, మసీదులు వంటివి ఉండరాదని స్ట్రిక్టుగా రూల్ పెట్టారు. కానీ ఈ ప్రభుత్వంలో ఫ్రీ లైసెన్సింగ్ సిస్టమ్ అని డబ్బు ఇచ్చిన వారికి లైసెన్సులు ఇస్తూ పోతున్నారు; ఒక్క ఏరియాలోనే చాలా మందికి లైసెన్సులు ఇచ్చారు. రాష్ట్రంలో త్రాగడానికి మంచి నీరు లేదు కానీ గల్లీ గల్లీకి బ్రాందీ, విస్కీ, బీరు మాత్రం విచ్చలవిడిగా దొరుకుతోంది.

అధికార పక్షం నుండి ఒక గౌరవసభ్యుడు:-నీకు ఎన్ని ఉన్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-ఎంక్వయిరీ చేయించండి దమ్ముంటే, ఎవరికి ఉన్నా, పుణ్యానికి ఇస్తున్నారా? రూ.1 లక్ష లంచం తీసుకుని ఇస్తున్నారు.

ఛైర్‌పర్సన్:-మీరు ఒక్కరే సిగ్నిటరీ కాదు. ఇంకా మాట్లాడే వారు ఉన్నారు. గం. 1.25 కి మీకు అవకాశం ఇచ్చాను. ఇప్పుడు గం. 1.40 అయింది. ఎంతసేపు మాట్లాడతారు? నరసింహారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-అసలు సబ్జెక్ట్‌కి వచ్చాను. మైక్ ఎందుకు బంద్ చేశారు?

ఛైర్‌పర్సన్:-ఇప్పటి వరకూ సబ్జెక్ట్ టచ్ చెయ్యలేదు. వేరే విషయాలు మాట్లాడుతున్నారు. ఎప్పుడూ ఈ రకంగానే మాట్లాడుతారు. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ కావాలన్నా, సబ్జెక్ట్ లేకుండా 15 నిమిషాలు మాట్లాడారు. ప్లీజ్, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-అవకాశం ఇవ్వండి.

ఛైర్‌పర్సన్:-కన్‌క్లూడ్ చెయ్యండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఫ్రీ లైసెన్సింగ్ విధానం పెట్టారు. దేవాలయాలు మహిళా సంఘాలు ఉన్నాసరే లెక్క చెయ్యకుండా ఎక్కడపడితే అక్కడ, విచ్చల విడిగా షాప్స్ ఇచ్చారు. 10 వేల జనాభా ఉన్న వరకూ రు. 2 లక్షలనీ, 10 వేల నుంచి 50 వేల వరకు అయితే రూ. 3 లక్షలు, 50 వేల నుంచి 3 లక్షల వరకు అయితే రు. 6 లక్షలనీ, 3 లక్షల జనాభా పైన ఉంటే రు. 9 లక్షలని చెప్పి ప్రతి షాపు మీద పెట్టి, సుమారుగా రు. 600 కోట్ల వరకూ వసూలు చేశారు. ముఖ్యంత్రిగారు మంత్రిగారిని, కమీషనర్‌గారినే మందలించారు. కమీషనర్‌గారు చెప్పారు. 12వ తేదీ 'వార్త' పత్రికలో వారు ఇంటర్వ్యూ ఇస్తూ ఒక్కొక్క షాపుకు అయిదుగురికి ఉపాధి కల్పిస్తున్నాము అన్నారు. ఇది ఉపాధి. ఇంతకు ముందు ఇది ఉపాధి కాదు అని మహిళా సంక్షేమం కోసం మద్యపాన నిషేధం చేస్తున్నాము, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అని చెప్పారు. కమీషనర్‌గారు ఉపాధి కల్పించడానికి ఇన్ని షాపులు ఇవ్వడం జరుగుతోంది అన్నారు 11వ తేదీన వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోచెప్పారు. తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, విశాఖపట్నం జిల్లాలలో షాపుల కేటాయింపులను ఆపడం జరిగింది అన్నారు. కాని కడప జిల్లాలో ఇప్పటికే షాపులు ఇస్తూనే ఉన్నారు. ప్రొద్దుటూరులో ఒక షాపులో సెకెండ్స్ దొరుకుతున్నాయి- సుబ్బారాయుడి షాపులో. కానీ ఎటువంటి చర్య తీసుకోలేదు కడప జిల్లాలో ఇంకా ఇస్తూనే ఉన్నారు. కానిస్టేబుల్స్ మద్యం త్రాగి స్త్రీలను, ముఖ్యంగా మైనారిటీ ముస్లిమ్ స్త్రీలను రేప్ చేస్తున్నారు ఇటువంటివి జరిగిన తరువాత రియాక్ట్ అయి ముఖ్యమంత్రిగారు చెప్పారు మద్యం షాప్స్ ఎక్కువ ఇచ్చిన దాని మీద చర్య తీసుకోమని చెప్పారు. మంత్రిగారిని, కమీషనర్‌గారిని మందలించినట్లు పేపర్‌లో వచ్చింది.

ఛైర్ పర్సన్:-ఎక్కడ నుంచి ఎక్కడకు వెడుతున్నారో మీకే అర్థం కావడం లేదు. ఎంత టైమ్ తీసుకుంటారు ? కన్‌క్లూడ్ చెయ్యండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చెప్పేది వినండి. 3 వేల దుకాణాలకు ఈ రోజు 10 వేల వరకూ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఒకటి బాగా నేర్చుకుంది. షాపులు క్లోజ్ అయి పోతున్నాయి అంటే షాప్స్ కావాలన్న వారు ఇంకా ఎక్కువ లంచాలు ఇచ్చి కొనడం జరుగుతోంది. ఒక్కొక్క దుకాణానికి రు. 1 లక్ష వరకూ మునిసిపల్ కార్పొరేషన్ వారు వసూలు చేశారు. రూ. 25 వేల నుంచి రు. 1 లక్ష వరకూ లంచాలు తీసుకుని, ఎక్కడ కావాలంటే అక్కడ షాప్స్ ఇవ్వడం జరిగింది. బ్యాంకు గ్యారంటీ లేకుండా ఇవ్వము అన్నారు. కానీ సి.ఎమ్. రమేశ్, చిత్తూరు జిల్లా వ్యక్తి కొన్ని కోట్ల రూపాయలకు బ్యాంకు గ్యారంటీ లేకుండానే షాప్స్ తీసుకోవడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో మద్యం విచ్చల విడిగా దొరుకుతోంది. ఎలక్షన్స్‌కి ముందు ఏ మాట చెప్పి, అధికారానికి వచ్చారో ఆ మాటను నిలబెట్టుకోలేదు. దేవాలయాల వద్ద, మసీదుల వద్ద, చర్చిల వద్ద, మహిళా సంఘాల వద్ద, ఎక్కడ పడితే అక్కడ మద్యం షాపులు ఇస్తూ.....

ఛైర్‌పర్సన్:—ఎంత టైమ్ తీసుకుంటారు? నరసింహారెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:—లాస్ట్ టూ మినిట్స్.

ఛైర్‌పర్సన్:—మీరు కన్‌క్లూడ్ చెయ్యాలనుకోవడం లేదు. మీరు ముగించరు. ఐ యాం సారీ కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:—అయిపోయింది మేడమ్. మీరు మైక్ కట్ చేసి, డైవర్ట్ చెయ్యకండి.

ఛైర్‌పర్సన్:—నేను డైరెక్ట్ చెయ్యడం లేదు. మీరు ముగించండి.

శ్రీ పి. జనార్థన రెడ్డి:—కోట్లాది రూపాయలు బ్యాంకు గ్యారంటీ లేకుండా షాప్స్ ఇచ్చారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత అధికారులు వెళ్లి, షాపులు మూసి వేస్తామని చెప్పి, వేలాది రూపాయలు ఒక్కొక్క దుకాణం నుంచి తీసుకోవడం జరుగుతోంది. ఈ రకంగా దుకాణాల పేరుతో మద్యం వ్యాపారం చేస్తూ ఒక్కొక్క షాప్ నుంచి రు. 50 వేలు, రు. 25 వేలు, రు. 1 లక్ష వరకూ కూడా వసూలు చేయడం జరుగుతోంది. మంత్రిగారి స్వయంగా తమ్ముడు జగ్గయ్యపేటలో మద్యం స్మగ్లింగ్ చేస్తున్నారని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

ఎంక్వయిరీ వేయండి. తప్పు అయితే నేను రాజీనామా చేస్తాను. సి.బి.ఐ. ఎంక్వయిరీ చెయ్యండి. ప్రూవ్ చేస్తాము. ఈ రోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. గల్లీగల్లీకి దుకాణాలు పెడుతున్నారు. మహిళల మీద అత్యాచారాలు పెరుగుతున్నాయి. దీనికి కారణం ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి.

ఛైర్‌పర్సన్:—ఐయాం సారీ. కూర్చోండి. నరసింహారెడ్డిగారూ చెప్పండి.

(ఇంటరప్షన్)

ఇది నాలుగవ సారి కన్‌క్లూడ్ చేస్తామని చెప్పడం. సారీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అయిపోయింది. కమీషనర్‌గారు చెప్పారు 10, ఏప్రిల్‌కు షాప్స్ ఇవ్వడానికి లాస్ట్ డేట్ అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అన్న తరువాత, ఇంకా ఎక్కువ ఇచ్చారు. చిత్తూరులో ఎస్.పి.ని సస్పెండ్ చేశారు. ముఖ్యమంత్రిగారి జిల్లాలో డేట్ తరువాత ఎక్కువ షాప్స్ ఇచ్చారు. మంత్రిగారిని మందలించారు.

ఛైర్‌పర్సన్:–దిసీజ్ టూ మచ్. ఫ్లోర్ లీడర్ అయి ఉండి, ఈ రకంగ మీరు ప్రవర్తించరాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.–ఎక్కువ కావడానికి ఎక్సైజ్ కమీషనర్ గారు, ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు ముగ్గురూ బాధ్యులే. లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుని షాప్స్ ఇవ్వం జరిగింది. దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఉన్న చోట వెంటనే షాపులను ఎత్తివేయాలని మనవి చేస్తున్నాను.

ఛైర్‌పర్సన్:–నరసింహారెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ):–అధ్యక్షా, రాష్ట్రంలో మద్యం షాపులు విచ్చలవిడిగా ప్రభుత్వం ఇచ్చిందనే విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. అసలు తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు స్పష్టంగా చెప్పారు. మేము అధికారంలోకి వస్తే పూర్తిగా మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామన్నారు. ప్రజలు హర్షించారు. అదివరకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల సమస్యల పైన స్పందించి పని చేసిన తీరులో 1994 డిసెంబరులో ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. ఆనాడు ఎన్.టి. రామారావుగారు సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రకటించి ఈ రాష్ట్రంలో సగ భాగమైన మహిళల మనసులను చూరగొన్నారు. ఆ పరిస్థితి మనం గమనించాలి. ఆరోజు ఎన్.టి. రామారావుగారు వైద్యానికి సంబంధించి, ఇతర పర్మిట్లకు పరిమితం అయ్యారు. చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయినతరువాత పూర్తిగా నేను మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తాను, పర్మిట్లను కూడా రద్దు చేస్తానని అన్నారు. దానిని ప్రజలు హర్షించారు. కాని ఈ ప్రభుత్వం ఒక సంవత్సరం తిరగకముందే అనేక ప్రయత్నాలు చేసి తిరిగి పాక్షికంగా మద్యపానాన్ని ప్రవేశపెట్టారు. గత సంవత్సరం ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. షాపులు టెండర్ పద్ధతిలో ప్రవేశపెట్టి, ప్రభుత్వానికి డబ్బు లేదు, డబ్బు సమకూర్చుకోవడానికి ఈ ప్రయత్నం చేస్తున్నామని, విచ్చలవిడిగా ప్రజలు బయట సారా తెచ్చుకుని తాగుతున్నారని దానిని కంట్రోలు వేయడానికి అని చెప్పి గత సంవత్సరం టెండర్ పద్ధతి ప్రవేశపెట్టారు.

ఆనాడు కూడా మా పార్టీ చెప్పింది. ఎన్నికల ప్రణాళికలో చెప్పిన దానికోసం కృషి చేయాలి. ప్రభుత్వానికి డబ్బు కావాలంటే అనేక మార్గాలున్నాయి. అనేక అవకాశాలున్నాయి. ఈ రాష్ట్ర ఖజానాకు వనరులు సమకూర్చుకోవడానికి అని చెప్పి మా పార్టీ ఈ శాసన సభలో చెప్పింది. వాటిని దృష్టిలో పెట్టుకోకుండా షాపులు ఇవ్వడం

ద్వారా మద్యం అమ్మి ప్రభుత్వం ఆదాయం రాబట్టుకోవడానికి చూడడం ఏదయితే ఉన్నదో అది క్షంతవ్యం కాదు. ఆ సందర్భంలో చెప్పారు. గత సంవత్సరం మేము చాలా పరిమితంగా షాపులు పెడతామన్నారు. దుర్వినియోగం జరగకుండా వాటిని పరిమితంగా పెడతామని చెప్పారు.

గత సంవత్సరం రు. 7 లేక 8 కోట్లు ఆదాయం సమకూర్చుకున్నారు. ప్రభుత్వం ప్రజలకు తాగడానికి విస్తృతంగా అవకాశం కలిగించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాలసీ పేరుతో–ఈ నోట్‌లో చెప్పింది–అన్ని పార్టీలను పిలిచి మాట్లాడి ఆ తరువాత ఈ పాలసీ తయారు చేశామన్నారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రతిపక్ష పార్టీలను మిగతా పార్టీలను పిలవడం వారి అభిప్రాయం వేరికి చెప్పడం మేము ఇచ్చిన సూచనలను పక్కకు పెట్టి వారే నిర్ణయించి అన్ని పార్టీలు కలిసి చర్చించి నిర్ణయించుకున్నామని చెప్పే తీరు సమంజసం కాదు. ఈ పద్ధతిలో చెప్పడం కూడా సరయినది కాదు. అంతే కాకుండా దీనిలో చెప్పారు. మేము శాసనసభలో టేబిల్‌మీద మా పాలసీకి సంబంధించి పెట్టామన్నారు. టేబిల్ మీద పెట్టడం ఏమంత సమంజసం? వారు స్టేట్‌మెంట్ రూపంగా ఇచ్చిచర్చించిన తరువాత ఒక నిర్ణయానికి వస్తే సమంజసంగా వుంటుంది కాని శాసన సభలో టేబిల్ మీద పెట్టామని నోట్‌లో పేర్కొనడం జరిగింది. అది సమంజసం కాదు. ప్రభుత్వం ఒక పాలసీ ప్రకారం ఒక మాటకు కట్టుబడి ఉన్నప్పుడు దానిని పక్కకు పెట్టేసి ఈ మద్యం షాపులు తీసుకువచ్చిన పద్ధతి చూస్తే చాలా జుగుప్సాకరంగా ఉంది. ఈరోజు ప్రజలు వేలెత్తి చూపే పరిస్థితి వచ్చింది. లైసెన్సులు ఇచ్చే సందర్భంగా కలక్టర్ను ఫోటోలు దిగాలని పై నుంచి ఆదేశాలు ఇచ్చారట. కలక్టర్సు లైసెన్సులు ఇస్తూ ఫోటోలు దిగుతూ దానిని ఎంకరేజ్ చేస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉంది. ముఖ్యంగా స్త్రీలు చాలా బాధ పడుతున్నారు. మా జిల్లా కలెక్టర్ మహిళ. ఫోటోలు దిగి ఎంకరేజ్ చేసే పద్ధతిలో ఉంటే చాలా మంది ప్రజలు నాతో చెప్పారు. ఇదేమి పద్ధతి? ప్రభుత్వం ఒక పక్క మద్య నిషేధం అమలు చేస్తామని, కట్టుదిట్టంగా చేస్తామని ఈ రకంగా ఎంకరేజ్ చేసే పద్ధతి తీసుకు రావడం క్షమించరానిది. అవసరమైన మేరకే 9,600 షాపులు తెరిచామన్నారు. ముఖ్యమంత్రి గారు సేట్‌మెంట్ ఇచ్చారు. చిత్తూరు జిల్లాలో విచ్చలవిడిగా షాపులు తెరిచినట్లు మాదృష్టికి వచ్చిందన్నారు. ఎస్.పి. ఎక్సయిజ్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. ఈ స్టేట్‌మెంట్‌లో అలాంటిదేమీ చెప్పలేదు. ఇప్పుడు 7,8 రాష్ట్రాలలో అదనంగా ఉన్న షాపులను ఆపమని ఆదేశాలిచ్చామన్నారు. ఈ ఆదేశాలిచ్చిన తరువాత కడపలో యాంటి డేట్ 11–4–97 అని వేసి 15వ తేదీన మొన్న లైసెన్సాలిచ్చారు. 15 నుంచి షాపులు ఓపెన్ అయ్యాయి. అంటే ఏమిటి అర్థం దీనిలో అక్రమాలు యధాతథంగా జరిగిపోతున్నాయి. హైదరాబాదు నుంచి నల్గొండ పోతుంటే దీపావళి లాగ లైట్లు జిగేలుమంటున్నాయి. పట్టణాలని కాదు గ్రామాలని కాదు అన్ని షాపుల దగ్గర నియోన్ బల్బులు, బల్బులు పెట్టారు. ఆకర్షణీయంగా చేశారు. దీనివల్ల మాఫియా వచ్చే పరిస్థితి. ప్రజలకు అభ్యంతరాలు ఉన్నచోట షాపులు పెట్టి ప్రజలకు తప్పుదోవ పట్టించే వైపు, వ్యసనాలపాలు చేసే వైపు పోతోంది తప్ప మరొకటి కాదు. ఈ రకమైన పద్ధతి ఏరకంగా చూసినా సమంజసం కాదు. ఈ ప్రభుత్వాన్ని డిమాండ్

చేస్తున్నాను. ఎక్కడైతే అభ్యంతరకరమైన ప్రదేశాలున్నాయో వాటిని వెంటనే రద్దు చేయాలి. అదే విధంగా నియంత్రించాలి ఈనాడు షాపులు పెట్టి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుకోవడం అని కాకుండా ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ చర్యలు చేయడంద్వారా ప్రజలకు నష్టమా, లాభమా అని ఆలోచించాలి. నష్టం అయితే తగ్గించడానికి కావలసిన మార్గాలు ఆలోచించాలి. ప్రభుత్వం ఆదాయం సమకూర్చుకోవడానికి మనక మార్గం వ్యవహరించాలి. కాని ఈ రకంగా చేసే తీరు సమంజసం కాదు. ప్రభుత్వం పునరాలోచన చేయాలి. ఈ లైసెన్సు పద్ధతి కాకుండా చాలా పరిమితమైన పద్ధతిలో పెట్టడం సమంజసం. ఇప్పటికే మీరు స్పష్టంగా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు నేను మంత్రిని మందలించాను, ఎస్.పి. గారికి చెప్పాను అన్నారు. అట్లా మందలించానని పత్రికల ద్వారా స్టేట్‌మెంట్ ఇవ్వడం ద్వారా ప్రజలు ఏ రకంగా అర్థం చేసుకుంటారు? మంత్రిగారే ఎక్కువ లైసెన్సులిచ్చారని, నేను వద్దన్నా ఇచ్చారనే అభిప్రాయం కలుగుతుంది మొత్తం క్యాబినెట్ కాని, ప్రభుత్వం కాని ప్రజల ముందు చెప్పడంలో స్పష్టమైన వైఖరి కలిగించడంలేదు. అక్రమంగా ఇచ్చిన లైసెన్సులను వెంటనే రద్దుచేసి పరిమితమైన—అసలు వద్దనేది మా డిమాండ్—అయితే ప్రభుత్వం ఇవ్వడానికి నిర్ణయిస్తే ఇకన్నా దృష్టిలో పెట్టుకుని చేయాలి అభ్యంతరకరమైన చోట షాపులు పెడితే వాటిని ఎత్తివేసి దాని ద్వారా ప్రజలకు వచ్చే ప్రమాదాన్ని అరికట్టాలి. ఇది దృష్టిలో పెట్టుకుని కనీసం అర్థం చేసుకుని వ్యవహరిస్తే మంచిదని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘురామ్:—అధ్యక్షా, సభ్యులు ఎక్కువగా రాష్ట్రంలో షాపులు వచ్చాయనే విషయం మీద కాకుండా ఇంకా విస్తృతంగా కూడా చర్చను తీసుకురావడం జరిగింది. మీకు తెలుసు. 1997 ఏప్రిల్ నుంచి ఈ రాష్ట్రంలో పాక్షికంగా ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. ఇంట్రడ్యూస్ చేస్తూ ఆరక్ బ్యాన్ చేస్తూ ఒక విధానాన్ని తీసుకురావడం జరిగింది. అంతకు పూర్వం సంపూర్ణ మద్యపాన నిషేధం విస్తృతంగా ప్రమోట్ చేసిన పరిస్థితి చూశాము. అలా కాకుండా కేవలం ఆచరణకు దగ్గరగా, వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ప్రభుత్వ విధానం ఉండాలనే ఉద్దేశ్యంతో ఆ రోజున ఈ ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఆరోజున ఆక్షన్ సిస్టం ప్రవేశపెట్టి 3,200 చిల్లర దుకాణాలను ఇవ్వడం జరిగింది. అయితే ఈ 3200 చిల్లర దుకాణాలను ఇచ్చిన రోజున స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆరోజున ఈ ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. ఇంట్రడ్యూస్ చేస్తూ శాసన సభ బయట, అలాగే లోపల కూడా దీనిమీద మనం పూర్తిగా చర్చించడం జరిగింది. ఇంక ఈ విషయాల జోలికి పోకుండా కేవలం ఉన్న వాస్తవ పరిస్థితిలో ఇది ఈ రాష్ట్రంలో అమలు చేయడం అన్నది సంపూర్ణంగా సాధ్యంకావడం లేదనే పరిస్థితిలో ఆచరణకు దగ్గరగా ఉండాలని ఈ విధానాన్ని తీసుకుని వచ్చాము. అయితే సంవత్సర కాలంగా

2.00 దీనియొక్క అమలును పరిశీలించిన తరువాత ఐ.డి. లిక్కర్‌ను కంట్రోల్ చేయడంకానీ,
మ. అలాగే నాన్‌డ్యూటీ పెయిడ్‌ను కంట్రోల్ చేయడంకానీ జరగాలంటే కొన్ని మెజర్స్ తీసుకోవలసిన అవసరం వున్నదనే దానిమీద అభిప్రాయాలను సేకరించడం జరిగింది

క్యాబినేట్ సబ్ కమిటీ ఏర్పడింది. దానిలో చర్చించడం జరిగింది నేను ఆల్ పార్టీస్ ప్రతినిధులతో సంప్రదించడం జరిగింది. ఆ రోజున అన్ని పార్టీల వారిని పిలిస్తే కాంగ్రెస్ పార్టీ వారెవ్వరు హాజరు కాలేదు. మిగిలిన పార్టీల వారు హాజరుకావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీవారందరు ఆ రోజున జైల్లో వున్నారు. ఆ రోజున వాళ్ళను తెలియపరిచిన వాళ్ళ ప్రతినిధులు కూడా ఇక్కడకు రాలేదు. ఈ పాలసీని నేను మొదట ఈ శాసన సభలో ప్రవేశపెట్టిన రోజున కూడా కాంగ్రెస్ బెంచేలన్నీ ఖాళీగా వున్నాయి. అలాగనే, దీనిమీద మీద మాట్లాడనలని వచ్చిన రోజున కూడా ప్రత్యేకంగా దని మీద వారు మాట్లాడలేదు. ఇతరత్రా సంపర్కాలలో చెప్పారు కానీ ఈ పాలసీపైన వారు సరైన రెస్పాన్స్ యివ్వడం అనేది జరగలేదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వున్నది కాబట్టి ప్రజాలప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాల పట్ల తన విధానాన్ని రూపొందించుకొని, అమలుచేయగల పరిస్థితిలో ప్రభుత్వం వున్నది. అందుకే ఈ విధానాన్ని రూపకల్పన చేయడం జరిగింది. ఈ ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. లిక్కర్‌ను, దాని డ్యూటీ పెయిడ్‌ను కంట్రోల్ చేయడం కోసం లైసెన్స్ లైసెన్సింగ్ సిస్టంను తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డ్యూటీని కూడా రేషనలైజ్ చేశాము. అలాగే సేల్స్‌ట్యాక్స్‌ను కూడా సింగిల్ పాయింట్ కలెక్షన్‌కు తీసుకురావడం జరిగింది. దీనిని కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో ట్రాన్స్పిరిట్‌తో దనిని ఇంప్లిమెంట్ చేయాలని పబ్లిక్‌గా డ్రింకింగ్ చేయడాన్ని ప్రొహిబిట్ చేయడం జరిగింది. అలాగే బార్స్‌ను ఎక్కడా అనుమంతించడం జరగలేదు. ఇంతకు పూర్వం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలు అందరు సారా నిషేధాన్ని అడుగుతున్నందున దానిని నిషేధించి మరొక రూపకంగా చీప్ లిక్కర్ పేరిట తీసుకురావడాన్ని అందరం చూశాము. అలా ప్రజలను మోసం చేయడం జరిగింది. కానీ ఈ రోజున మేము స్పష్టమైన విధానాన్ని చెప్పాము. ఎక్కడా కూడా సారాను కానీ, చీప్‌లిక్కర్‌ను కానీ అనుమతించము. కేవలం ఐ.ఎం.ఎఫ్.ఎల్.ను మాత్రమే మేము అనుమతిస్తున్నామని చెప్పడం జరిగింది. ఆ రోజున 7 లక్షల లీటర్లు, 8 లక్షల లీటర్లను కన్‌జ్యూమ్ చేయడం జరిగింది. ఈ రోజున దాదాపు 14 లక్షల లీటర్లు కావాలని అడుగుతున్నారు. ఆ రోజున అరక్ వున్నది, దానికి బదులు చీప్ లిక్కర్ వున్నది, అలాగే ఐ.ఎమ్.ఎఫ్.ఎల్., బ్యాన్ లాంటివి వున్నాయి. ఇవన్నీ కలిపి ఆ రోజున 7 లక్షలు, 8 లక్షల లీటర్లు వుంటే ఈ రోజున కేవలం ఐ.ఎం.ఎఫ్.ఎల్. మాత్రం 7 లక్షలు, 7 1/2 లక్షలు గత సంవత్సరం కంజ్యూమ్ చేయడం జరిగింది. ఈ విధానంలో దీనిని క్రమబద్ధీకరించి రిస్ట్రిక్ట్‌చేస్తూ ముందుకు వెళ్ళాలనేదే ప్రభుత్వ ధ్యేయం. ఆ రకంగా ముందుకు వెడుతున్నాము. అలాగే లిక్కర్ అడ్వర్టైజ్‌మెంట్‌ను బ్యాన్ చేయడం జరిగింది. అలాగే ఈ డ్రింకింగ్‌ను ప్రివెంటివ్ చేయడం కోసం పబ్లిసిటీ యివ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అలాగే కరప్షన్‌కు సంబంధించి గౌరవ సభ్యులు తెలియచేశారు. కలెక్టరేట్‌లో ఫోటోలు దిగిన పరిస్థితి చెప్పారు. కేవలం ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమంటే ఇమ్మీడియట్‌గా అక్కడ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ లైసెన్స్‌లు ఇచ్చినట్లయితే కరప్షన్‌ను చాలావరకు తగ్గించిన వారము అవుతామని కలెక్టరేట్‌లో యివ్వమని అనడం జరిగింది తప్ప అక్కడ ఫోటోలు దిగాలనేది ప్రభుత్వ

ఉద్దేశ్యం కాదు. అలాగే ఈ సిస్టంలో మార్పులు తీసుకునిరావడంలోని ఉద్దేశ్యం, సేల్స్ ట్యాక్స్, పోలీసు శాఖలను దూరంగా పెట్టాలని, ఇందులో హెరాస్మెంట్ లేకుండా కరప్షన్‌కు ఆస్కారం లేకుండా చేయాలనేది తప్ప వేరే కాదు. అక్కడక్కడ షాపుల లైసెన్స్‌ల విషయంలో డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు. దీనిమీద ప్రభుత్వం ఇప్పటికే రేసెల్‌కు ఇతర అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. ఎక్కడ ఏ రకమైన కరప్షన్ గురించి సమాచారం వచ్చినా దానిపట్ల స్ట్రిక్ట్‌గా, మెర్సిలెస్‌గా వ్యవహరించడం జరుగుతుంది. ఇప్పటికే నేను ఆదేశాలు యివ్వడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విధానానికి వచ్చేసరికి ఓపన్ లైసెన్సింగ్ సిస్టంలో రాష్ట్రం మొత్తం మీద ఇప్పటికే 9 వేల పైచిలుకు షాపులకు యివ్వడం జరిగింది. కొన్ని, కొన్ని జిల్లాల్లో కొన్ని ప్రాంతాలలో అభిలషణీయమైన సంఖ్య కన్నా అధిక సంఖ్యలో షాపులు రావడం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అలాగే సభ్యులందరు కూడా చెబుతున్నారు. ఎక్కడయితే అధిక సంఖ్యలో షాపులు వచ్చాయో అక్కడ మొట్టమొదటగా ప్రభుత్వ పరంగా ఆలోచన చేసినప్పుడు ఈ షాపులను విస్తృతంగా అనుమతించడం జరగదు. ఎక్కడయితే ఇలాంటి పరిస్థితి సంభవించిందో అక్కడ ప్రత్యేకంగా ఆలోచించడం కోసం ఇప్పటికే షాపులను యివ్వడం అనేది ఆపుచేశాము. 1994వ సంవత్సరంలో వున్న లైసెన్సింగ్ సిస్టంను ఈ రోజున కూడా అమలుచేయడం జరుగుతూ వున్నది. స్కూల్స్, టెంపుల్స్, మసీదులు ఇలాంటి వాటిపట్ల దూరం పాటించడం ఈ రోజున కూడా జరుగుతూ ఉన్నది. నియమాలకు విరుద్ధంగా యివ్వడం అనేది జరిగితే అక్కడ తక్షణమే లైసెన్సులను కాన్సిల్ చేయమని ఇప్పటికే ఆదేశాలు యివ్వడం జరిగింది. ఇప్పటికే షాపులు ఎక్కడికక్కడ విస్తృతంగా, క్రేజీగా పెట్టి 15, 20 రోజులు గడుస్తున్న పరిస్థితిలో వాళ్ళు ఎవ్వరయినా వాలంటరీగా ముందుకువచ్చి వెళ్ళిపోతామని అంటే వాళ్ళను విత్‌డ్రా చేయడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. దానికి సరైన నియమాలను రూపొందిస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా ఏవయినా వున్నట్లయితే సభ్యులు చెప్పవచ్చని తెలియజేస్తున్నాను. అలాగే ఈ లూజ్ సేల్స్ ప్రధానంగా ఒక అసహ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. బార్‌లు అయితే మనం అనుమతించలేదు కానీ ఈ లూజ్ సేల్స్‌ను అనుమతించినట్లయితే అక్కడికక్కడే త్రాగడం, ఆ షాపులోనే కంజ్యూమ్ చేసే పరిస్థితి మంచి పద్ధతి కాదనే ఉద్దేశ్యంతో దీనిని పూర్తిగా, స్ట్రిక్ట్‌గా అమలుచేయాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. నేను మరల సభద్వారా కూడా తెలియజేస్తున్నాను. అటు డిపార్ట్‌మెంట్‌వారికి అలాగే లైసెన్స్‌దారులకు హెచ్చరిక చేస్తున్నాను. ఏ షాపులో అయితే కంజ్యూమ్ చేయడానికి అవకాశం కల్పిస్తారో ఆ షాపుల యొక్క లైసెన్స్ ఒకసారి మరియు రెండవసారి కాన్సిల్ చేయబడుతుందనేది ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాము. ఎక్కడయితే లూజ్ సేల్స్ అనుమతించడం జరుగుతున్నదో ఆ ఏరియా పరిధిలో వున్న అధికారులందరి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. వారి పట్ల లేనియెంట్‌గా వుండడం అనేది జరగదు. నాన్‌డ్యూటీ పెయిడ్‌ను మరియు ఐ.డి. లిక్కర్‌ను కంట్రోల్ చేయడం కోసం స్ట్రిక్ట్‌గా విజిలెన్స్ పెట్టాలని ఇప్పటికే ప్రభుత్వం ఆలోచన చేసింది. రెండు, మూడు రోజులలో దీనికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని క్రొత్తగా పెట్టలేము. ఒక ప్రక్కన రెవిన్యూ కలెక్షన్‌కు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ల కోసం ప్రత్యేకమైన విభాగాలు వున్నాయి. అలాగనే ఈ రోజున ప్రతి రెండు జిల్లాలకు ఒక

అసిస్టెంట్ కమీషనర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం క్రిందకు తీసుకొని వచ్చి అతని క్రింద టాస్క్‌ఫోర్స్‌ను వుంచి విజిలెన్స్ కార్యక్రమాలను ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆలోచన చేసింది. ఆ మేరకు రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి సమక్షంలో ఆయా ఉత్తర్వుల మీద సంతకం కావలసిన అవసరం వుంది. త్వరలో అవుతాయని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము. అదే విధంగా ప్రభుత్వ విధానం ఏదయితే వుందో, ట్రూ స్పిరిట్‌తో అమలుచేయాలనే పద్ధతిలోనే ఆలోచన చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. విస్తృతంగా దాన్ని అనుమతించాలని మేము అనుకోవడం లేదు. గతంలో సంపూర్ణ మద్యనిషేధం వుంది. అంతకుముందు పూర్తిగా ప్రమోట్‌చేసిన పరిస్థితి వుంది. ఈ రెండింటికి మధ్యేమార్గంగా, వాస్తవపరిస్థితులను ఆధారంగా చేసుకొని చేయడం జరిగింది. భారతదేశం అంతటా ఈ యొక్క నిషేధం అమలులోని పరిస్థితుల్లో, యిక్కడ కూడా అమలుచేయలేము కాబట్టి, సభముందుకు తెచ్చి, బయటకూడా ప్రస్తావించి, దీన్ని తీసుకురావడం జరిగింది. ఆ మేరకు గత సంవత్సరం విధానం అమలు చేయడం జరిగింది. ఈ సంవత్సరం విధానం కూడా ఆ యొక్క క్రమంలో తీసుకొని చేస్తామో తప్ప విస్తృతంగా చేయడంలేదు. ఈ విధానాన్ని తీసుకువచ్చే క్రమంలో అక్కడక్కడ, కొన్ని జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో అధిక సంఖ్యలో షాప్స్ వచ్చాయనేది మా దృష్టికి వచ్చిన వాస్తవం. వారుకూడా చెబుతున్నారు. తప్పకుండా ఆ షాప్స్ సంఖ్యను క్రమబద్ధీకరించే విధానాన్ని మేము అనుసరిస్తాము. ఎప్పుడైనా, ఎక్కడయినాసరే ప్రజలకు ఆమోదయోగ్యమైన రీతిలో, ప్రజలకు ప్రయోజనం కలిగించే రీతిలో ప్రభుత్వ విధానాన్ని రూపొందించుకోవాలనేది, ఆ రకంగా తీసుకుపోవలసిన అవసరం వుందనేది మనకు తెలిసిన వాస్తవం. అట్లాగే ఈరోజయినా సరే ప్రభుత్వం ప్రజలను అసౌకర్యానికి గురిచేసే పరిస్థితుల్లో కాకుండా, వారికి ఆమోదయోగ్యమైన రీతిలో, ఎక్కువ ప్రయోజనం వుండే పరిస్థితుల్లో తీసుకువెళ్ళడం జరుగుతుందని సభికులకు తెలియజేస్తున్నాము. జనార్ధనరెడ్డిగారు ఒక మాట అన్నారు. ఎక్కడైనా సరే నేనుగానీ, నాకు సంబంధించిన వ్యక్తులు గానీ, షాప్స్‌తో సంబంధం కలిగి వున్నారని నిరూపించగలిగితే నేను యిప్పటికిప్పుడే, యిక్కడికిక్కడే రిజైన్ చేసి వెడతానని ఈ సందర్భంగా జనార్ధనరెడ్డి గారికి మనవి చేస్తున్నాను. ఏది ఏమయినా సరే ప్రభుత్వం లంచగొండితనానికి ఎక్కడా ఆస్కారం లేకుండా ఈ విధానాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి మేము ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, 1993లో పార్షియల్ ప్రొహిబిషన్‌ను అమలు పరచారు. I am demanding the Hon'ble Minister to disclose the xact number of Shops available at that time. ఆనాడు పార్షియల్‌గా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టినప్పుడు నాకు బాగా గుర్తు, 5311 దుకాణాలు వున్నాయి. మేము సారాయిని రద్దుచేసిన తరువాత లైసెన్సు ఫీజును ఎన్‌హాన్స్ చేశాము. It has come down to 3900 shops ఇంకో షరతులు కూడాపెట్టాము. మూడు వేల కంటే తక్కువ జనాభా కలిగిన చోట్ల లైసెన్సులు యివ్వడానికి వీలులేదని రిస్ట్రిక్షన్స్

పెట్టాము. ఇంకొక విషయం కూడా మనవి చెయాలి. ఆనాడు ప్రతి గ్రామంలో సారాయి షాపు ఉండెడి కాదు. మండల్ హెడ్ క్వార్టర్స్‌లో వుండె గ్రామాలకు ఏజన్సీ వుండెవి.

I am suggesting during the clarifications. 9612 దుకాణాలని మీరు అంటున్నారు. అంతె కాకుండా గ్రామంలో ప్రతి బార్ షాపుకు ఏజన్సీ ఉండి వెం సంఖ్యలో వున్నాయి. దాన్ని అరికట్టవలసిన అవసరం వుంది. క్రొత్త విధానమని, కమిషనర్‌తో చర్చించి చెయడం జరిగింపని అన్నారు. మీరు పొరబాటు చెసి అధికారుల మీద పెట్టడం అనె అలవాటు మొదటి నుండి వుంది. ఎన్ని దుకాణాలను తొలగించారు. 9,600 స్పెషలుకు దుకాణాలని అంటున్నారు. ఎన్ని దుకాణాలను ఈ నాలుగు నెలల్లో, యిన్‌స్ట్రక్షన్స్ తరువాత, కేబినేట్ సబ్ కమిటీ సమీక్ష తరువాత, ముఖ్యమంత్రిగారు స్పెషల్ మీటింగ్ పెట్టిన తరువాత, మీరు ఈ రాష్ట్రంలో తొలగించారు? ది ప్రధాన సమస్య. చిన్న చిన్న ఔట్‌లెట్స్‌లో మద్యం షాపులు వుండకూడదని మనవి చేస్తున్నాను. దీనికి క్లారిఫికేషన్ యివ్వకపోతే ఎన్ని స్టేట్‌మెంట్స్ చేసిన ప్రయోజనం లేదు. ఒకసారి లైసెన్సు యిచ్చిన తరువాత క్యాన్సిలెషన్ చేయడం కష్టమైన పని. అలాచేస్తే గవర్నమెంట్‌కు వ్యతిరేకంగా హైకోర్టుకు పోతారు. ఏదైనా ఎమెండ్‌మెంట్, లేదా ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఈ విధానాన్ని రద్దు చేయకపోతే ప్రయోజనం లేదు. ప్రభుత్వం పరిశీలన చేయాలి. మంచినీరు లేకపోయినా వీధి వీదినా బ్రాంది పారుతోంది. ఈ పద్ధతిని ప్రభుత్వం మార్చుకోవాలి.

శ్రీ డి. చినమల్లయ్య:- మేడం స్పీకర్:- ఈ విధానాన్ని నిర్ణయించడానికి జనాభా ప్రాతిపదిక పెట్టారు. చిన్న మునిసిపాలిటీలు, పెద్ద మునిసిపాలిటీలు, ఇంత జనాభా వుండాలంటూ నిర్ణయించి చేశారు. కాని ప్రాక్టికల్‌గా జనాభా ప్రాతిపదికతో నిమిత్తం లేకుండా ఓపెన్ లైసెన్స్ యిస్యూ చెశారు. ఓపెన్ లైసెన్స్ యిస్యూ చెసినందువల్ల ఒక దుకాణం పెట్టవలసిన చోట పోటీపడి అనెక దుకాణాలను పెట్టారు. దీనివల్ల ప్రభుత్వం దోపిడిని ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రభుత్వమె దోపిడికి పాల్పడినట్లవుతుంది. ప్రభుత్వం పునరాలోచన చేసే అవకాశం వుందా? లేనట్లయితే అనెకమంది యిందులో సమిధలయ్యే అవకాశం వుంది. నిరుద్యోగులు మునిగిపోయె అవకాశం వుంది. పునరాలోచన చేస్తారా, లేదా?

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ సరిగా వివరణ యివ్వలేదు. రాష్ట్రంలో 9,600 స్పెషలుకు షాప్స్ పెట్టారు. ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ మాస్తే ఎక్కువగా వున్నట్లు చెప్పినట్లు కనబడుతోంది. ఎవరయినా లైసెన్స్ విత్‌డ్రా చెసుకోవడానికి ముందుకు వస్తే రద్దు చెస్తామని అంటున్నారు. 384 కేసులను గురించి ఆబ్కారి శాఖ కమిషనర్ జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని అన్నారు. జాగ్రత్తగా పరిశీలిస్తున్నారంటె అర్థం ఏమిటి? 99 మార్చి వరకు పరిశీలిస్తూనె వుంటారా? మరొక విషయం, కడప జిల్లాలోని చినమండెం, పెద్దచెపలి, తాళ్ళ పొద్దుటూరు గ్రామాలలో 15వ తెదినాడు 11వ తెద వెసి లైసెన్సులు యిచ్చారు. 17వ తెదినాడు ఓపెనింగ్ చెశారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, స్వయంగా చెప్పినా లైసెన్సు యిస్యూ చెశారు. దీని మీద చర్య తీసుకుంటారా, లేదా?

శ్రీ ఎస్. రఘురాం:- మేడం స్పీకర్, వెంకటరెడ్డి గారు చెప్పినట్లు 1993-94లో 6,868 రిటైల్ ఔట్‌లెట్స్ వున్నాయి. 1997 నాటికి 3211 షాప్స్ యివ్వడం జరిగింది. ఈ రోజు 9 వేల పై చిలుకు షాప్స్ వున్నాయి. వీటిలో రూరల్ ఏరియాస్‌కు వచ్చేవరకు నాలుగువేల షాప్స్ యిచ్చారు. మిగిలిన ఐదు వేల పైచిలుకు షాప్స్ అర్బన్ ఏరియాస్ మరియు కార్పొరేషన్స్‌లో యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. క్రమబద్ధీకరించడం ఎక్కువగా వున్నచోటి నుండి వీటిని డిలోకెట్ చేయడం, ఉపసంహరించడం, వాలంటరిగా వారే చేసి వెనక్కు తీసుకునే పద్ధతులను అనుసరించి చేయడం, యివన్నీ ప్రభుత్వం ఆలోచిస్తుంది. వారు చెప్పిన విధంగా రూల్స్ సవరించుకొని అయినా సరే రెగ్యులేట్ చేసే పరిస్థితికి తీసుకువస్తాము అని తెలియజేస్తున్నాను. ఇప్పటికి మనం ఆపిన తరువాత, దాదాపు 375 అప్లికేషన్స్ పెండింగ్‌లో వున్నాయి. వాటన్నింటిని ఆపడం జరిగింది. సుమారు 354 చోట్ల కంప్లయింట్స్ రావడం జరిగింది. కంప్లయింట్స్ వచ్చిన చోట నియమాలకు విరుద్ధంగా వుంటే రద్దు చేయవలసిందిగా యిన్‌స్ట్రక్షన్స్ యిప్పటికే యివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- ఎన్ని రద్దు చేశారు?

శ్రీ ఎస్. రఘురాం:- సభ్యులు చెప్పిన వాటి విషయంలో నేను యాక్షన్ తీసుకుంటాను. ఎక్కడయితే కట్ ఆఫ్ డేట్ తరువాత, ఆపండని చెప్పిన తరువాత కూడా లైసెన్సు యిచ్చారో, అటువంటివి నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

Chairperson:- The House is adjourned to meet again at 9.00 a.m., tomorrow.

(Then the House adjourned at 2.20 p.m. to meet again at 9.00 a.m., on Tuesday, the 21st April, 1998.)

పేజి
నెం.

అభ్యర్థన నెం. XXXII - పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి
అభ్యర్థన నెం. XXXIII - మత్స్యాగారములు.
అభ్యర్థన నెం. XXXIV - అడవులు.
(ప్రతిపాదించబడినవి)

7. 1985-86 మరియు 1986-87 సంవత్సరాలకు అధిక గ్రాంట్లకొరకు అభ్యర్థన. (మంజూరు చేయబడినది). .. 425
8. జీరో అవర్. .. 427
9. అర్జీల సమర్పణ. .. 440
10. 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము : విచక్షణారహితంగా మద్యం దుకాణాలను అనుమతించుట గురించి. .. 443

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in e Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public ardens, Hyderabad."

J. 111